
ఔత్సాహిక పారిశ్రామిక వేత్త అనుదీప్‌తో ముఖాముఖి మాట్లాడుతున్న సీఎం

వచ్చే ఏడాది వెలిగొండ నీరు

మరోసారి స్పష్టత ఇచ్చిన సీఎం


జి.లింగన్నపాలెం వద్ద సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు


ఎంఎస్ఎంఈ పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, చిత్రంలో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు


చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న సభికులు


ఎంఎస్ఎంఈ పార్కుకు సంబంధించిన ప్లాన్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు


ఎమ్మెల్యే ఉగ్రతో చర్చిస్తున్న సీఎం చంద్రబాబు



రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అలాంటి అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు తెస్తామన్నారు. జిల్లాలోని కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం నియోజకవర్గాల్లో కరువు అధికంగా ఉంటుందని.. దానిని పారద్రోలేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వచ్చే ఏడాదికల్లా వెలిగొండ నీరు ఇస్తామని మరోసారి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్లగ్ అండ్ ప్లే విధానంలో 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టగా సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం 50 పార్కులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాటిని వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

- వెనుకబడిన ప్రాంతాలపై శ్రద్ధపెట్టినట్లు వెల్లడి
- శ్రీశైలం నుంచే కాక గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తానని చంద్రబాబు హామీ
- పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం వద్ద ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభం
- 17 జిల్లాల్లో మరో 49 పార్కులు కూడా..
- జిల్లాలో మూడు చోట్ల శంకుస్థాపనలు
- వైకుంఠపాళిలో పడకుండా అభివృద్ధికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి
- కనిగిరి కనకపట్నంగా మారబోతుందని వ్యాఖ్య
- ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పనితీరుకు కితాబు
- పెద్దఎత్తున తరలివచ్చిన జనం
- ఆద్యంతం కోలాహలంగా సాగిన కార్యక్రమం
- తక్కువ సమయంలోనూ ఏర్పాట్లలో సక్సెస్



సీఎం చంద్రబాబు సభకు హాజరైన అశేష ప్రజానీకం (ఇన్‌సెట్‌లో) చంద్రబాబు ప్రసంగాన్ని సెల్ ద్వారా వీడియో తీస్తున్న మహిళ



జి.లింగన్నపాలెంలో సభా ప్రాంగణం వద్ద కోలాహలం

ఒంగోలు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం ప్రారంభించారు. 7 జిల్లాల్లోని మరో 49 పార్కులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నీరు, పరిశ్రమలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తే వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందుకే జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు నీటి కోసం

మిగతా 6వ పేజీలో

లింగన్నపాలెం ఎంఎస్ఎంఈ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే హైవేలు దగ్గర్లో ఉంటాయని చంద్రబాబు అన్నారు. పామూరు రైల్వేస్టేషన్, రామాయపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు సులువవుతాయన్నారు. ఇందాక మీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి కనకపట్నంగా

కనిగిరి కనకపట్నం కావడం ఖాయం

మారుతుందని ఎప్పుడో బ్రహ్మంగారు చెప్పారని, అలాంటి పరిస్థితి మీ ద్వారా కలుగుతుందని తనకు చెప్పారన్నారు. నిజంగా కనిగిరి కనకపట్నం కాబోతుందన్నారు. వెలిగొండ నీరు, పరిశ్రమల ఏర్పాటు, కొత్త రైల్వేలైన్, జాతీయ రహదారుల ద్వారా ఉపాధి మార్గాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. కులం, మతం చూడకుండా అభివృద్ధికి అండగా ఉంటే అది మరింత సాధ్యమవుతుందన్నారు. గతంలో వైకుంఠపాళి ఆట ఆడారని, దానివల్ల అభివృద్ధి ఆగిందన్నారు. 2019 ఎన్నికల్లో కూడా టీడీపీ గెలిచి ఉంటే వెలిగొండ నీరు 2020కే వచ్చేవని, పరిశ్రమల ఏర్పాటు జరిగి ఈ ప్రాంతం ఇంకా అభివృద్ధి చెందేదన్నారు. ఈ ప్రాంతంలో కరువుతో ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారు తిరిగి ఇక్కడికి వచ్చి ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని పిలుపునిచ్చారు.

ఆసాంతం.. ఉత్సాహంగా..

సీఎం సభకు కనిగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. సుమారు మూడున్నర వేలమందికి వీలుగా షెడ్ ఏర్పాటు చేయగా అంతకు రెట్టింపు సంఖ్యలో పాల్గొన్నట్లు సమాచారం. మహిళలు కూడా అధికసంఖ్యలో హాజరయ్యారు. సభ ఆసాంతం హుషారుగా సాగడంతోపాటు ఆ ప్రాంతానికి చేసిన పనులకు సీఎంకు కృతజ్ఞతలు చెప్తూ ప్లకార్డులను ప్రదర్శించి మరింత ఉత్సాహంగా కనిపించారు.


సభా వేదిక వద్ద ఉత్సాహంగా మహిళలు

జాతీయ అవార్డుకు ఎంపికైన మురుగుమ్మి

- పంచాయతీలో ఉత్తమంగా నీటి సంరక్షణ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : డ్వామా నీటి సంరక్షణ పథకంలో జాతీయ ఉత్తమ పురస్కారానికి కనిగిరి నియోజకవర్గ పరిధిలోని మురుగుమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అక్కడి వాటర్‌షెడ్, ఇతరశాఖల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య విధానాలను పాటించారు. పలురకాలైన సహజ పద్ధతుల్లో వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలమట్టం పెంపొందించడంలో విజయం సాధించారు. కందకాల పనులు, చిన్న, పెద్ద ఊటకుంటలు, పాండ్స్ అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా సుమారు


మురుగుమ్మి వాటర్‌షెడ్ కింద తవ్విన కుంటలో జలకళ

మిగతా 6వ పేజీలో

వాటర్‌షెడ్‌లో జిల్లాకు అవార్డులు

గుంటూరులో కేంద్ర మంత్రుల చేతులమీదుగా అందుకున్న డ్వామా ఏపీడీ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా నీటి యాజమాన్య సంస్థ పర్యవేక్షణలో ఉన్న వాటర్‌షెడ్‌లకు సంబంధించి ఉత్తమ ఫలితాలు సాధించడంతో జిల్లాకు రెండు అవార్డులు దక్కాయి. గుంటూరులో మంగళవారం జరిగిన సదస్సులో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ల చేతులమీదుగా డ్వామా ఏపీడీ

మిగతా 6వ పేజీలో



కేంద్ర మంత్రుల నుంచి చెక్కు అందుకుంటున్న డ్వామా ఏపీడీ హనుమంతరావు


మంత్రి నిమ్మలకు స్వాగతం పలుకుతున్న అధికారులు

దోర్నాలకు చేరుకున్న మంత్రి నిమ్మల

- నేడు వెలిగొండ పనుల పురోగతి పరిశీలన

పెద్దదోర్నాల,నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం రాత్రి దోర్నాలకు చేరుకున్నారు. స్థానిక వెలిగొండ అతిథి గృహం వద్ద మార్కాపురం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ప్రాజెక్టు ఎస్ఈ అబుత్‌అలి, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. కొద్దిరోజుల క్రితం కొత్తూరు వద్ద తెగిన తీగలేరు వాగును, సోరంగం


మిగతా 6వ పేజీలో

ఎంపీ ఎవరో తెలియదా?

- శిలాఫలకంపై బాపట్ల బదులు ఒంగోలు ఎంపీ పేరు
- గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలశాఖ అధికారుల నిర్వాకం
- వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన
- పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కార్యక్రమం నిర్వహించే ప్రాంతంలో కీలక ప్రజాప్రతినిధులు ఎవరన్నది అధికారులకు అవగాహన ఉండాలి. లేకపోతే తెలుసుకోవాలి. ప్రొటోకాల్ పాటిస్తూ శిలాఫలకాలపై వారి పేర్లను క్రమపద్ధతిలో ఉంచాలి. అయితే మద్దిపాడు మండలం గుళ్లాపల్లి గ్రోత్‌సెంటర్ వద్ద మంగళవారం జరిగిన ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన శిలాఫలకం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచింది. సంతనూతలపాడు నియోజకవర్గం బాపట్ల

మిగతా 6వ పేజీలో



శిలాఫలకంపై బాపట్ల ఎంపీకి బదులు ఒంగోలు ఎంపీ మాగుంట పేరు

దర్శి వాసికి జాతీయ పురస్కారం

6వ పేజీలో..

- నీటి సంరక్షణకు చేసిన కృషికి కేంద్రం గుర్తింపు
- 18న ఢిల్లీలో ప్రదానం

సీఎం హెలిప్యాడ్ ఏర్పాటులో నిర్లక్ష్యం

- ఇరువురు ఆర్అండ్‌బీ అధికారులకు ఈఎన్‌సీ షోకాజ్ నోటీసులు
- మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరువురు అర్అండ్‌బీ అధికారులకు షోకాజ్ నోటీసులను ఆశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వి.రామచంద్ర జారీ చేశారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గ పరిధిలోని పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అయితే లింగన్నపాలెంలో హెలిప్యాడ్ ఏర్పాటు బాధ్యతలను ఆర్అండ్‌బీ ఇన్‌చార్జి ఎస్ఈ ఎస్.రవినాయక్, కనిగిరి ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంపూర్ణరావులకు అప్పగించారు. వారు సీఎంవో

మిగతా 6వ పేజీలో

వచ్చే ఏడాది వెలిగొండ నీరు

(5వ పేజీ తరువాయి)

30ఏళ్ల నాడు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టును తానే పూర్తిచేస్తానన్నారు. వచ్చే ఏడాదికి ఎట్టి పరిస్థితుల్లో నీటిని ఇస్తామని స్పష్టం చేశారు. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు కనిగిరి ప్రాంతంలో పరిశ్రమలు వస్తున్నాయని, గతంలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశం వస్తే ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చొరవ చూపారని, దీంతో తొలిప్లాంటు కనిగిరి ప్రాంతానికి వచ్చిందన్నారు. ప్రజాప్రతినిధులు అలా చొరవ చూపితే అభివృద్ధి వేగవంతమవుతుందని, ఆ విషయంలో ఎమ్మెల్యే ఉగ్ర చొరవను అభినందిస్తున్నానన్నారు.

ఆకట్టుకున్న ఉగ్ర ప్రసంగం

తొలుత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కొత్త కోరికల జోలికి పోకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలుకు సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యలను వివరించి అందరినీ ఆకట్టుకున్నారు. వాటి వల్ల తమప్రాంతానికి మేలు జరిగిందని ప్రజల చేత చెప్పించారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతోపాటు నిమ్స్, నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం కోసం రూ.24 కోట్లు మంజూరు, కనిగిరి పట్టణంలో తాగునీటి కోసం రూ.173కోట్లు, పదివేల కొళాయిల మంజూరు, నియోజకవర్గానికి జేజేఎం కింద రూ.250 కోట్లు మంజూరు, రిలయన్స్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటు, తాజాగా ఎంఎస్ఎంఈ పార్కులను ప్రస్తావిస్తూ అందుకు ప్రజల చేత హర్షధ్వానాలతో సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ట్రిపుల్ ఐటీ, ఒంగోలుకు వెళ్లకుండా ఇక్కడే ఏర్పాటయ్యేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. త్వరలో దాన్ని నిర్మించాలని కోరారు.

సీఎంకు ఘనస్వాగతం

సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం లభించింది. స్థానిక ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితోపాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ రాజాబాబు తదితరులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, డీసీసీబీ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లోనే విస్తృత ఏర్పాట్లు

సీఎం పర్యటన సమాచారం వచ్చినప్పటి నుంచి రెండు రోజుల వ్యవధిలోనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేయగా కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. ఉదయం 11.35కు వచ్చిన చంద్రబాబు తిరిగి మధ్యాహ్నం 1.45కు హెలికాప్టర్‌లో వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఇదేసమయంలో జిల్లాలో మూడుచోట్ల ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రోత్‌సెంటర్‌లో ఏర్పాటుచేసిన ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో అక్కడి ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ పాల్గొన్నారు. అలాగే వైపాలెం మండలం గంగపాలెం వద్ద ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడూరి ఎరిక్షన్‌బాబు, కొండపి మండలం నెన్నూరుపాడు ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు ఎంపికైన మురుగుమ్మి

(5వ పేజీ తరువాయి)

8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిల్వ చేశారు. అందుకోసం 51 పనులకు రూ.97 లక్షలు వెచ్చించారు. ఆయా పనులను కేంద్ర బృందం ఇటీవల తనిఖీలు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ, జలవనరుల శాఖ ఇచ్చే జాతీయ ఉత్తమ నీటి పురస్కార అవార్డుకు ఆ పంచాయతీని ఎంపిక చేశారు. ఈనెల 18న రాష్ట్రపతి చేతుల మీదుగా న్యూఢిల్లీలో ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదు బహుమతిని అందుకోనున్నారు.

కనిగిరి ప్రాంతాభివృద్ధికి సీఎం సహకారం మరువలేనిది

● ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కనిగిరి ప్రాంతాభివృద్ధికి సీఎం సహకారం మరువలేనిదని, నా ఆయుష్షును కూడా సీఎం చంద్రబాబుకే ఇస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి భావోద్వేగంగా మాట్లాడారు. పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో మంగళవారం జరిగిన ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడారు. కనిగిరి ప్రాంత ప్రజలు సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటారన్నారు. ప్రజాపభుత్వం ఏర్పాటైన 17 నెలల్లో కనిగిరి అభివృద్ధి కోసం ఆయనెంతో సహకారాన్ని అందించారన్నారు. కనిగిరి ప్రాంతంలో నిమ్స్ ఏర్పాటుకు పునాదులు వేశారన్నారు. రైల్వేలైన్ పనులు నిధుల లేమితో నత్తనడకను సాగుతున్నాయని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే 24 నిధులు విడుదల చేశారన్నారు. ఫ్లోరైడ్, కిడ్నీ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలోని 10వేల ఇళ్లకు 172 కోట్లతో ఇంటింటికి కుళాయిల ఏర్పాటుకు కేటాయించిట్టు చెప్పారు. తాగునీటి కోసం రూ.260 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో వెలుగొండ పూర్తిగా నిరాదరణకు గురైందన్నారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే వెలిగొండ ఊపందుకున్నట్లు చెప్పారు. నిబద్ధత, క్రమశిక్షణకు పెట్టింది పేరుగా ఉన్న సీఎం చంద్రబాబునాయుడే తనకు ఆదర్శమన్నారు. చంద్రబాబు అడుగుజాడల్లో నడవటమే కాకుండా ఆయన పాలనాశైలిని, ఆపదలో స్పందించే తీరును ఆకళింపు చేసుకున్నట్లు చెప్పారు. ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ ప్రభావంతో కనిగిరికి ఏర్పడని నష్టమే నిదర్శనమన్నారు. ఆయన ఆదేశాలతో రాత్రికి రాత్రికి గ్రామగ్రామాన అధికారులను అప్రమత్తమై వివిధ సేవలు అందించినట్లు చెప్పారు.



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

అలాగే, టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అందించిన సహకారం, చేసిన సేవ కనిగిరి ప్రాంతంలో తుఫాన్ నష్టాన్ని నివారించినట్లు ఎమ్మెల్యే సీఎంకు వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు వయస్సుకు మించి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయుష్షు ఇవ్వాలని, ఇంకా అవసరమైతే నా ఆయుష్షును కూడా ఎంతో సంతోషంగా ఇచ్చేస్తానని భావోద్వేగంగా మాట్లాడారు. ఇలాంటి గొప్ప వ్యక్తి బాగుంటేనే కనిగిరి లాంటి ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందుకే తాను తన మనస్సులోని మాటను చెప్తున్నానన్నారు. ఈసమయంలో సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేను భుజం తట్టి ఏం అధైర్యం వద్దు నేనున్నా... అభివృద్ధి చేసి చూపిస్తా అని పేర్కొన్నారు. సభలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కలెక్టర్ రాజాబాబు, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, వివిధ ప్రాంతాల ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నీటి పురస్కారానికి రాజశేఖరరాజు ఎంపిక

దర్శి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి నీటి పురస్కారం అవార్డుకు ప్రకాశం జిల్లా దర్శి పట్టణానికి చెందిన డాక్టర్ పొదిలి రాజశేఖరరాజు ఎంపికయ్యారు. నీటి సంరక్షణ, భూగర్భజలాల పునర్జీవం, వర్షపునీటి నిల్వ, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం ఆయన చేసిన అసాధారణ కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఈఅవార్డును ప్రకటించింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఈమేరకు అవార్డుకు ఆయన్ను ఎంపిక చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. రాజశేఖర్‌రాజు గత 17 సంవత్సరాలుగా నీటి వనరుల సంరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన నేతృత్వంలో 105 వాటర్‌షెడ్ ప్రాజెక్టులు విజయవంతంగా అమలై మూడు రాష్ట్రాల్లో దాదాపు రెండు లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరింది. 2014 సంవత్సరంలో ఆయన పర్యవేక్షణలో కర్ణాటక రాష్ట్రంలోని 32 గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టారు. ప్రకాశం జిల్లాలో 14 చెక్ డ్యామ్‌లు, 105 ఫారంపండ్స్ నిర్మించి సుమారు 12వేల మంది రైతులు ప్రయోజనం పొందేవిధంగా కృషి చేశారు.


రాజశేఖరరాజు

ఈనెల 18న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపతిముర్ము చేతుల మీదుగా ఆయన ప్రతిష్టాత్మకమైన ఈఅవార్డును అందుకుంటున్నారు. రాజశేఖర్‌రాజు ఈ అవార్డు అందుకోవటం జిల్లాకే కాక రాష్ట్రానికి గర్వకారణమైంది. ఈసందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ తనకు జాతీయస్థాయిలో అవార్డు లభించటం ఆనందంగా ఉందన్నారు. తన కృషికి తోడ్పడిన జిల్లా కలెక్టర్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, జలవనరుల సంరక్షణలో పరిశోధనల్లో సహకరించిన ఆయా గ్రామాల రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈఅవార్డు దక్కడానికి నాతో పనిచేసిన బృందం, రైతు సోదరుల కృషికి గుర్తింపుగా లభించినట్లు భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో రైతుల అభ్యున్నతికి జలవనరులపై సంరక్షణకు మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు.

తుఫాన్ బాధితుల కోసం రూ.5.24 లక్షల చెక్కు అందజేత

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు, ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రూ.5.24 లక్షల చెక్కును అందజేశారు. మంగళవారం పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్‌తో కలిసి పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఈ చెక్కును అందజేశారు.

వాటర్‌షెడ్‌లో జిల్లాకు అవార్డులు

(5వ పేజీ తరువాయి)

హనుమంతరావు అవార్డులతోపాటు చెక్కులను అందుకున్నారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలోని పీసీపల్లిమండలం జి.లింగన్నపాలెంలో మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు పర్యటన ఉండటంతో డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో డ్వామా తరపున ఏపీడీ హనుమంతరావుతోపాటు పలువురు అధికారులు గుంటూరు సదస్సుకు హాజరయ్యారు. జిల్లాలోని మారెళ్ల, తువ్వపాడు వాటర్‌షెడ్లకు ఈ అవార్డులు లభించాయి.

ఎంపీ ఎవరో తెలియదా?

(5వ పేజీ తరువాయి)

పార్లమెంట్ స్థానం పరిధిలోనిది కాగా, అక్కడి ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్‌ను ఆహ్వానించిన పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ అధికారులు ఎంపీ పేరు వద్ద మాత్రం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పేరును ఏర్పాటు చేశారు. పీసీపల్లి మండలం లింగన్నపాలెం నుంచి వర్చువల్‌గా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయగా అందులో ఇది కూడా ఉంది. దీంతో సదరు శిలాఫలకంపై ముఖ్యమంత్రి నుంచి గ్రామ సర్పంచ్ వరకు, అలాగే వివిధ స్థాయిల్లోని ఆ శాఖ అధికారుల పేర్లు వేశారు. అన్నీ సజావుగానే ఉన్నప్పటికీ కీలకమైన ఎంపీ పేరు తప్పుగా వేశారు. ఆ ప్రాంతం బాపట్ల పార్లమెంట్ పరిధిలో కావడంతో అక్కడి ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పేరును శిలాఫలకంపై ఉండాలి. అయితే అధికారులు మాత్రం ఒంగోలు ఎంపీ మాగుంట పేరును వేశారు. ఆ ప్రాంతం ఏ పార్లమెంట్ పరిధిలో అన్నది అధికారులకు అవగాహన లేదా, అక్కడి ఎంపీ ఎవరన్నది తెలియదా, లేక నిర్లక్ష్యమా అన్నది అధికారులే చెప్పాల్సి ఉంది.

దోర్నాలకు చేరుకున్న మంత్రి నిమ్మల

(5వ పేజీ తరువాయి)

లోపలికి చేరిన వరద నీటి తొలగింపు పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. సంబంధిత అధికారులతో సుదీ ర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, కారణాలు చెప్పకుండా పనులు ఆగకుండా లక్ష్యాన్ని ఎంత త్వరగా చేరుకోవాలన్నదే అందరి బాధ్యత అని సూటిగా చెప్పారు. మళ్లీ వస్తానని పనుల్లో వేగం పుంజుకోవాలని సూచించారు. అన్నట్టుగానే బుధవారం ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు ఆయన దోర్నాలకు చేరుకున్నారు. స్వాగతం పలికిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, ఎలకపాటి చెంచయ్య, కటికల శ్రీనివాసులు,దర్శనం దేవయ్య, కె.సుబ్బారెడ్డి, జి.వెంగళరెడ్డి ఉన్నారు.

సీఎం హెలిప్యాడ్ ఏర్పాటులో నిర్లక్ష్యం

(5వ పేజీ తరువాయి)

కార్యాలయ ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరించి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ విషయాన్ని గుర్తించిన ఈఎన్‌సీ.. సక్రమంగా విధులు నిర్వహించకుండా, హెలిప్యాడ్‌ను సరిగ్గా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో నోటీసులు జారీచేశారు. నోటీసులు అందుకున్న మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

చిత్రజ్యోతి

SINCE 1965

ధైర్యవంతుడి కథ



సందీప్‌కిషన్ కథానాయకుడిగా విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ బేనర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ఖరారు చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. 'సిగ్మా' అనేది చిత్ర టైటిల్. 'స్వతంత్ర, ధైర్యవంతమైన వ్యక్తిత్వం గల ఓ వ్యక్తి కథే ఇది. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. అద్భుతమైన టేకింగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని ఇస్తుంది' అని పేర్కొన్నారు. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయినట్లు తెలిపారు. వేసవిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రానికి ఎడిటర్: ప్రవీణ్ కేఎల్, సినిమాటోగ్రాఫర్: కృష్ణన్ వసంత్, సంగీతం: థమన్.ఎస్.

అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు



అనూ ఇమ్మాన్యుయేల్

'ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నా పాత్ర కన్నా కథే నన్ను ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈతరం అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించే మంచి చిత్రమిది. అందుకే హీరోయిన్ పాత్ర కాకపోయినా అంగీకరించాను. కొన్ని సన్నివేశాల్లో నా నటనకు అబ్బాయిలు క్లాప్స్ కొడుతుండడం సంతోషాన్నిస్తోంది' అని అనూ ఇమ్మాన్యుయేల్ అన్నారు. రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో నటించిన చిత్రమిది. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఇటీవలే విడుదలై చక్కటి ఆదరణతో కొనసాగుతోంది. ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించిన అనూ ఇమ్మాన్యుయేల్ మీడియాతో మాట్లాడారు. ఒక మంచి సినిమాలో భాగమవ్వాలనే ఈ చిత్రంలో నటించాను. ఈ సినిమాను మంచి హిట్‌గా నిలిపిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇందులో దుర్గ అనే పాత్రలో నటించాను. నా వ్యక్తిత్వానికి పూర్తి భిన్నంగా ఉండే పాత్ర కావడంతో ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని కంగారు పడ్డాను. రాహుల్ నా పాత్రను ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దారు. ఇకపై నటనకు ఆస్కారమున్న కథానాయికల పాత్రలే చేయాలనుకుంటున్నాను' అని ఆమె చెప్పారు.

మా నాన్న బతికే ఉన్నాడు..

-ఈషా డియోల్

బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మరణించారంటూ మంగళవారం వార్తలొచ్చాయి. వీటిని ఆయన కుమార్తె ఈషా డియోల్ ఖండించారు. ఆ వార్తలు అవాస్తవం అని తెలిపారు. తమ కుటుంబం చెప్పేవరకూ ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. ధర్మేంద్రకు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగానే ఉందన్నారు. ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టారు. 'మా నాన్న క్షేమంగానే ఉన్నారు. మేము ప్రస్తుతం ప్రైవసీని కోరుకుంటున్నాం. ఆయన కోలుకోవాలని కోరుకున్నవారందరికీ కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.ఈ ఫేక్ వార్తలపై ధర్మేంద్ర సతీమణి హేమమాలిని స్పందించారు. 'చికిత్స పొందుతూ కోలుకుంటున్న వ్యక్తి గురించి ఇలాంటి వార్తలు రాయడం క్షమించరానిది. బాధ్యత గల మీడియా ఛానళ్లు ఇలాంటి తప్పుడు వార్తలని ఎలా ప్రచారం చేస్తాయి. ఇది అత్యంత అవమానకరమైన, నిర్లక్ష్యమైన చర్య' అని అసహనం వ్యక్తం చేశారు.

భారీ యాక్షన్ డ్రాప్‌లో



కొత్త తరహా కథాంశంతో తెరకెక్కిన క్రైమ్ థ్రిల్లర్ 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో పులిజాల సురేశ్ నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నేటి సమాజంలో చర్చనీయాంశంగా మారిన కొన్ని అంశాల ఆధారంగా రాసుకున్న కథతో ఈ చిత్రాన్ని భారీ యాక్షన్ డ్రాప్‌లో తెరకెక్కించాం' అని చెప్పారు. 'చిత్ర నిర్మాణంలో రాజీ పడకుండా భారీ వ్యయంతో నిర్మించాం' అని నిర్మాత చెప్పారు.


నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్

రోడ్ ట్రిప్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం గోపీ గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకత్వం వహించారు. సాయికుమార్, సీతారామరాజు, రమణారెడ్డి నిర్మించారు. అజిత్ మోహన్, రాజు శివరాత్రి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. మంగళవారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ'గతంలో మేము తెరకెక్కించిన లఘు చిత్రాలకు మంచి పేరు వచ్చింది. యువతకు చక్కని సందేశంతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం చేశాం. హాలీవుడ్ తరహా మేకింగ్‌తో ఎంతో కష్టపడి తెరకెక్కించాం' అని చెప్పారు.'కథలో ఊహించని మలుపులు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి, కొన్నాళ్లపాటు ప్రేక్షకులను వెంటాడే సినిమా ఇది. అన్ని విభాగాలు ఎంతో శ్రమకోర్చి పనిచేసి మంచి అవుట్‌పుట్‌ను రాబట్టాయి' అని నిర్మాతలు చెప్పారు.

సంతాన ప్రాప్తిరస్తు విజయం ఖాయం

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా సంజీవ్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బేనర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించింది. దర్శకులు బాబీ, సందీప్ రాజ్,శైలేశ్ కొలను, బీవీఎస్ రవి, నిర్మాత లగడపాటి శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు' ట్రైలర్ బాగుంది. ఇలాంటి సున్నిత కథాంశాన్ని అందరికీ నచ్చేలా చేసే ప్రయత్నం చేశారు. తప్పకుండా సినిమా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ 'నా తొలి సినిమాకు హీరోయిన్ చాందినీ. ఆమె ఒక సినిమా చేస్తుందంటే అందులో కంటెంట్ ఉంటుందనే పేరు తెచ్చుకున్నారు' అని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ 'ఒక సున్నిత కథాంశంతో వినోదాన్ని కలిపి తీసిన చిత్రమిది. గతంలో ఇలాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. ఈ మూవీ కూడా పెద్ద హిట్ అవుతుంది' అని పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ 'సంతాన సమస్యలు ఉన్న వారు చికిత్స తీసుకోవచ్చు. కానీ అన్నీ బాగుండి లైఫ్ స్టైల్ వల్ల సంతాన లేమితో బాధపడేవారి గురించి ఈ సినిమాలో చర్చించాం. మంచి ప్రేమ కథ, వినోదంతో పాటు గొప్ప సందేశమూ ఉంటుంది' అని వివరించారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. విడుదలకు ముందు చిన్న చిత్రం గురించి చెప్పేందుకు ఏమీ ఉండదు, రిలీజ్ అయ్యాక అది సాధించే విజయాలకు అడ్డు ఉండదు' అని అన్నారు.

ఆస్పత్రిలో చేరిన బాలీవుడ్ విలన్



బాలీవుడ్ సీనియర్ నటుడు, విలన్ పాత్రల పోషణలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకున్న ప్రేమ్ చోప్రా(92) అనారోగ్య కారణాలతో సోమవారం ముంబై లోని లీలావతి ఆస్పత్రిలో చేరారు. వైరల్ ఇన్‌ఫెక్షన్, వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల ప్రేమ్‌చోప్రా అస్వస్థతకు గురయ్యారనీ, త్వరలోనే ఆయన కోలుకుంటారనీ చికిత్స చేస్తున్న డాక్టర్లు చెప్పారు. 1960-70ల దశకంలో విలన్‌గా ఓ వెలుగు వెలిగారు ప్రేమ్‌చోప్రా. ఆరు పదుల తన నట జీవితంలో ఆయన 380 చిత్రాల్లో నటించారు. సంభాషణలు పలికే తీరు, ఎక్స్‌ప్రెషన్స్‌తో నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్న ప్రేమ్‌చోప్రా బాలీవుడ్‌లోని ప్రముఖ విలన్లలో ఒకరిగా వెలిగారు. 'ఓ కౌన్ థీ'(1954), 'ఉపాకర్'(1967), దో రాస్తే (1969), 'కటీ పతంగ్'(1970), బాబీ (1973), దో అంజానే (1976), త్రిశూల్ (1978), దోస్తానా (1980) తదితర చిత్రాల్లో ప్రేమ్‌చోప్రా అభినయం ఇప్పటికీ గుర్తుంటుంది.



సాదర స్వాగతం.. ఎంఎస్ఎంఈ పార్కుల శంకుస్థాపనకు మంగళవారం కనిగిరికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు వినూత్నంగా స్వాగతం పలికారు. గత సంప్రదాయమైన బొకేలతో ఆహ్వానం పలికే పద్ధతికి భిన్నంగా ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు డాక్టర్ ఉగ్ర, దామచర్ల, ముత్తుముల, కందులతోపాటు గొట్టిపాటి లక్ష్మి దంపతులు, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు.. సీఎంకు పువ్వు ఇచ్చి స్వాగతం పలకడం ప్రత్యేకంగా కనిపించింది.



కనకపట్నంగా మారనున్న కనిగిరి

- పరిశ్రమల రాకతో నిజం కానున్న బ్రహ్మంగారి కాలజ్ఞానం
- సీఎం చంద్రబాబునాయుడు

పీసీపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమల రాకతో కనిగిరి కనకపట్నంగా మారనుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం వద్ద స్థాపించిన ఎంఎస్ఎంఈ పార్క్‌ను మంగళవారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానం నిజం కాబోతోందన్నారు. కనిగిరి పరిశ్రమల కేంద్రంగా అవతరించబోతోందని, త్వరలోనే కనిగిరి కనకపట్నంగా మారబోతోందని ఉత్సాహంగా పేర్కొన్నారు. ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రతి యువకుడికీ అవకాశాలు, ప్రతి కుటుంబానికీ ఆదాయం చూపించే లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ఇక్కడ ఎంఎస్ఎంఈ పార్క్, సీబీజీ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రామాయపట్నం పోర్టుతో ప్రకాశం జిల్లా అభివృద్ధి కొత్త మైలురాయిని చేరుకుంటుందని ఆయన అన్నారు. ప్రతి పరిశ్రమను ప్రోత్సహించడానికి సదుపాయాలు కల్పిస్తామని, మౌలిక వసతులన్నింటినీ అందుబాటులోకి తెస్తామని అన్నారు.

మెగా పార్క్ చేద్దాం.. ప్లాన్ చేయండి

- ఎక్కడి నుంచైనా నీరు తెస్తా...
- లింగన్నపల్లి పారిశ్రామిక పార్క్ వద్ద సీఎం చంద్రబాబు హామీ



(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'ఇక్కడ పారిశ్రామిక పార్క్‌ను మెగా పార్క్‌గా మార్పు చేద్దాం. సుమారు 5వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ప్లాన్ చేయండి. నీటి సమస్యకు నేను పరిష్కారం చూస్తా' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గంలోని జి సింగన్నపాలెం వద్ద పారిశ్రామిక పార్క్ ప్రారంభోత్సవానికి ఆయన వచ్చారు. సుమారు 56 ఎకరాల స్థలాన్ని సేకరించి అందులో 20 ఎకరాల్లో చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలు చేయటంతో పాటు విద్యుత్ సౌకర్యం కూడా కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడ హెలికాప్టర్ దిగి హెలిప్యాడ్ నుంచి బయటకు వచ్చి ఆ ప్రాంతాన్ని చూడగానే మంత్రముగ్ధుడైనట్లు స్పష్టంగా కనిపించింది. అక్కడ పైలాన్ ఆవిష్కరణ అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డితో ఇక్కడ ఎంత స్థలం ఉంది? ఇంత చక్కటి సౌకర్యాల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అని ప్రశ్నించారు. గతంలో మన ప్రభుత్వంలో నిమ్జ్ మంజూరు కాగా అందుకోసం 2500 ఎకరాల భూమి సేకరణ జరిగిందని, అందులో 50 ఎకరాల భూమిని ఈ పార్క్‌కు కేటాయించామని తెలిపారు. మరింత భూమి అందుబాటులో ఉందా అని సీఎం ప్రశ్నించారు. ఇంకా కొన్ని వేల ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. వెంటనే అధికారులను పిలిచి ఇంత చక్కటి అవకాశాలు ఉన్నాయి. ఇక్కడే మెగా పార్క్ ఏర్పాటు చేద్దామని, 5వేల ఎకరాల వరకు సేకరించి అందుకు అనుగుణమైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అయితే సంబంధిత అధికారి ఒకరు నీటి సమస్య ఉందని చెప్పటంతో అదేం పెద్ద విషయం కాదని, భూమిలో నీరుంటే వెలికితెస్తామని, మరోచోట రిజర్వాయర్, నదులు ఉంటే అక్కడ నుంచి నీళ్ల తెస్తామని, ఆ విష యాన్ని తాను చూసుకుంటానని, మీరు పెద్ద పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండని సీఎం చెప్పారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎరిక్షన్‌బాబు, అధికారులు, నాయకులు

గంగాపాలెంలో ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన

- వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- వైసీపీ పాలనలో ఉపాధి, అభివృద్ధి శూన్యం
- ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యం
- టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంఎస్ఎంఈ పార్క్‌లకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. పీసీపల్లి మండలంలోని లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొని ప్రారంభించారు. అందులో భాగంగా మండలంలోని గంగాపాలెం గ్రామ సమీపంలో పార్క్‌కు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. వైపాలెంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మార్కాపురం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, అధికారులు, నాయకులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఈ ప్రాంతంలో అభివృద్ధి గానీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించిన దాఖలాలు లేవన్నారు. ప్రజా ప్రభుత్వం రాగానే అభివృద్ధి, ఉపాధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. ఈపార్క్‌లో వసతులు కల్పించి అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, తహసీల్దార్ డీ మంజునాథరెడ్డి, ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు ఆకుల రమేష్, ఎంసీహెచ్ మంత్రునాయక్, వేగినాటి శ్రీను, చలమయ్య, ఆనంద్, మాగులూరి వెంకటేశ్వర్లు, బక్కయ్య, పడిదపు వెంకటరావు, గాజుల వెంకట నారాయణ, రామానాయుడు, కొమ్ము గాలయ్య, శనగా నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

జీజీహెచ్‌లో యూరాలజీ ఆధునిక వైద్యసేవలు

- సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్)లో యూరాలజీ విభాగంలో ఆధునిక శస్త్ర చికిత్స వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. మంగళవారం యూరాలజీ వైద్యసేవలకు సంబంధించిన రూ.2కోట్లు విలువచేసే మూడు ముఖ్యమైన వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ పెద్దపెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే లభ్యమయ్యే యూరాలజీ శస్త్రచికిత్స సేవలు ఇప్పుడు జీజీహెచ్‌లో అందిస్తామన్నారు. ప్రభుత్వం సమకూర్చిన యూరో డైనమిక్ సిస్టమ్, డస్ట్ లేజర్, క్వాంటాలితో అనే పరికరాలు ప్రారంభించామని, వాటి ద్వారా నొప్పి, అధిక రక్త స్రావం లేకుండా, మూత్రాశయ పనితీరు పరీక్ష, లేజర్ ద్వారా రాళ్లను తొలగించవచ్చని చెప్పారు. యూరాలజీ సంబంధిత సమస్యలతో బాధపడేవారు జీజీహెచ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో రెండు మెడికల్ కాలేజీలకు మాత్రమే ఈ పరికరాలు సమకూర్చడం జరిగిందని, అందులో ఒంగోలుకు మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ అనేక అధునాతన పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని, అలాగే వీటి వినియోగం, పనితీరుపై నిరంతరం తర్ఫీదు పొందాలని సిబ్బందికి సూచించారు.

ముగిసిన రైఫిల్ షూటింగ్ పోటీలు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని నెక్స్‌జెన్ స్కూలులో జరుగుతున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. మూడు రోజులపాటు నిర్వహించిన పోటీలలో 13 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ చక్కా వెంకటేశ్వర్లు, శిరీషాకుమారి, వివిధ జిల్లాల మేనేజర్లు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఢిల్లీలో పేలుడుపై మాగుంట దిగ్భ్రాంతి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీలోని ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో జరిగిన భారీ పేలుడు ఘటనపై ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని మాగుంట ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

- మద్యం మత్తులో స్కూటీ నడిపిన యువకులు
- అపస్మారక స్థితిలోకి వెళ్లిన వైనం

ఒంగోలు క్రైం, నవంబరు11(ఆంధ్రజ్యోతి): మోటార్‌సైకిల్, స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో వెళ్లారు. ఈ సంఘటన స్థానిక ఒంగోలు నగరం సుజాతనగర్‌కు వెళ్లే దారిలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక సుజాతనగర్‌లో నివాసం ఉండే స్వయంపు వెంకటసత్యనారాయణవరప్రసాద్ మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళుతున్నాడు. ఇదేసమయంలో మంగమూరు రోడ్డు జంక్షన్ వైపు ఉన్న సర్వీస్ రోడ్డు నుంచి స్కూటీపై ఇరువురు అతివేగంగా వస్తూ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టి ముందుకు వెళ్ళి రోడ్డుపై పడ్డారు. దీంతో వారి ఇరువురి తలలకు తీవ్ర గాయాలు అయ్యి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వారు మద్యం సేవించినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. వారిలో కంభం మండలం రాయపాడుకు చెందిన పసుపులేటి పార్థసాయి కార్‌షాపీ షోరూంలో పనిచేస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన కేతవత్ దుర్గాప్రసాద్ లా కాలేజీ విద్యార్థి. వారు స్నేహితులు. ఇరువురు మద్యం తాగి స్కూటీపై వెళుతూ ప్రమాదానికి గురైనట్లు వారి స్నేహితులు చెబుతున్నారు. ఈమేరకు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

సీఎం సభలో సమన్వయలోపం

- ఆలస్యంగా వచ్చిన కీలక అధికారులు
- క్యాబినెట్ మంత్రి సైతం వేచిచూడాల్సిన పరిస్థితి
- హెలీప్యాడ్ విషయంలోనూ అంతే..
- సీరియస్‌గా పరిశీలన చేస్తున్న సీఎంవో

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమం ఏర్పాట్లు వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనబడింది. శనివారం మధ్యాహ్నం చంద్రబాబు రాక ఖరారు కాగా ఆ వెంటనే పరిశ్రమల శాఖల అధికారులు, ఎమ్మెల్యే ఉగ్ర అక్కడకు చేరి జరిగిన పనులను పరిధిలోకి తీసుకొని జరగాల్సిన పనులపై సమీక్ష చేసుకున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఇటు కలెక్టర్ అటు ఎస్పీలు అవసరమైన ఏర్పాట్లపై ఎవరికి వారు సమీక్షలు చేసుకొని కిందిస్థాయి ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చారు. ఆదివారం ఉదయం సీఎం కార్యక్రమం జరిగే ప్రాంతానికి వెళ్లి పరిశీలించి ఏర్పాట్లపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. జిల్లాకు చెందిన క్యాబినెట్ మంత్రి స్వామి అటు సీఎంవో అధికారులతోను, కలెక్టర్, ఎస్పీలతోను అన్ని విషయాలపై మాట్లాడుకున్నారు. అందరూ ఆదివారం ఉదయం సీఎం కార్యక్రమం జరగాల్సిన ప్రాంతానికి వెళ్లి ఏర్పాట్లపై సమీక్ష చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఉదయానికి ఎమ్మెల్యే ఉగ్ర, కిందిస్థాయి అధికారులు అక్కడకు చేరారు. మంత్రి స్వామి 11 గంటలకే అక్కడకు చేరారు. కారణం ఏమైనా కలెక్టర్, ఎస్పీలు అక్కడకు రాక క్యాబినెట్ మంత్రి అయిన స్వామి సుమారు 2 గంటలు పాటు వారికోసం వేచిచూడాల్సి వచ్చింది. కలెక్టర్, ఎస్పీల కోసం గంటలపాటు వేచిఉండటం చర్చనీయాంశంగా మారింది. అప్పటికే పదులు సార్లు సీఎంవో నుంచి అధికారులు ఫోన్ చేసి ఏం జరుగుతుందనే సమాచారాన్ని ఆరా తీయటం విశేషం. ఒక అధికారి తుఫాన్ నష్టాలపై పరిశీలనకు రానున్న బృందం ఏర్పాట్లు పనిలో ఉన్నానని చెప్పటం, మరో అధికారి దారిలో ఉండగానే ఉన్నతాధికారుల టెలికాన్ఫరెన్స్ కోసం ఆగిపోయినట్లు చెప్పటం విశేషం. ముఖ్యమంత్రి పర్యటనకు రానుండటం... అనుకున్న ప్రకారం క్యాబినెట్ మంత్రి వేచి ఉన్న నేపథ్యంలో అక్కడకు వెళ్లటానికి కలెక్టర్, ఎస్పీ తీవ్ర జాప్యం చేయటాన్ని సీఎంవో అధికారులు ఆరా తీసినట్లు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం హెలికాప్టర్ ముందస్తు పరిశీలనలోను కొన్ని లోపాలు వెల్లడయ్యాయి. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి హెలీప్యాడ్ వద్దకు హెలికాప్టర్ వస్తుందని, హెలిప్యాడ్‌పై దిగి హెలిప్యాడ్ సామర్థ్యాన్ని అంచనా వేసుకొని వెళ్తుందని ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే నిర్మించిన హెలిప్యాడ్ వద్ద ఉన్న ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలికంగా నిర్మించిన హెలిప్యాడ్ పూర్తిగా క్యూరింగ్ జరగలేదని హెలిప్యాడ్‌లో దించే అవకాశం లేదని సమాచారం ఇచ్చారు. హెలిప్యాడ్ ప్రయాణం రూట్ చూసుకునేందుకు వస్తుందని హెలిప్యాడ్‌పై దిగకుండా తిరిగి వెళ్తుందని సమాచారం ఇచ్చారు. ఆ వెంటనే స్థానిక అధికారులకు 3 గంటల సమయంలో హెలికాప్టర్ వచ్చి హెలిప్యాడ్‌పై దిగకుండా వెళ్తుందని తెలిపారు. ఆ తర్వాత కొద్ది నిమిషాల్లోనే పోలీస్‌శాఖ అధికారులు రంగంలోకి వచ్చి హెలిప్యాడ్ చుట్టూ తడపాలని దుమ్ము లేయకుండా నివారించాలని సూచించారు. మంగళవారం సీఎం వచ్చే సమయానికి అలా చేయాలని ఒకరు, ఇప్పుడే ఆ ప్రాంతాన్ని నీటితో తడపాలని మరోకరు చెప్పటం అప్పటికప్పుడు అధికారులు ఆ పనికి శ్రీకారం పలకటం 3 గంటలకు వస్తుందన్న హెలికాప్టర్ 2గంగలకే రావటంతో పరిస్థితి తారుమారైంది. ట్రయల్ రన్‌పై వచ్చిన హెలికాప్టర్ హెలిప్యాడ్ వద్దకు రాగానే భారీస్థాయిలో దుమ్ము, ధూళి ఎగసిపడటంతో హెలిప్యాడ్ ఎక్కడో కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. హెలికాప్టర్ అటు ఇటు చక్కర్లు కొట్టి తిరిగి వచ్చినా పరిస్థితిలో మార్పు కనిపించలేదు. దీంతో కొన్ని నిమిషాల తర్వాత ట్రయల్ రన్‌కు వచ్చి వెళ్లిపోయింది. అయితే చివరకు హెలిప్యాడ్ నిర్మాణం వద్ద డ్యూటీలో ఉన్న ఆర్‌అండ్‌బీ అధికారికి మంగళవారం రాత్రికి విధి నిర్వాహలో నిర్లక్ష్యం పేరుతో అధికారులు షోకాజ్ నోటీసు ఇచ్చారు. అదే సమయంలో అసలు మొత్తం ఆయా శాఖల అధికారుల పట్ల ఉన్న సమన్వయ లోపంపై సీఎంవో అధికారులు ప్రత్యేక పరిశీలన చేస్తున్నట్లు తెలిసింది. దీంతో ముున్ముందు ఎలాంటి అంశాలు వెలికి చూస్తాయన్న అంశం ఆసక్తికరంగా మారింది.

టెన్త్ పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్ విడుదల

ఒంగోలు విద్య, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కేవీ శ్రీనివాసులరెడ్డి మంగళవారం ప్రకటించారు. రెగ్యూలర్ విద్యార్థులతో పాటు ఒకసారి ఫెయిలైన విద్యార్థులు కూడా ఈనెల 13 నుంచి 25వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చు. స్కూలు లాగిన్ ద్వారా హెచ్ఎంలు పరీక్ష ఫీజు చెల్లించాలి. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులను హెచ్ఎంలు యూడైస్‌లో బుధవారం నుంచి అప్‌డేట్ చేయాలి. ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు పరీక్ష ఫీజుతో పాటు అదనంగా ఒకేషనల్ ఫీజు కూడా చెల్లించాలి. రూ.50 అపరాధరుసుంతో ఈనెల 26 నుంచి డిసెంబర్ 3 వరకు, రూ.200 అపరాధరుసుంతో డిసెంబరు 4 నుంచి 10 వరకు, రూ.500 అపరాధరుసుంతో డిసెంబరు 11 నుంచి 15 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. రెగ్యూలర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు రూ.125, మూడు సబ్జెక్టులకుపైన రూ.125, మూడు సబ్జెక్టుల వరకు రూ.110, ఒకేషనల్ విద్యార్థులకు అదనపు ఫీజు రూ.60, హాజరు మినహాయింపు ఫీజు రూ.300 చెల్లించాలి. ఫీజు చెల్లించిన విద్యార్థుల మాన్యువల్ నామినల్‌రోల్ తయారు చేయాల్సిన అవసరం లేదని డైరెక్టర్ తెలిపారు.

హౌసింగ్‌బోర్డులో కారు బీభత్సం

ఒంగోలు క్రైం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పుట్టినరోజు వేడుకల కోసం అద్దెకు తీసుకున్న కారులో వేగంగా డ్రైవ్ చేస్తూ కొందరు యువకులు బీభత్సం సృష్టించారు. ఈ ఘటన స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో వర్మ హోటల్ వద్ద మంగళవారం సాయంత్రం జరిగరింరది. వీఐపీ రోడ్డులో నివాసం ఉంటున్న పత్తిపాటి నిఖిల్ పుట్టినరోజు కావడంతో మంగమూరురోడ్డు మిలటరీ కాలనీలో నివాసం ఉండే తన స్నేహితులు వల్లెపు అవినాష్, వల్లెపు వెంకటకార్తీక్‌తో పాటుగా వీఐపీ రోడ్డులో ఉండే బి.గోపీకృష్ణలతో కలిసి అద్దెకారులో బయలుదేరారు. వెంగముక్కపాలెం జంక్షన్ నుంచి హౌసింగ్ బోర్డులోకి వెళుతూ రోడ్డు మీద ఉన్న ఓ పెంపుడు కుక్కను కారుతో తొక్కించారు. కుక్క అక్కడికక్కడే మృతిచెందింది. రోడ్డు మీద సైకిల్‌పై ఇరువురు బాలురు వెలుతుండగా సైకిల్‌ను ఢీకొట్టారు. వారు కింద పడ్డారు. ఇరువురు బాలురికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఎదురుగా ఇనుప రాడ్ల లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. ట్రాక్టర్ డ్రైవర్ కారును ఆపివేశాడు.అదే సమయంలో ప్రమాదాలు జరగడంతో కారు డ్రైవింగ్ చేస్తున్న నిఖిల్, అతని స్నేహితులను స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే తాలుకా సీఐ విజయకృష్ణ ఘటన స్థలానికి చేరుకొని కారులో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకొని, ప్రమాదానికి కారణమైయిన కారును స్వాధీనం చేసుకున్నారు. కారు అద్దెకు తీసుకున్న నిఖిల్‌కు డ్రైవింగ్ లైసెన్స్ లేదని పోలీసులు గుర్తించారు. అయితే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా కారును ఎలా అద్దెకు ఇచ్చారనేది గమనార్హం.

ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి

● ఏబీవీపీ డిమాండ్



ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడుకు పాల్పడిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గురునాథ్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కోర్టు సెంటర్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గురునాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశంలో బాంబు పేలుడుకు పాల్పడటం దుర్మార్గంగా ఉందన్నారు. ఈ బాంబు పేలుడుల్లో పలువురు మంది మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగచరణ్, త్రినాథ్, సాయిఅఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

16న సనాతనధర్మం పుస్తకావిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కల్చరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మం-కలి ధర్మక్షయం పుస్తకావిష్కరణ ఈ నెల 16వ తేదీన నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) ఆధ్వర్యంలో జరుగుతుందని ఆ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఒంగోలులో నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ 16వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగే కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని, ప్రముఖ కవి, డాక్టర్ బీరం సుందరరావు పుస్తక సమీక్ష నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా పలువురు ప్రముఖ కవులు విశిష్ట, గౌరవ అతిథులుగా పాల్గొంటారని, అనంతరం సాహిత్యరంగంలో కృషిచేసిన పలువురికి ఆత్మీయ పురస్కారాల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు. సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, జిల్లా కోశాధికారి బీరం అరుణ, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

వల్లూరమ్మ ఆలయ చైర్మన్‌గా 'బొజ్జా'



బొజ్జా శ్రీనివాసరావు

టంగుటూరు (కొండపి), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లూరమ్మతల్లి దేవస్థానం పాలక మండలి నియామకం జరిగింది. వల్లూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బొజ్జా శ్రీనివాసులును చైర్మన్‌గా, మరో పది మందిని సభ్యులుగా, ఇద్దరిని ఎక్స్‌అఫిషియో మెంబర్లుగా నియమిస్తూ దేవదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యుల్లో వల్లూరు గ్రామానికి చెందిన వల్లూరి జ్యోతి, వరికూటి సుమన్, అంబోరి అనూరాధ, సంగర రాజేష్, వారణాశి రామమూర్తి, బల్లిపల్లి మౌనిక ఉన్నారు. వీరితోపాటు సూరారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తుళ్లూరి వెంకటశేషమ్మ, మొలకలపల్లి లక్ష్మీనారాయణ, తక్కెళ్లపాటి వెంకయ్య, మొలకలపల్లి గీతాలక్ష్మి కూడా సభ్యులుగా నియమితులయ్యారు. ఎక్స్‌అఫిషియో మెంబర్లుగా ఆలయ అర్చకుడు బద్దిపూడి ఉమాశంకర్‌తోపాటు మరొకరు ఉన్నారు. ఆలయ చైర్మన్‌గా నియమితులైన బొజ్జా శ్రీనివాసులు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తనకు అవకాశం లభించేందుకు సహకరించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ భారత్ సామాజిక బాధ్యత : వీసీ



పరిసరాలను పరిశుభ్రం చేసిన అధ్యాపకులు, విద్యార్థులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఆంధ్రకేసరి యూనివర్శిటీ వీసీ డీవీఆర్.మూర్తి పేర్కొన్నారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండులో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. 2044నాటికి వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత దేశంగా, స్వర్ణభారతదేశంగాను, కాలుష్యంలేని అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ హరిబాబు, కో ఆర్డినేటర్ హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్, పర్యవేక్షకులు సంజయ్‌కుమార్, వలంటీర్లు కేకే.రహమాన్, నళిని, సురేష్ పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు ఆర్వోప్లాంట్ వితరణ



ఆర్వోప్లాంట్‌ను అందజేస్తున్న డాక్టర్ జవహర్ తదితరులు

చీమకుర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహ విద్యార్థినుల దాహార్తిని తీర్చటానికి లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి చేయూతనందించింది. ఈ సందర్భంగా దాదాపు రూ.50వేలు విలువ చేసే ఆర్వోప్లాంట్‌ను మంగళవారం హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ చేతుల మీదుగా అందజేశారు.గోలి రామలింగశర్మ జ్ఞాపకార్థం హాస్టల్‌లో ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్థసారధి, కోశాధికారి ఎస్.అంజిరెడ్డి, వడ్డికాసులు, ఏడు కొండలు, ఆంజనేయులు, శ్రీనివాసరావు, చంద్రశేఖరరెడ్డి, రాజా, శ్రీహరి, వార్డెన్ అరుణ పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ వినియోగంపై దాడులు

● ఈఈ హరిబాబు



మాట్లాడుతున్న ఈఈ హరిబాబు, డీఏఈ మోహనరావు

చీమకుర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యుత్ అక్రమ వినియోగంపై విద్యుత్ శాఖ విజిలెన్స్, ఆపరేషనల్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడులు జరిపారు. మర్రిచెట్లపాలెం సెక్షన్ పరిధిలో ఏకకాలంలో 60మంది అధికారులు 45 బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈఈ మాకినేని హరిబాబు విలేకరులు సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. మీటర్ ఉండీ విద్యుత్‌చౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరికి రూ.50వేలు చొప్పున, మీటర్ లేకుండా విద్యుత్‌ని వినియోగించుకుంటున్న ఆరుగురికి రూ.20వేల వంతున, అదనపు లోడు వాడుతున్న 28మందికి కలిపి రూ.2.60లక్షలు జరిమానా విధించినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు టి.హైమావతి, ఆర్.మోహనరావు, జి.పాండురంగారావు, శ్రీకాంత్, కె.వెంకటేశ్వర్లు, కోటయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై కార్పొరేషన్ కొరడా..!

● అనుమతి లేని నిర్మాణాల కూల్చివేత

● టౌన్‌ప్లానింగ్ అధికారుల స్పెషల్ డ్రైవ్



మారుతినగర్‌లో అదనపు అంతస్తు కోసం నిర్మించిన పిల్లర్లను తొలగిస్తున్న అధికారులు

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో అనుమతిలేని కట్టడాలపై కార్పొరేషన్ అధికారులు కొరడా ఝుళిపించారు. ఈ మేరకు మంగళవారం నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. నగరంలో కార్పొరేషన్ అనుమతి లేకుండా పలు నిర్మాణాలు నిర్మించడంతోపాటు, మరికొన్ని కట్టడాలకు అనుమతులు ఒకలా.. నిర్మాణం ఒకలా ఉండటంపై అధికారులు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ భవన యజమానులు పట్టించుకోకపోవడంపై పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ పట్టణ ప్రణాళిక విభాగం ఉన్నతాధికారుల ఆదేశాలతో తొలగింపు చర్యలు చేపట్టారు. ఏసీసీ సుధాకర్, టీపీవో బాబూరావు నేరుగా పర్యవేక్షించి అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఇటీవల కాలంలో అక్రమ కట్టడాలు అధికం అయ్యాయని చెప్పారు. వివిధ కారణాలు చూపుతూ ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టగా పురపాలక శాఖ దీనిపై దృష్టిసారించిందన్నారు. నిబంధనల ప్రకారమే భవనాలు నిర్మించాలని తెలిపారు. అలాగే అక్రమ లే అవుట్‌లలో నిర్మాణాలు చేపట్టకూడదని, వాటిని కూడా ఎలాంటి నోటీసులు లేకుండానే తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నగరంలో డివిజన్‌ల వారీగా అక్రమ కట్టడాల జాబితాను సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ మేరకు వాటిని తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నగరంలో పలు అపార్ట్‌మెంట్‌లలో కూడా అనుమతి లేకుండా అంతస్తులు నిర్మించినట్లు గుర్తించామన్నారు. అక్రమ కట్టడాలు తొలగింపు నిరంతరం కొనసాగుతుందని వారు వెల్లడించారు.

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ● గుండ్లాపల్లి గ్రోత్‌సెంటర్‌లో , నెన్నూరుపాడులో ఎంఎస్‌ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు



గ్రోత్‌సెంటర్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



నెన్నూరుపాడులో ఆవిష్కరిస్తున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న, నాయకులు

మద్దిపాడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రంలో కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రంలో ఏపీఐఐసీ బిల్డింగ్ వెనుక ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు పెద్దపీట వేస్తుందన్నారు. వ్యాపారులు నైపుణ్యాన్ని పెంచుకుని మరింత అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్‌బాబు మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్ ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నాయకులు పోతినేని శ్రీనివాసరావు, మండవ గోపీనాథ్, దేవబత్తిన ప్రసాదరావు, గ్రోత్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు మండవ రత్నాకర్, ఆళ్ల రవి, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

నెన్నూరుపాడులో..

కొండపి: మండలంలోని నెన్నూరుపాడు గ్రామం వద్ద ప్రభుత్వం కేటాయించిన 44.31 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్కును ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి మంగళవారం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు సీఎం చంద్రబాబు పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు లైవ్‌లో మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా, పెద్ద పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వం ఇక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నదని చెప్పారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్నారు. నెన్నూరుపాడులో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు ద్వారా ఈప్రాంత ప్రజలకు, యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీటిలో ఇందిరానగర్

● పరిశీలించిన కమిషనర్



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు



ఇళ్లమధ్యన చెరువును తలపిస్తున్న వర్షపునీరు

సంతనూతలపాడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పేర్నమిట్టలోని 40వ డివిజన్‌లో గల ఇందిరానగర్‌ను మంగళవారం నగర కమిషనర్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో ఇందిరాగనర్ కాలనీ ప్రాంతం పూర్తిగా నీటితో నిండిపోయింది. రాకపోకలు సైతం స్తంభించి స్థానికులు ఇళ్లలోంచి బయటకు వచ్చేందుకు కూడా వీలు లేకుండా పోయింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న కమిషనర్ ఆయా కాలనీని సందర్శించారు. మోటార్ల ద్వారా వీలైనంత వరకు నీటిని బయటకు వెళ్లగొట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రానికి పూర్తిస్థాయిలో ఇళ్ల మధ్య చెరువును తలపిస్తున్న నీటిని పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. అనంతరం అక్కడున్న సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంధులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు బాబ్జీ, వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలి

● ఎమ్మెల్యే విజయ్‌కుమార్



పలు విభాగాల నూతన అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): టీడీపీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేయాలని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పలు విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేరుపేరునా పలుకరించి దుశ్శాలువాతో సత్కరించారు. తదనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేటట్లు చూడాలని, అర్హులందరికీ న్యాయం చేయాలని చెప్పారు. కూటమి ప్రభుత్వ పరిపాలనతో రాష్ట్రం అగ్రగామిగా నిలవడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పొగాకు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, నాయకులు మద్దినేనిహరిబాబు, రావులపల్లి వెంకటసురేష్‌బాబు, మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, ముప్పూరి చలమయ్య, గొట్టిపాటి రాఘవరావు, అబ్బూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మనోజ్ ప్రమాణ స్వీకారం

నాగులుప్పలపాడు: టీడీపీ నాలుగుప్పలపాడు మండలాధ్యక్షుడిగా తేళ్ల మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కాకర్ల లక్ష్మీవరప్రసాద్ నియోజకవర్గ రైతు అధ్యక్షుడిగా ఇంటూరి శ్రీనివాసరావుతో పాటు మండల అనుబంధ కమిటీల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు ప్రమాణస్వీకారం చేశారు. మంగళవారం ఒంగోలులోని బీఎన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వారి చేత ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తామని నాయకులు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పొగాకు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌లో పంటలను నమోదు చేసుకోవాలి

● ఏవో స్వర్ణలత



కొలచనకోటలో వరి పొలాలను పరిశీలిస్తున్న ఏవో స్వర్ణలత

మద్దిపాడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రైతులు తాము సాగుచేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ ద్వారా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని ఏవో జి.స్వర్ణలత కోరారు. మంగళవారం మల్లవరం, కొలచనకోట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఆమె వరి పంటలను పరిశీలించారు. బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఎంవోయూ పత్రం ఉంటేనే ఈ-క్రాప్ నమోదు చేయటానికి, పంటను అమ్ముకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం శనగ విత్తనాలను సబ్సిడీపై అందజేస్తుందని, గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి రైతులు విత్తనాలు పొందాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో పి.శేషయ్య, మల్లవరం వీఏఏ స్పందన, రైతులు పాల్గొన్నారు.

శనగ విత్తనాల కోసం..

పొన్నలూరు: సబ్సిడీ శనగ విత్తనాలు అవసరమైన రైతులు ఆర్ఎస్‌కేలలో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి వి.రాము సూచించారు. మండలంలోని చెరుకూరు, ముండ్లమూరివారి పాలెం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు 25శాతం సబ్సిడీతో ప్రభుత్వం శనగ విత్తనాలను అందిస్తున్నదని చెప్పారు. అనంతరం పొగాకు నారుమడులను పరిశీలించి రైతులకు పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్డే మాల్యాద్రి, షేక్ సబిహా, రైతులు పాల్గొన్నారు.

టిప్పర్ తగిలి కార్మికుడి మృతి

చీమకుర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రామతీర్థంలో ఉన్న గ్రానైట్ క్వారీలో ప్రమాదవశాత్తు టిప్పర్ తగిలి కార్మికుడు ఏరువ సాంబిరెడ్డి (35) మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం జరి గింది. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

సీఎంను కలిసిన ఒడా చైర్మన్



సీఎం చంద్రబాబుకు నమస్కరిస్తున్న రియాజ్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఒడా చైర్మన్ షేక్ రియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం జి.లింగన్నపాలెం ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించేందుకు వచ్చిన సీఎంను ఆయన కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఒంగోలు క్రైం, నవంబరు11(ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో బుధవారం కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ రంగరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు స్థానిక చంద్రయ్యనగర్, సరస్వతి శిశుమందిర్, నెహ్రూనగర్ ఎక్స్‌టెన్స్‌న్ తదితర ప్రాంతాలలో కరెంటు సరఫరలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

బీజేపీ మహిళా మోర్చా నాయకులకు సత్కారం



మోర్చా ప్రతినిధులను సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో జరగనున్న భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా సమావేశానికి వెళ్తున్న ఆ పార్టీ నాయకులను ఘనంగా సత్కరించారు. మంగళవారం ఒంగోలులోని మౌర్యా సమావేశపు హాలులో బీజేపీ నాయకుడు రావులపల్లి నాగేంద్రయాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చాగర్లమూడి గాయత్రి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మితో పాటు పలువురు మహిళా మోర్చా ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు తీగల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబుల్ కలాంఅజాద్ జయంతి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పాత మార్కెట్ సెంటర్‌లోని అజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లాబాషా, ప్రతినిధులు పఠాన్ సాజిద్‌ఖాన్, ఉప్పుగుండూరి వెంకటేశ్వరరావు, షేక్ సిద్దాంబీ, కరాటే కోచ్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిద్ధేశ్వరానంద భారతీస్వామి అభినందన



భారతీస్వామిని కలిసిన పాలకమండలి సభ్యులు

ఒంగోలు కల్చరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో చిన్నతనం నుంచే సనాతన విజ్ఞానం పెంపొందించే విధంగా కృషిచేస్తున్న శ్రీగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థాన పాలక మండలిని కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద భారతీస్వామి అభినందించారు. మంగళవారం ఒంగోలుకు వచ్చిన స్వామిజీని ఆలయ పాలకమండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విద్యార్థులకు దేవస్థానం తరపున నిర్వహిస్తున్న సనాతన ధర్మ విజ్ఞాన శిక్షణ తరగతులు వారికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఆలూరు సుశీలాదేవి, సీవీ.రామకృష్ణారావు, ఆలూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా అంజిరెడ్డి

ఒంగోలు(విద్య), నవంబరు11(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఒంగోలు నగరంలోని త్రోవగుంట జడ్పీ హైస్కూల్లో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నరహరి అంజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.కృష్ణయ్య, వి.గిరిప్రసాదరెడ్డి మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్పటివరకు అంజిరెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. అధ్యక్షుడిగా పనిచేసిన పులి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ చేయటంతో ఆ స్థానంలో అంజిరెడ్డిని నియమించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి



కోటి సంతకాల కార్యక్రమంలో శివప్రసాదరెడ్డి, నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మంగళవారం స్థానిక జిల్లా కోర్టు మెయిన్‌గేటు వద్ద లీగల్‌సెల్ అధ్యక్షుడు నగరికంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌చార్జి అన్నా రాంబాబు మాట్లాడారు. పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు, కసుకుర్తి అదెన్న, కొమ్మూరి కనకారావు, కటారిశంకర్, హరిబాబు, కె.సంపత్‌కుమార్, ఎస్.రామిరెడ్డి, కె.స్వామిరెడ్డి, ఇనకొల్లు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

కొండపి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాల టీడీపీ, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం బుధవారం స్థానిక కామేపల్లి రోడ్డులోని ఓ ప్రైవేటు కల్యాణమండపంలో జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొర్రపాటి వసంతరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొంటారన్నారు. ఆరు మండలాల కమిటీల సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత

పొన్నలూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక అక్షరాస్యతపై పీడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో చెరుకూరు గ్రామంలో మంగళవారం కళాజాత నిర్వహించారు. ఖాతాదారులకు బ్యాంకు అందిస్తున్న సేవలు, సేవింగ్స్ అకౌంట్స్, బంగారం, వ్యవసాయ రుణాలు, లాకర్ సదుపాయాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్డే మాల్యాద్రి, నాయకులు దాసరి తిరుపతయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, బ్యాంకు సీఈవో జె.రాజేశ్వర్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

19న పుల్లారెడ్డి వర్ధంతి సభ

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఈనెల 19న జరిగే పుల్లారెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక నారాయణ భవన్‌లో ఈ మేరకు ఆయన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, గిరిజనుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఎకరం కూడా పంచలేదని విమర్శించారు. పుల్లారెడ్డి వర్ధంతిసభకు ప్రజలు తరలివాలని కోరారు. కార్యక్రమంలో సీఎస్.సాగర్, బి.పద్మ, ఆర్.మోహన్, కొంగర నరసింహం, జాలన్న, సుబ్బారావు, తిరుమలరావు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ముఖాముఖి

ఆ భూములను ఆన్‌లైన్ చేయలేం

సీహెచ్ కృష్ణమోహన్
తహసీల్దార్, త్రిపురాంతకం



భూములపై హక్కుల కోసం కేవలం రైతులు అగ్రిమెంట్లు చేసుకోవడమే తప్ప రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదని, ఇటువంటి వాటిని ఆన్‌లైన్ చేయాలని కోరుతున్నారని త్రిపురాంతకం తహసీల్దార్ కృష్ణమోహన్ అన్నారు. ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆయన చెప్పుకొచ్చారు.

ప్రశ్న : రైతులకు మీరు పనులు చేయడంలేదని చెప్తున్నారు?

జవాబు : ఈ ప్రాంతంలో రిజిస్ట్రేషన్‌లు లేకుండా భూములను అగ్రిమెంట్ చేసుకుని వాటి ఆధారంగా ఆన్‌లైన్ చేయాలని అడుగుతారు. అలా చేయలేము కదా? ఎప్పుడైనా ప్రభుత్వం వెసలుబాటు ఇస్తే అటువంటి వాటిని పరిశీలించి చేస్తాం.

ప్ర : రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ పూర్తి కాలేదా?

జ : మండలానికి మొత్తం 18,800 స్మార్ట్ కార్డులు వచ్చాయి. అందులో 16,614 పంపిణీ చేశాం. ఇంకా 2186 పంపిణీ చేయాల్సి ఉంది. గ్రామాల్లో వలస వెళ్లిన వ్యక్తుల కార్డులు మాత్రమే ఆగిపోయాయి. 88.37 శాతం కార్డులు పంపిణీ చేశాం.

ప్ర : గ్రామాల్లో భూముల రీసర్వే ఎలా జరుగుతుంది?

జ : ఇప్పటికి ఐదు గ్రామాల్లో రీసర్వే పూర్తయింది. దశలవారీగా జరుగుతున్న కార్యక్రమం ఇది. ప్రస్తుతం మండలంలోని మిట్టపాలెంలో రీ-సర్వే జరుగుతోంది.

ప్ర : గ్రీవెన్స్‌కోసం జిల్లా కేంద్రానికి ప్రజలు ఎందుకు వెళుతున్నారు?

జ : తమ సమస్య జిల్లా అధికారులకు చెప్పుకుంటే వెంటనే పరిష్కారం అవుతుందని వారి నమ్మకం. అయినా ఒంగోలుకు వెళ్లడం ఇప్పుడు చాలావరకు తగ్గింది. సాధ్యమైనంతవరకు మా దగ్గరే పరిష్కరిస్తున్నాం. వివాదాంశాలు అక్కడకు వెళుతున్నాయి.

నల్లబర్లీ సాగుపై నిషేధం


రైతులకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఏవో మహబూబ్‌బాషా


మాట్లాడుతున్న వేలం నిర్వాహణాధికారి గిరిరాజకుమార్

రాచర్ల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత రబీ సీజన్ నుంచి మండలంలో నల్లబర్లీ పొగాకు సాగుపై ప్రభుత్వం నిషేధం విధించిందని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని అనుములవీడు, ఒద్దులవాగుపల్లి, మేడంవారిపల్లి గ్రామా ల్లో మంగళవారం ఆయన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ర్యాలీ ద్వారా నల్లబర్లీ సాగు నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైనా సాగు చేస్తే ప్రభుత్వానికి సంబంధం ఉండదని, వేసిన పంటను కూడా తొలగిస్తామని అన్నారు. రైతులకు నారు సప్లై చేసే ఏజెంట్లపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నల్లబర్లీకి బదులు మొక్కజొన్న, ఉలవలు, జొ న్న పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు రమేష్, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

పొగాకుకు బదులు అపరాలు సాగు చేసుకోవాలి

పెద్ద దోర్నాల : ప్రభుత్వం పొగాకు సాగును నిషేధించిందని, ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ అన్నారు. మండలంలోని యడవల్లి, గంటవానిపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జవహర్‌లాల్‌నాయక్ ఆయా గ్రామాల్లో సాగు చేసిన మిరపను పరిశీలించారు. వాన తాకిడి నుంచి బయటపడ్డ తోటలో తక్షణమే సస్యరక్షణ చర్యలు పాటించాలని అన్నారు. 19:19:19కేజీ మందును ఎకరాకు పంటపై పిచికారీ చేయాలన్నారు. అలాగే రబీలో సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్న భూ ముల్లో మొక్కజొన్న, అలసంద, మినుము, పప్పు శనగ తదితర అపరాలు విత్తుకోవాలని సూచించారు. కార్యక్రమం లో వీహెచ్ఏ కృష్ణవేణి, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు నియంత్రణపై అవగాహన

పొదిలి : పొగాకు పంట నియంత్రణపై రైతులకు అవగాహణ కార్యక్రమం మంగళవారం పొగాకు బోర్డు ఆవరణలో వేలం నిర్వాహణాధికారి గిరిరాజకుమార్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల పొగాకు మార్కెట్ ధరలను దృష్టిలో ఉంచుకొని అధిక విస్తీర్ణంలో పొగాకు సాగు చేపట్టరాదన్నారు. బోర్డు నిర్దేశించిన మేరకు మాత్రమే పొగాకు సాగు చేయాలన్నారు. మార్కెట్ ధరలు, అంతర్జాతీయంగా పలు దేశాలలోని పొగాకు ఉత్పత్తి, నాణ్యత పలు అంశాల ఆధారంగా దేశంలో పొగాకు ధరలు ఆధారపడి ఉంటాయన్నారు. రైతులు ముఖ్యంగా నాణ్యమైన పొగాకు దిగుబడులు సాధించే లక్ష్యంగా ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. పొగాకు నాణ్యతను పెంపొందించటానికి రైతులు పొటాషి ఎరువులు విధిగా వాడాలని తెలిపారు. రైతులు ముఖ్యంగా పంట సాగుకు ముందు తమ పొలాలలో జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి భూసారాన్ని పెంపొందించుకోవాలన్నారు. రైతులు పోటీతో అధిక ధరలు వెచ్చించి పొలాలు మరియు బార్నీలను లీజుకు తీసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ, జీపీఐ మేనేజర్లు జి వెంకట్రావు, గోపిరెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల బంగారు భవితకు బాటలు వేయాలి


నూతన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన నూతన ఉపాధ్యాయులు చిన్నారుల బంగారు భవితకు బాటలు వేసేందుకు శక్తివంచనలేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం 2025 డీఎస్సీల్లో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారితో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికీ జీవితంలో మూడు దశలు ఉంటాయన్నారు. వాటిల్లో అత్యంత కీలకమైనది విద్యార్థి దశ అన్నారు. ఈ దశలో చిన్నారులను దగ్గరుండి విద్యపై మక్కువ పెరిగేలా చేస్తే వారి బావి జీవితం ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ దశలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. చిన్నారులకు అత్యుత్తమ బోధన అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు ఇష్టపడి పాఠాలు బోధించాలన్నారు. విద్యాపరంగా పశ్చిమ ప్రకాశం ఎంతో వెనుకబడి ఉందన్నారు. త్వరలో నూతన జిల్లాగా ఏర్పడబోయే మార్కాపురంను విద్యతోనే అభివృద్ధి చెందేలా చేయడం మనందరి బాధ్యత అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి ఉపాధ్యాయుల చేతిలో ఉందనే విషయాన్ని మరువవద్దన్నారు. గత పాలకుల వైఫల్యాల కారణంగా మన ప్రాంతం ఎంతో వెనుకబడి పోయిందన్నారు. నేడు ప్రజాప్రభుత్వం మార్కాపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా, పరిశ్రమలు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల ఏర్పాటు తదితరాలతో పశ్చిమం అభివృద్ధి అడుగులు వేస్తోందన్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో మామిళ్లపల్లి శ్రీనివాసులు, ఎంఈవో-2 శర్వాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఏఎమ్‌సీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ జవ్వాజి రామాంజులరెడ్డి, టీడీపీ పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీంఖాన్, కాకర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.


గౌతంనాగిరెడ్డి పంపిణీ చేసిన సైకిళ్లతో బాలికలు

విదార్థినులకు సైకిళ్ల పంపిణీ

తర్లుపాడు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు పీజీఎన్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కందుల ఓబుల్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గౌతం నాగిరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలకు కేతగుడిపి, జగన్నాథపురం, బుడ్డపల్లి గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. విదేశాల్లో ఉంటూ ఈ ప్రాంతంపై అభిమానంతో పీజీఎన్ఎఫ్ సంస్థ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు లైబ్రరీ బుక్స్ డిజిటల్ బోర్డులు, తాగునీటి సౌకర్యం, పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కందుల ఓబుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 28మంది బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం గౌతంరెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు వై.శ్రీనివాసరావు, ఉపాధ్యయులు రాజశేఖర్, విద్య కమిటీ చైర్మన్ కమల్ సాహెబ్ పాల్గొన్నారు.

ఆజాద్ సేవలు ఎనలేనివి



ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న షంషీర్ అలీబేగ్

మార్కాపురం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు ఎనలేనివని ఏ1 గ్లోబల్ విద్యా సంస్థల చైర్మన్ మీర్జా షంషీర్ అలీ బేగ్ అన్నారు. స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అలీబేగ్ మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సంస్కరణలు తెచ్చిన గొప్ప విద్యావేత్త ఆజాద్ అన్నారు. ఆ మహనీయుని ఆశయసాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ మీర్జా మహమ్మద్ మసూద్ అలీబేగ్, ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్, బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్‌కే మహ్మద్ రఫీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిద్దలూరు : మౌలానా అబ్దుల్‌కలామ్ ఆజాద్ జయంతి ఉత్సవాన్ని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆజాద్ 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశంలో అత్యున్నతమైన విద్యావ్యవస్థకు పునాదులు వేసిన ఆజాద్ జీవితం ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి కిశోర్, కార్యదర్శి ఫరూఖ్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో రవికుమార్



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న రవికుమార్

పెద్ద దోర్నాల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలపై చెంచు గిరిజన యువత అవగాహన కల్గి ఉండాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో రవికుమార్ అన్నారు. వెలుగు కార్యాలయంలో ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్ సూచనల మేరకు ఆర్ హెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గిరిజన యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్, అంబేడ్కర్ ఓవర్సీస్ వంటి విద్యా పథకాలను సద్వినియోగ పర్చుకుని అభివృద్ధి చెందాలన్నారు. అదేవిధంగా ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేయించుకోవడం, ఫోన్ నెంబర్ అనుసంధానించడం, కొత్తగా మంజూరైన స్మార్ట్ కార్డు ఈకేవైసీ చేయించుకోవడం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పక్కవారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో జవహర్‌లాల్ నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సౌజన్యదాసాజీ

సమస్యలను పక్కనపెట్టి ఆనందంగా ఉండాలి

గిద్దలూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): చిన్న చిన్న సమస్యలు జీవితంలో ఎప్పుడూ ఉంటాయని, వాటిని పక్కన పెట్టి మహిళలు ఆనందంగా ఉంటే కుటుంబమంతా ఆనందంగా ఉంటుందని అమ్మ భగవాన్ శిష్యురాలు సౌజన్యదాసాజీ అన్నారు. పట్టణంలోని శ్రీవాసవీ కల్యాణ మండపం ఆవరణలో శ్రీపరంజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో స్త్రీశక్తివరం కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు, పరిసర గ్రామాలకు చెందిన 800 మంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. సౌజన్య దాసాజీ మాట్లాడుతూ స్త్రీలు చైతన్యంతో జీవిస్తే వారి కుటుంబం, వారు నివసిస్తున్న సమాజం, అలాగే దేశం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. క్షమ, ఓర్పు, పట్టుదల పెంచుకుంటే విజయవంతమైన స్త్రీలుగా మారుతారని పేర్కొన్నారు. తద్వారా సమాజ అభివృద్ధితోపాటు ఐశ్వర్యాభివృద్ధి కూడా వస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీపరంజ్యోతి సేవాసమితి ప్రతినిధులు భవాని, శ్రీదేవి, నవీనలక్ష్మి పాల్గొన్నారు.


కంది పైరును పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ

గిద్దలూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తకోట, కొమ్మునూరు గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ శనగపంట వేసే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకోవాలని, తద్వారా తెగుళ్లను 30 రోజుల వరకు కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. తెల్లబర్లీ పొగాకు వేసే రైతులు తప్పనిసరిగా నారు లేదా విత్తనం తీసుకున్న కంపెనీల నుంచి అగ్రిమెంట్లు తీసుకోవాలని పేర్కొన్నారు. రబీ సీజన్‌లో రైతులు ఎక్కువగా విత్తనోత్పత్తి మొక్కజొన్న వేసేందుకు సిద్ధంగా ఉన్న దృష్ట్యా కంపెనీ ప్రతినిధుల నుంచి అగ్రిమెంట్లు తీసుకుంటే దిగుబడులు తగ్గినా, ప్రాసెసింగ్ సరిగ్గా జరుగకపోయినా, తెగుళ్ల ఎక్కువగా వచ్చినా, ధరలు సరిగ్గా ఇవ్వకపోయినా వారి నుంచి నష్ట పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. గ్రామసభల అనంతరం కంది పంటను పరిశీలించారు. మచ్చలపురుగు గుడ్లు ఉండే అవకాశం ఉన్నందున నివారణ కోసం ఎకరాకు 50 ఎంఎల్ వేప నూనె, క్లోరిఫైరిఫోస్‌ను పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్, గోవింద్‌బాషా పాల్గొన్నారు.

త్రిపురాంతకేశ్వరుని హుండీ ఆదాయం రూ.34,01,432

త్రిపురాంతకం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): త్రిపురాంతకం దేవస్థానం ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్, మర్కాపురం డివిజన్ పర్యవేక్షణాధికారి వేణుగోపాలరావు పర్యవేక్షించారు. ఐదు నెలల 2రో జుల కాల పరిమితికి స్వామివారి దేవస్థానం హుండీ రూ.10,97,888లు, అమ్మవారి హుండీ ఆదాయం రూ. 22,81,593లు, అన్నదానం హుండీ ఆదాయం రూ.21951లు వచ్చినట్లు ఆలయ ఈవో అనిల్‌కుమార్ తెలిపారు.


కోమటికుంట నుంచి బయటకు పోతున్న నీరు

అక్రమంగా కుంటకు గాడి కొట్టి.. నీటిని బయటకు పంపి

మార్కాపురం రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేములకోట గ్రామ పరిధిలోగల కోమటికుంటలో ఉన్న వర్షపు నీటిని కొందరు తమ స్వార్థం కోసం ఎక్స్‌కవేటర్‌తో రోడ్డుపై గాడి కొట్టి బయటకు పంపించిన ఘటన మంగళవారం జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోమటికుంటకు వరద నీరు రావడంతో నిండింది. సమీప ప్రాంతాల రైతులు భూగర్భ జలాలు పెరుతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో పశువులకు కూడా తాగేందుకు నీటికి ఇబ్బంది ఉండదని భావించారు. ఇక్కడి కుంట కట్ట వెంబడి నిర్మాణాలు చేసుకున్న వ్యాపారులు కుంటలో నీరు ఉండడం వలన వారి గోడలకు నెమ్ము వస్తుందినే సాకుతో రాత్రి సమయంలో రహస్యంగా ఎక్స్‌కవేటర్‌తో మార్కాపురం జమ్మనపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డుపై గాడి తీశారు. కుంటలో ఉన్న నీటిని రెండు అడుగుల మేర బయటకు పంపారు. ఆ నీరు సమీప పొలాల్లోకి చేరింది. దీనిపై రైతులు నిలదీయగా రోడ్డుపై తీసిన గాడిని పూడ్చివేశారు. గాడిపెట్టి నీటిని బయటకు పంపించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈసీ మెంబర్లకు శిక్షణ

పొదిలి నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : వెలుగు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 11 మండలాల ఈసీ మెంబర్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీరెడ్డి మంగళవారం ప్రాంబించారు. తొలి రోజు సభ్యులందరికీ గ్రూపులను ఏర్పాటు చేసి, గ్రూప్ సభ్యురాలి అవసరాలు, గ్రామ సంఘ అవసరాలపై అవగాహన కల్పించారు. వీటిపై యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పొదిలి, దొనకొండ, కురిచేడు, మద్దిపాడు, చీమకుర్తి, వెలిగండ్ల, పొన్నలూరు, కొండేపి, సింగరాయకొండ, రాచర్ల, తర్లుపాడు మండలాల ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ తీర్మానం మేరకే చైర్మన్ ఎన్నిక


మాట్లాడుతున్న కమిటీ సభ్యుడు కృష్ణ

రాచర్ల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ తీర్మానం మేరకే అయ్యప్ప ఆలయ అన్నదాన కమిటీ చైర్మన్ ఎన్నిక జరిగిందని అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యుడు కోరే కృష్ణ అన్నారు. కమిటీ చైర్మన్ ఎన్నిక గురించి సోషల్ మీడియాలో చైర్మన్ ఎన్నిక అప్రకటిత ఎన్నిక అని వైరల్ కావడంతో మంగళవారం ఆయన ఆలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా పేర్ల పరమేశ్వర్‌రెడ్డిని ఎన్నుకున్నామని ఆయన ఇప్పటికీ కొనసాగుతున్నారని అదేవిధంగా ఆలయంలో అన్నదాన కమిటీ చైర్మన్‌గా గత సంవత్సరం పేర్ల సుధీర్ కుమార్ రెడ్డిని ఎన్నుకున్నామని ఇది కేవలం ఆలయంలో అన్నదాన కార్యక్రమాల నిర్వహణలో ఆయన సహాయ సహకారాల అవసరత దృష్ట్యా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఈ ఎన్నికపై అర్థంలేని ఆరోపణలు చేశారని అవి నిజం కాదని వాటిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో ఇలాంటి అసత్య ఆరోపణలు చేసే వారిపై ప్రభుత్వం చర్యపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్వామి దీక్షధారులు పాల్గొన్నారు.

ఇంటి హక్కులను పరిశీలించుకోవాలి

పుల్లలచెరువు,నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ సిబ్బంది తయారు చేసిన స్వామిత్వ ఇంటి హక్కుల యాజమాన్య పత్రాలను గృహ యజమానులు పరిశీలించుకోవాలని ఎంపీడీవో వీ సంజీవరావు అన్నారు. మంగళవారం మండలంలోని మానేపల్లిలో సమిత్వ ఇంటి హక్కులపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి యాజమానుల హక్కుల కోసం నోటీసులు ఇచ్చామని యాజమాన్య హక్కు పత్రాల్లో తప్పులు వుంటే పరిశీలించుకొని సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని ఇళ్ల వివరాలను నోటీసు బోర్డులో ఉంచామని అన్నారు. కార్యకమంలో అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కోరంలేక మండల సమావేశం వాయిదా

పెద్దారవీడు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ సమావేశానికి అవసరమైన సభ్యులు హాజరుకాకపోవడంతో (కోరం లేకపోవడం) సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో జాన్ సుందరం ప్రకటించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరానికి మంగళవారం సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. కానీ సమావేశం నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులు గైర్హాజరయ్యారు. మండలంలో 12 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. సమావేశం జరగాలంటే ఏడుగురు హాజరుకావాలని, కానీ ముగ్గురు మాత్రమే హాజరవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు, తదుపరి ఎప్పుడు జరుగుతుందనే విషయాన్ని ప్రకటిస్తామని ఎంపీడీవో వెల్లడించారు.


పేలుళ్ల నేపథ్యంలో తనిఖీలు

గిద్దలూరు టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన కారు బాంబు పేలుడు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రైల్వేస్టేషన్‌తోపాటు బస్టాండ్, రద్దీగా ఉండే ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఎస్సై ఇమ్మానియేలు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సంక్షేమ పథకంపై అవగాహన

గిద్దలూరు టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నూతన ఉపాధ్యాయులకు సర్వీసు రిజిస్టర్లతోపాటు జీతాలకు సంబంధించి యాక్ట్-2 ఫామ్స్‌ను యూటీఎఫ్ నాయకులు అందచేశారు. యూనియన్ తరపున నిర్వహిస్తున్న కుటుంబ సంక్షేమ పథకం ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా నూతన ఉపాధ్యాయులను యూనియన్‌లో చేర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, డైరెక్టర్ వేమయ్య, యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



త్రిపురాంతకం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని కేశినేనిపల్లి వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. పెద్దారవీడు మండలం గొబ్బూరుకు చెందిన మాకం సామేలు (40) గొల్లపల్లిలోని బంధువుల ఇంటిలో ఫంక్షన్‌కు హాజరై తిరుగు పయనంలో బైక్‌పై గొబ్బూరు వైపు వెళుతుండగా ఎదురుగా వచ్చిన బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సామేలు మృతిచెందాడు. అతడు కుటుంబంతో కలిసి పనుల నిమిత్తం వలసవెళ్లి ఫంక్షన్‌కోసం వచ్చినట్టు తెలిసింది. దీంతోపాటు అతని ఇంటిలో చోరీ జరిగినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని చూసి సీఎం పర్యటనలో పోలీసులు ఉండడంతో ఫంక్షన్ తరువాత వెళ్లి ఫిర్యాదు చేయాలని అనుకున్నట్టు తెలిసింది. కానీ ఇంతలోనే ప్రమాదం జరిగింది.

లింగన్నపాలెం జనసంద్రం

- సీఎం పర్యటనకు భారీగా తరలివచ్చిన ప్రజలు

పీసీపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా గుంటూరు లింగన్నపాలెం గ్రామం జనసంద్రంగా మారింది. ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన ప్రసంగాన్ని వినేందుకు వేలాదిమంది ప్రజలు, మహిళలు, యువత భారీసంఖ్యలో తరలివచ్చారు. చంద్రబాబును చూసేందుకు ప్రజలు ఉదయం నుంచే లింగన్నపాలెం గ్రామ సమీపంలోని ఎంఎస్ఎంఈ పార్క్‌లో ఏర్పాటుచేసిన సభాస్థలికి పెద్దఎత్తున చేరుకున్నారు. సభావేదికకు సీఎం చంద్రబాబు చేరుకోవడంతో సభాప్రాంగణం చప్పట్లు, హర్షధ్వనులతో మారుమోగింది. ప్రజల ఉత్సాహానికి మగ్ధుడైన చంద్రబాబునాయుడు మాట్లాడుతూ త్వరలో కనిగిరి కనకపట్నంగా మారబోతుందన్నారు. పరిశ్రమల రాకతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అనడంతో ప్రజలు పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు.

సీఎం పర్యటనకు తరలివచ్చినవారిలో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడ్డం బాలసుబ్బయ్య, మండలపార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య, ఓబుల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామారావు, హనుమారెడ్డి, పువ్వాడి నాగరాజు, నరేంద్ర, నాగార్జున, పువ్వాడి సుభాష్‌చంద్రబోస్, మాల్యాద్రి, శివరామయ్య, ఏనుగంటి శ్రీను, నాగేంద్రబాబు, కొండపనాయుడు, పల్లా మల్లికార్జున్, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు కరణం తిరుపతయ్య, వెంగళాయపల్లి సర్పంచ్ కరణం తిరుపతయ్య, గడ్డం సుబ్బరాయుడు, ముప్పూరి తిరుపతమ్మ, కోటపాటి గోపి, ములకా నాగేశ్వరరావు, మల్లికార్జున, కంచర్ల వెంగయ్య, దుంప సంపూర్ణ, తదితరులు ఉన్నారు.

సీఎం సమక్షంలో టీడీపీలో చేరిన ఎంపీపీ ప్రకాశం

కనిగిరి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు సమక్షంలో కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం తెలుగుదేశం పార్టీలో చేరారు. పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ



కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశంకు టీడీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

పార్కు ప్రారంభానికి మంగళవారం వచ్చిన చంద్రబాబునాయుడు సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయన టీడీపీలో చేరారు. ఈసందర్భంగా సీఎం అభినందనలు తెలుపుతూ టీడీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఎంపీపీ ప్రకాశంకు సీఎం సూచించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, నాయకులు బాలు ఓబుల్‌రెడ్డి, హెచ్‌ఎంపాడు మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి (ఎస్‌టీఆర్), గాయం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో పాల్గొన్న పీసీపల్లి టీడీపీ నాయకులు

పామూరు నుంచి తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

పామూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు పామూరు, సీఎస్‌పురం మండలాల టీడీపీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. తరలివెళ్లినవారిలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దనరావు, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, యారవ రమాదేవి, యారవ శ్రీను, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొబ్బూరి రాజేష్, బి.వెంగయ్య, ఎస్‌సీ మాలకొండయ్య, తదితరులు ఉన్నారు.

చంద్రబాబును కలిసిన నాయుడుబాబు

పామూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): గుంటూరు లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పామూరుకు చెందిన టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ కార్యదర్శి పోకా నాయుడుబాబు హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకారు. సీఎంకు పుష్పం అందజేశారు. ఈసందర్భంగా చంద్రబాబు ఏం నాయడుబాబు బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించారు.



పామూరు: చంద్రబాబుకు పుష్పాన్ని అందజేస్తున్న పోకా నాయుడుబాబు

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



పామూరు: అబుల్‌కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దొనకొండ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలేపల్లి ఎస్సీ కాలనీలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మౌలానా అబుల్ కలాం అజాద్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలామ్ అజాద్ పుట్టినరోజును పురస్కరించుకొని నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు చెప్పారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పావని, తదితరులు పాల్గొన్నారు.

పామూరు: మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని వీరభద్రాపురం హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గంగాధర్‌రెడ్డి, అనంత నాగలక్ష్మి, జనార్దనరావు, తోట రమేష్, ప్రదీప్‌కుమార్, ఖాదర్‌బీ, నవ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులందరూ కార్డులు తీసుకోవాలి

పామూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతులు తమ పొలాలను ఆధార్, బ్యాంకు ఖాతాకు లింకు చేసుకోవాలని ఏవో టి.అబ్రహాంలింకన్ తెలిపారు. మంగళవారం మండలంలోని కంబాలదిన్నె, బొట్లగూడూరు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత వీఆర్వోలను కలిసి కౌలు కార్డులను పొందాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ కంభాలదిన్నె గ్రామ అధ్యక్షుడు మన్నం రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఇండ్ల హరినారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు సేస్మిత, శారద, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో ప్రతిభచాటిన శ్రీసరస్వతీ విద్యార్థులు



క్రీడాకారులకు మెమెంటో అందజేస్తున్న ఏపీ రమణారెడ్డి

తాళ్లూరు,నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలులోని డీఆర్ఆర్ హైస్కూల్‌లో జరిగిన అండర్ -17 ఖోఖో, కబడ్డీ పోటీల్లో తాళ్లూరు శ్రీసరస్వతీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభచాటి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈహైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఉల్లి జశ్వంతి ఖోఖో జట్టుకు, మందాది వసంతప్రియ కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారు. వీరిని శ్రీసరస్వతీ విద్యాసంస్థల అధినేత ఏపీ రమణారెడ్డి మంగళవారం మెమొంటో అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వావిలాల శ్రీరామమూర్తి, పీఈటీ బిజ్జం వికాస్ పాల్గొన్నారు.

కందిలో వెర్రి తెగుళ్లు

దొనకొండ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కంది పంటకు వెర్రి తెగుళ్లు సోకిందని మండల వ్యవసాయాధికారి బాలకృష్ణానాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గంగదేవిపల్లి, పెద్దన్నపాలెం గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కందికి వెర్రి తెగుళ్లు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ముందుజాగ్రత్తగా ప్రోప్రగైట్(ఓమైట్) అనే మందును 2ఎంఎల్ ఒక లీటరు నీటితో కలిసి పిచికారి చేయాలన్నారు. బ్లాక్‌బర్లీ పొగాకు సాగు చేయవద్దని చెప్పారు. కార్యక్రమంలో విస్తరణాధికారి ఎస్.వెంకటరావు, వ్యవసాయ సహాయకులు తాటి అనీల్, కె. ధన్‌రాజ్, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



కుండీల్లో మొక్కలు నాటిన హెచ్‌ఎం కోటిరెడ్డి, ఉపాధ్యాయులు

పామూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎంఈవో పెద్దిరెడ్డి కోటిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో కేజీబీవీ ఉపాధ్యాయురాలికి ప్రథమ బహుమతి



షీల్డ్ అందుకుంటున్న ఉపాధ్యాయురాలు అనిత

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయులకు జరిగిన సాంస్కృతిక పోటీల్లో సీఎస్‌పురం కేజీబీవీ పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు టి.అనిత ప్రథమ బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ షేక్ రేష్మా తెలిపారు. పల్నాడు జిల్లా, నరసరావుపేటలో ని ఎస్ఎస్అండ్ఎన్ కాలేజీలో ఈనెల 9న జరిగిన జానపద నృత్య ప్రదర్శనలో అనిత విజేతగా నిలిచారని తెలిపారు. ఈసందర్భంగా నిర్వాహకులు షీల్డ్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆమెను అభినందించారు.

సీపీఎం నాయకుల గృహ నిర్బంధం

పామూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పీసీపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో మంగళవారం సీఎం పర్యటన సందర్భంగా సీపీఎం నాయకులను గృహనిర్బంధం చేశారు. ఒంగోలులో వైద్య పరీక్షలు చేయించుకొని పామూరులోని తమ ఇంటికి రాగానే పోలీసులను కాపలాపెట్టి గృహనిర్బంధించడం సరైన పద్ధతి కాదని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. అలాగే, జిల్లా కమిటీ సభ్యుడు కె.మాల్యాద్రి, కె.శంకర్‌ను గృహ నిర్బంధం చేశారు.

ఖాతాదారులకు సహకరించాలి

కురిచేడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవాన్ని స్థానిక బ్యాంకు శాఖలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంకు మేనేజర్ కోటానాయక్ కేకు కట్‌చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి మాట్లాడుతూ బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు సహకరించాలని కోరారు. టీడీపీ నాయకుడు గణపర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్లు నాగరాజు, ఉదయ్‌క్రిష్ణ, ఇమ్మానియేలు, క్యాషియర్ విజయకుమార్, క్లర్క్ జానకిరామ నాయక్, ఖాతాదారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

తాళ్లూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తాళ్లూరులోని పాముల కాలనీలో మృతిచెందిన నాగులూరి బాబు కుటుంబానికి మంగళవారం టీడీపీ నాయకుడు యిడమకంటి శ్రీనివాసరెడ్డి ఆర్థికసాయం అందజేశారు. మట్టి ఖర్చులకు రూ.5వేలు అందజేశారు. మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో తూము శివనాగిరెడ్డి, అనపర్తి సుబ్బారావు, అనపర్తి సత్యవర్ధన్‌రావు, అనపర్తి ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు సాగుచేస్తే చర్యలు

తాళ్లూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నల్లబర్లీ పొగాకు సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మంగళవారం లక్కవరం, దోసకాయలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. నల్లబర్లీ పొగాకు సాగును నిషేధించిన విషయాన్ని రైతులకు వివరించారు. సాగుదారులు తమ సాగు వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ చైతన్య, భార్గవి తదితరులుపాల్గొన్నారు.

భక్తుల కోసమే అన్నదాన సత్రం

తాళ్లూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గంగమ్మను భక్తులను దర్శించుకునే భక్తుల కోసం అన్నదాన సత్రం నిర్మించామే తప్ప సొంతానికి కాదని శ్రీగుంటిగంగ అన్నదాన సత్రం ట్రస్ట్ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం తెలిపారు. 'కోటి ఆస్తికి టెండర్' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆయన వివరణ ఇచ్చారు. ఈమేరకు ఓప్రకటన విడుదలచేశారు. గుంటి గంగమ్మ సన్నిధిలో నిత్యం అమ్మవారిని దర్శించుకునే భక్తులకు అన్నదానం చేయాలన్న తలంపుతో సత్రాన్ని నిర్మించినట్టు చెప్పారు. వ్యాపారసంస్థగానో, తనసొంత అవసరాలకోసమో ఆలయ ఆస్తిని అమ్ముకునే ఉద్దేశం తనకు లేదన్నారు. సత్రం నిర్మాణానికి ఆలయ హుండీద్వారా, ఆలయకమిటీ తరుపున దాతల నుంచి నిధులు సమకూర్చలేదన్నారు. దేవస్థానాల ఆధ్వర్యంలో జరిగే సత్రాలు, ట్రస్టుల ద్వారా నడిచే సత్రాల బైలాలను పరిశీలించి ట్రస్ట్ ఏర్పాటు పారదర్శకంగా జరిగిందని వెల్లడించారు. ఎంపీ మాగుంట, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఐదు పర్యాయాలు ప్రారంభోత్సవ తేదీలు ఇచ్చి వారికి వీలుపడక రాలేదన్నారు. ఆతర్వాత వారు చెప్పినతేదీనే ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్రాన్ని వారి చేతులమీదుగా గతనెలలో ప్రారంభించటం జరిగిందే ఎలాంటి రహస్య ఎజెండా లేదన్నారు. సత్రం నిర్వహణలో చట్టప్రకారం నడుచుకుంటూ అమ్మవారిని దర్శించుకునే భక్తులకు అన్నదానం చేయటమే తమ లక్ష్యమని వెల్లడించారు.

అధ్వానంగా శివారు కాలనీలు

- దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

దర్శి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలోని శివారు ప్రాంతాల్లో అనేక చోట్ల వర్షపునీరు ఇప్పటికీ నిల్వ ఉంది. మురికికాల్వలు సక్రమంగా లేక నీరు బయటకు వెళ్లేవీలులేక గృహాల మధ్యలో రోజుల తరబడి నీరు నిల్వఉండటతో దుర్వాసన వెదజల్లుతుంది. దర్శి-అద్దంకి రోడ్డులోని దేసువారివీధి, సాయిబాబా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షపునీరు నిల్వ ఉంది. ఆప్రాంతంలో చిల్లచెట్లు ఇళ్ల మధ్యలో పెరిగి అధ్వాన్నంగా మారింది. ఆప్రాంతంలో నివాసముండే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జోమ్‌కాలువ ప్రభావంతోఆ ప్రాంతాలకు నీరుచేరి అలాగే నిల్వ ఉంది. ఆ ప్రాంతంలో రోడ్లు కూడా సక్రమంగా లేకపోవటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మున్సిపల్ శాఖ అధికారులు గృహాల మధ్యలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దోమల బెడద నివారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



దర్శి పట్టణంలోని దేసువారివీధిలో గృహాల మధ్యఉన్న నీరు



గృహాల మధ్య పెరిగిన చిల్లచెట్లు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

దర్శి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడీఏ బాలాజీనాయక్, వ్యవసాయాధికారి కె.రాధ సూచించారు. మండలంలోని తానంచింతలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు సాగుచేసిన కంది పైరును పరిశీలించారు.

ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్న కందికి పురుగు, తెగుళ్ల ఆశిస్తున్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అధిక తేమకు రంగు మారుతుండటంతో యూరియా పిచకారి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కందిపైరును పరిశీలిస్తున్న ఏడీఏ బాలాజీనాయక్, వ్యవసాయాధికారి రాధ తదితరులు

పడకేసిన పారిశుధ్యం

- తూర్పుగంగవరంలో రోడ్లపైనే చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



తూర్పుగంగవరంలో రోడ్డుపక్కన పడవేసిన చెత్తాచెదారం

తాళ్లూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రధాన వాణిజ్యకేంద్రంగా వెలుగొందుతున్న తూర్పుగంగవరం గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. రోడ్ల వెంట, గ్రామ నడిరోడ్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉంది. వ్యాపార పనుల నిమిత్తం నిత్యం పలుగ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. గ్రామ వీధులను క్లాక్ మిత్రలు సక్రంగా శుభ్రం చేయకపోవటంతో గ్రామం అపరిశుభ్రంగా మారింది. గ్రామం నుంచి రామభద్రాపురం గ్రామం వెళ్లే మార్గంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రహరీగోడ ఆనుకుని చెత్తాచెదారం, మొక్కలు మొలిచి అపరిశుభ్రంగా నెలకొంది. ప్రహరీ గోడను ఆనుకుని తరగతి గదులు ఉండటంతో కిటికీల గుండా చిన్న, చిన్న పురుగులు రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రహరీగోడ పక్కనున్న చెత్తా చెదారం నుంచి వచ్చే దుర్గంధంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

దర్శి-చీమకుర్తి ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా షాపుల ముం దు, డివైడర్ ఇరువైపులా చెత్తాచెదారం పడవేస్తున్నారు. తమ ఇళ్లలోని చెత్తాచెదారాన్ని రోడ్లపై వేస్తున్నారు. దీంతో గ్రామం అపరిశుభ్రంగా మారింది. గ్రామం నుంచి దర్శి, చీమకుర్తి, బొద్దికూరపాడు, తాళ్లూరు వెళ్లే మార్గాల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నారు. గ్రామంలో కూడా షా పుల యజమానులు, గృహయజమానులు చెత్త ట్రాక్టర్లు వచ్చినప్పుడు వేయకుండా చెత్తనంతా నేరుగా రోడ్లపై వేస్తున్నారు. సంబంధిత అధికా రులు పారిశుధ్యం గురించి పట్టిం చుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల డీపీవో వెంకటేశ్వరరావు ఒంగోలు నుంచి దర్శి వెళు తూ మార్గమధ్యంలో తూర్పుగంగ వరం అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. నడి రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని స్వయంగా దగ్గరుండి క్లాక్ మిత్రాల చే తొలగింపజేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు గైకొని తూర్పుగంగవరం పరిశుభ్రంగా ఉండేటా చూడాలని పలువురు కోరుతున్నారు.



తూర్పుగంగవరంలోని ప్రధానరోడ్డులో ఉన్న చెత్తాచెదారం

బీసీ కాలనీలో మంచినీటి కొళాయి ఏర్పాటు



ట్యాంక్ వద్ద ఏర్పాటుచేసిన మంచినీటి కొళాయి

తాళ్లూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తాళ్లూరులోని బీసీ కాలనీలో ఎంతోకాలంగా నిరుపయోగంగా ఉన్న ట్యాంక్ వద్ద పైపులైనుకు మంగళవారం కొళాయి ఏర్పాటు చేశారు. బీసీ కాలనీవాసులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న విషయమై మంగళవారం ఆంధ్రజ్యోతిలో 'శిథిలమైన మంచినీటిట్యాంక్ ' శీర్షికన కథనం ప్రచురితమైంది.

దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ షహనాజ్‌బేగం స్పందించి శిథిలమైన ట్యాంక్‌ను పూర్తిగా శుభ్రం చేయించారు. కొత్త ట్యాంక్ నిర్మాణం జరిగేవరకు మంచి నీటి కోసం కాలనీవాసులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు నిరుపయోగంగా ఉన్న పైప్‌లైన్‌కు కొళాయి ఏర్పాటు చేశారు.





చెరుకువారిపల్లి ప్రాజెక్టు (చిత్తూరు జిల్లా)కు 20 లక్షలు చొప్పున నిధులను అందజేస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్


రామాపురంలో ఛిద్రమైన రహదారిని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

నష్టపోయాం.. ఆదుకోండి

- కేంద్ర బృందం ఎదుట వాపోయిన బాధితులు
- జిల్లాలో పర్యటన.. తుఫాన్ నష్టాల పరిశీలన

మొంథా నష్టం రూ.370 కోట్లు : కలెక్టర్ వినోద్‌కుమార్

(బాపట్ల, చీరాల, పర్చూరు/కారంచేడు, ఆంధ్రజ్యోతి)

మొంథా తుపాన్ ధాటికి తీవ్రంగా నష్టపోయాం.. వర్షాలు, వరదలు కడగండ్లు మిగిల్చాయి.. ఆదుకోండి అంటూ కేంద్ర బృందాన్ని బాధిత రైతులు అభ్యర్థించారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు నేతృత్వంలో ఆర్థికశాఖ ఎఫ్‌సీడీ ఉప సంచాలకులు మహేష్‌కుమార్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ శశాంక్ శేఖర్‌రాయ్, శాస్త్రవేత్త సాయిభగీరథ్ జిల్లాలో మంగళ వారం పర్యటించారు. కేంద్ర బృందం చీరాల, వేటపాలెం, కారంచేడు మండలాల్లో పర్యటించింది. తుఫాన్ నష్టాలపై శాఖల వారీగా నివేదికల రూపంలో కేంద్ర బృందానికి జిల్లా అధికారులు అందజేశారు. తొలుత చీరాలలోని ఐటీసీ అతిథి గృహంలో పంట నష్టం వివరా లతో అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. రోడ్లు, కల్వర్టులు, వాగులతో పాటు పంటలకు జరిగిన నష్టాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కేంద్రబృందానికి వివరించారు. జిల్లాలోని 220 గ్రామాలపై తుఫాన్ ప్రభావం చూపిందని, లోతట్టు గ్రామాలు 30 నీటమునిగాయని, 31,490 కుటుంబాలకు వివిధ రూపాలలో మొంథా నష్టాన్ని మిగిల్చిందని తెలిపారు. మొత్తంగా జిల్లాకు రూ.370 కోట్ల నష్టాన్ని మొంథా మిగిల్చిందన్నారు. ఆ తర్వాత వాడరేవు నుంచి రామాపురం, పొట్టిసుబ్బయ్యపాలెం మార్గంలో కూలిన వంతెనలను కేంద్రబృందం పరిశీలించింది. మొదటి వంతెన 36 మీటర్లు, రెండో వంతెన 80 మీటర్లు మేర దెబ్బతిన్నట్లు అధికారులు వివరించారు. కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో కొమ్మమూరు కాల్వకు గండ్లు పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. నీటమునిగిన 150 ఎకరాల పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. గతంలో ఎకరాకు 33 బస్తాల వరకు పంట చేతికందిందని తుఫాన్ కారణంగా పూర్తిగా నష్టపోయామని రైతులు కేంద్ర బృందానికి వివరించారు. కప్పల వాగు - పర్చూరు కలిసే ప్రాంతంలో దెబ్బతిన్న జాతీయ రహదారి, బ్రిడ్జిలతో సమీపంలోని పొలాలను బృందం పరిశీలించింది. నష్టాలపై 60 పేజీల నివేదికను కలెక్టర్ కేంద్ర బృందానికి అందజేశారు. కారంచేడు మండల సమీపంలో దెబ్బతిన్న కొమ్మమూరు కాల్వతోపాటు, నీటమునిగిన పంటలు, బ్రిడ్జిలను పరిశీలించారు. కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్‌జైన్, ఆర్డీవోలు చంద్రశేఖర్‌నాయుడు, గ్లోరియా,తహసీల్దార్లుగీతారాణి,నాగరాజు ఉన్నారు.


కప్పల వాగు పరిస్థితిని సెంట్రల్ టీంకు వివరిస్తున్నరైతు ఉదయ భాస్కర్

మట్టి, జలంతోనే మనుగడ



- వాటి పరిరక్షణకే వాటర్‌షెడ్ కార్యక్రమం
- ఆరోగ్యం,ఆహ్లాదం,ఆదాయం సూత్రంతో రూపకల్పన
- వెంగళాయపాలెం నమూనాగా మరిన్ని చెరువుల అభివృద్ధి
- వాటర్‌షెడ్ మహోత్సవంలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్


సభకు హాజరైన మహిళలు, కార్యకర్తలు


అభివృద్ధి చేసిన వెంగళాయపాలెం చెరువును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్ పెమ్మసాని , మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బూర్ల


అభివృద్ధి చేసిన చెరువులను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రులు

గుంటూరు(తూర్పు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): జీవన మనుగడకు మట్టి, జలాలే ముఖ్యమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. వాటర్‌షెడ్ మహోత్సవ్‌పై గుంటూరులో రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా జరిగింది. రెండో రోజు మంగళవారం గుంటూరు మండలం వెంగళాయపాలెం లయోలా పాఠశాలలో వాటర్‌షెడ్ మహోత్సవంలో శివరాజ్‌సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జలం, మట్టి పరిరక్షణే వాటర్‌షెడ్ ముఖ్య ఉద్దేశమన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలతో భూగర్భ జలాలు పెరగడమే గాక మట్టి సారవంతంగా మారుతుందని చెప్పారు. జల సంరక్షణ కార్యక్రమాలు సుస్థిర ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తాయన్నారు. వెంగళాయపాలెం చెరువు నమూనాను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. వీటి ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం, సాంస్కృతిక వికాసానికి దోహదం అవుతుందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు కలెక్టర్, ఎమ్మెల్యేలు సర్వే నిర్వహించి ఏ ఒక్కరూ గుడిసెల్లో ఉండకుండా చూడాలన్నారు. గతంలో రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలకు పెమ్మసాని అడిగిన రూ.380 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు.

వెంగళాయపాలెం చెరువు ప్రారంభం

వాటర్‌షెడ్ మహోత్సవ్‌లో తొలుత రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేసిన వెంగళాయపాలెం చెరువును కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రారంభించారు. చెరువు వద్ద విఘ్నేశ్వరుడు, పోలేరమ్మ అమ్మవారి, ఆలయాన్ని వారు దర్శించుకున్నారు. నక్షత్ర వనంలో మొక్కలను నాటారు. వాకింగ్ ట్రాక్ పై నడిచి పరిశీలించారు. పునరుద్ధరించిన బావిని, చిన్నారులకు ఏర్పాటు చేసిన పార్కు, ఓపెన్ జిమ్, సిమెంట్ బెంచీలను, ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను పరిశీలించారు. ఢిల్లీ దుర్ఘటన నేపథ్యంలో వెంగళాయపాలెంలో నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన బైక్, కార్ల ర్యాలీని (మిగతా 6వ పేజీలో)



చెరువుల అభివృద్ధికి చర్యలు

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

దేశంలో పురాతన నీటి చెరువుల అభివృద్ధితో పాటు నూతనంగా చెరువులను తవ్వుతామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. వాటర్‌షెడ్ మిషన్ కింద చెక్‌డ్యాంలు, స్టాక్ డ్యాంలు వంటి నీటి వనరులు పునరుద్ధరణ జరిగాయన్నారు. దీంతో రైతులకు ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. వెంగళాయపాలెం చెరువులో కొబ్బరిచెట్లు, చేపలు, బాతుల పెంపకంతో గ్రామానికి ఏడాదికి రూ.5 లక్షలు ఆదాయం సమకూరుతుందన్నారు.



భూగర్భ జలాల రక్షణ

మంత్రి కందుల దుర్గేష్

భూగర్భ జలాలను రక్షించుకునేందుకు బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించినట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గతంలోనే నీటిని పరిరక్షించుకునేందుకు చంద్రబాబు ఇంకుడు గుంతలు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా సాగు భూములకు నీరు అందించేందుకు పవన్‌కల్యాణ్ ఆలోచనలకు ఈ పథకం తోడ్పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్‌జోషి మాట్లా డుతూ వాటర్‌షెడ్ కార్యక్రమాలతో భూగర్భ జలాలు మూడు మీటర్లు వరకు పెరిగాయన్నారు.

దినచర్యలో యోగా ఓ భాగం కావాలి

- దీక్షారంబ్ సభలో వర్సిటీ అగ్రికల్చర్ డీన్ శ్రీనివాస్

బాపట్ల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ దినచర్యలో యోగాను ఓ భాగం చేసుకోవాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ డీన్ డాక్టర్ సి.శ్రీనివాస్ తెలిపారు. దీక్షారంబ్ 2025 అంకురార్పణ సభ బాపట్ల వ్యవసాయ కళాశాల మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రెండో అత్యంత పురాతనమైన కళాశాలగా బాపట్ల వ్యవసాయ కళాశాలకు గుర్తింపు ఉందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కళాశాల జీవితానికి సులభంగా మారేందుకు దీక్షారంబ్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ నెల 22 వరకు జరిగే కార్యక్రమాల్లో యోగా, నైతిక విలువలు బోధించబడతాయన్నారు. ప్రతిరోజు ఒక విషయ నిపుణుడిచే ఉపన్యాసం ఉంటుందన్నారు. నూతన విద్యార్థులలో సహజంగా కలిగే భయం, ఆందోళన, ఆత్మన్యూనత భావాన్ని పోగొట్టడానికి దీక్షారంబ్ కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ జి.రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి నూతన జాతీయ విద్యా విధానం దోహదం చేస్తుందన్నారు. నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో ప్రతిదశలో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. కళాశాలలోని అధునాతన సదుపాయాలు, నిబద్ధత గల అధ్యాపకులు ఉన్నారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనారాణి, వార్డెన్లు డాక్టర్ కె.చంద్రశేఖర్, డాక్టర్ కె.జయలలిత, విద్యార్థి విభాగాధికారి డాక్టర్ శ్రీరేఖ, డాక్టర్ లాల్‌అహ్మద్ మొహ్మద్, డాక్టర్ ఎన్.ఆర్.కోటేశ్వరరావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

జయంతి కార్యక్రమంలో ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడిగా, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. మౌలానా జయంతిని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయుడు ఆజాద్ అన్నారు. మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పుసత్యాగ్రహం, క్విట్‌ఇండియా ఉద్యమాల్లో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. భారత విద్యావ్యవస్థకు ఆజాద్ బలమైన పునాది వేశారన్నారు. ఈ కారణంగానే ఆయన జయంతిని జాతీయ విద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు జి.నారాయణ, ఆర్.అహ్మద్ జానీ, యు.శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో..

కలెక్టరేట్‌లో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మతో పాటు కలెక్టరేట్ అధికారులు ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఆయన విద్యావ్యవస్థకు బలమైన పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠాన్ మహ్మద్‌ఖాన్, డాక్టర్ అల్లాభక్షు, దిలీప్, మౌలాబేగ్ తదితరులు పాల్గొన్నారు.


ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్, సిబ్బంది

ప్లాట్లకు అనుమతులు తప్పనిసరి

ఏపీ సీఆర్డీఏ కార్యాలయం ప్రకటన

తుళ్లూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి ప్రాంతంలో అనుమతులు ఉన్న ప్లాట్లను మాత్రమే కొనుగోలు చేయాలని ఏపీసీఆర్డీఏ ప్రధాన కార్యాలయ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ) పరిధిలో కొన్ని గ్రామాల్లో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్లపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అనధికారిక భవనాలను కూడా తొలగించారు. ఈ పరిస్థితుల్లో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసేది లేదని తేల్చిచెప్పారు. విద్యుత్, తాగునీరు, డ్రెయినేజి తదితర మౌలిక సదుపాయాలకు నిర్మాణదారులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. సీఆర్డీఏ పరిధిలో అనుమతి పొందిన లేఅవుట్లలోని ప్లాట్లను మాత్రమే కొనుగోలు చేయాలని సీఆర్డీఏ అధికారులు సూచించారు. రాజధాని పరిధిలోని స్థలాల్లో భవనం నిర్మించుకునే సమయంలో తప్పనిసరిగా ముందస్తు ప్లాను అనుమతి తీసుకుని మాత్రమే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు.

పారిశ్రామికంగా.. పరుగులు

- పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు
- మూడు నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు
- వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఎక్కడికక్కడ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టింది. పలు నియోజకవర్గాల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ(ఎంఎస్ఎంఈ) పార్కులు నెలకొల్పు తున్నారు. జిల్లాలో రేపల్లె, అమృతలూరు, చీరాల నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామికవాడలు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన వసతులను కల్పించనున్నారు. రోడ్లు, విద్యుత్, నీటి, డ్రెయిన్లను (మిగతా 6వ పేజీలో)

పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు

భూమిపూజలో ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు: ఎంఎస్ఎంఈల్లో ఏర్పాటు చేసే పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశలు లభిస్తాయని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. గోవాడ బాలకోటేశ్వర స్వామి ఆలయం వద్ద పారిశ్రామికవాడకు మంగళవారం జరిగిన భూమిపూజ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6.86 ఎకరాల విస్తీర్ణంలో రూ.12 కోట్లతో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వేమూరు నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, తహసీల్దార్ నెప్రహాబాబు, ఎంపీడీవో మారుతీ శేషామాంబ, సర్పంచ్ విజయలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవీంద్రబాబు, మైనేని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య, పక్కన కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ

నేతన్నల ఆదాయాల్లో మార్పులు

- హ్యాండ్‌లూమ్ పార్కు భూమిపూజలో ఎమ్మెల్యే, కలెక్టర్

వేటపాలెం(చీరాల): హ్యాండ్‌లూమ్ పార్కు ఏర్పాటుతో నేతన్నల తలసరి ఆదాయాల్లో మార్పులు వస్తాయని ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. చల్లారెడ్డిపాలెం పంచాయతీ నాయనిపల్లిలో చేనేత హ్యాండ్‌లూమ్ పార్కుకు జరిగిన భూమిపూజలో వారు పాల్గొని ప్రసంగించారు. నేతన్నల చిరకాల వాంఛ అయిన హ్యాండ్‌లూమ్ పార్కుకు 23.81 ఎకరాలు కేటాయించామన్నారు. రూ.8.5 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలోని మూడు పారిశ్రామికవాడలకు సుమారు రూ.30 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీ విశిష్ట భావన, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, హ్యాండ్‌లూమ్ ఏడీ రఘునందన్, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గీతారాణి, హ్యాండ్‌లూమ్ చైర్మన్ సజ్జా హేమలత, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు, వీరభద్రయ్య పాల్గొన్నారు.

శింగరకొండ దేవస్థానానికి విరాళం



విరాళం అందజేస్తున్న వెంకటరత్నం, నాగేశ్వరరావు దంపతులు

అద్దంకి, నవంబరు11 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణానికి ధర్మకర్తల మండలి సభ్యురాలు ధూళిపాళ్ల వెంకటరత్నం, నాగేశ్వరరావు దంపతులు మంగళవారం రూ.1,01,116లను అసిస్టెంట్ కమిషనర్ ఈఓ తిమ్మానాయుడుకు అందజేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు, నూతి ప్రసాద్, శైలజ, అనూరాధ, కల్యాణి తదితరులు పాల్గొన్నారు. వెంకటరత్నం, నాగేశ్వరరావు దంపతులను ప్రత్యేక పూజల అనంతరం పూజారులు ఆశీర్వదించారు.

రీసర్వేలో లోపాలను సరిచేసేందుకే గ్రామసభలు



మాట్లాడుతున్న తహసీల్దార్ రవినాయక్

బల్లికురవ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రీసర్వేలో జరిగిన పొరపాట్లను సరిచేసేందుకు అన్ని గ్రామాలలో గ్రామసభలను నిర్వహిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవినాయక్ పేర్కొన్నారు. మంగళవారం బల్లికురవ సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం జాయిం ట్ ఎల్‌పీఎంలను సరిచేసేందుకు రైతులు రూ.50 చలనా చెల్లిస్తే వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ అవ కాశం అందుబాటులో ఉంటుందన్నారు. బల్లికురవ గ్రామంలో 22 మంది రైతులు జాయింట్ ఎల్‌పీలపై ఆర్జీలను గ్రామసభలో అందించారు. కార్యక్రమంలో సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వో అశోక్ పాల్గొన్నారు.

భాస్వరం వినియోగంతో మొక్కలకు మేలు



గోవాడలో వరి పొలాలు పరిశీలిస్తున్న ఏడీఏ ఎర్రాయం

అద్దంకి, నవంబరు11(ఆంధ్రజ్యోతి): భాస్వరం ఎరువుల వినియోగం వలన మొక్కలకు సూక్ష్మపోషకాలు లభిస్తాయని ఏడీఏ ఎర్రాయం అన్నారు. మండలంలోని చినకొత్తపల్లి, గోవాడ లలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి పొలాలను పరిశీలించి డీఏపీ ఎరువులు అధికంగా వినియోగించడం ద్వారా భూమి నుంచి సహజంగా అందే సూక్ష్మపోషకాలు అందకుండా పోతున్నాయన్నారు. రైతులు రెండు, మూడు దఫాలు భాస్వరం ఎరువులు వినియోగిస్తే ఖర్చులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ, ఉద్యానవన సహాయకురాలు శ్రీలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, పుట్టా సాంబశివరావు, నరిశెట్టి వీరాంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఫుడ్ కమిషన్ సభ్యురాలు

చినగంజాం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతరావూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1ని ఏ.పీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి మంగళవారం పరిశీలించారు. అంగన్‌కేంద్రంలోని చిన్నారులకు మధ్యాహ్న భోజనం పెట్టినారని అంగన్‌వాడీ కార్యకర్త దనలక్ష్మిని ఆమె అడిగారు. ఆయా మెడికల్ లీవులో ఉన్నందున, కేంద్రంలోని ఇద్దరు చిన్నారులకు తానే భోజనం పెట్టినానని అంగన్‌వాడీ కార్యకర్త తెలిపారు. అండన్‌వాడీ కేంద్రంలోని వంట పాత్రలను ఆమె పరిశీలించారు. కార్యకర్త పని తీరు పట్ల రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబరు అసం తృప్తి వ్యక్తం చేశారు. అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సీసీ సంక్షేమ శాఖ పీ.డీ. రాధా మాధవి, సీ.డీ.పీ.వో జి.సులో చనా రాణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.



సీ.డీ.పీ.వోతో మాట్లాడుతున్న దేవి

తుఫాన్ బాధితులకు అత్యవసరంగా సాయం అందించండి

కలెక్టర్‌కు వైసీపీ నేతలు వినతిపత్రం

చీరాల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ బాధితులకు కేంద్రం సాయాన్ని అత్యవసరంగా అందించాలని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, బాపట్ల పార్టీ ఇన్‌చార్జీ కోన రఘుపతి, రేపల్లె వైసీపీ ఇన్‌చార్జీ డా.ఈవూరి గణేష్ అన్నారు. చీరాల నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జీ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో వ్యవసాయం, పశు సంపద, ఆక్వా రంగం తీవ్ర నష్టాల బారినపడినట్లు చెప్పారు. అలాగే మత్స్యకార కుటుంబాల పరిస్థితి దైనందంగా ఉన్నట్లు వివరించారు. దాదాపుగా 15 లక్షల ఎకరాలు పంటలు నష్టపోయిన ట్లు వివరించారు. సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పారదర్శకంగా న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసీపీ నేతలు

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ సురేష్

ఇంకొల్లు, నవంబరు 11,(ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సురేష సూచించారు. మండలంలోని పూసపాడు అడ్డరోడ్డులో రహదారి భద్రత నియమాలపై వాహనదారులకు మంగళవారం అవగాహన కలిగించారు. అతివేగంతో వాహనాల నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణహాని జరగకుండా కాపాడుకో వచ్చునన్నారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారే మృత్యువాత పడుతున్నార న్నారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి స్వీయరక్షణ పాటించాలన్నారు. ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదన్నారు.వాహనాలను నిర్ధిష్ట వేగంతో నడపాలన్నారు. కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు, ద్విచక్రవాహనదారులకు రోడ్డు బద్రతా నిబంధనలపై అవగాహన కలిగించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్టూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పెద అండర్ పాస్ సమీపంలో విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలపివేస్తున్నట్లు ఏఈ వీరాంజనేయులు తెలిపారు.

ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడుకు పాల్పడిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గురునాథ్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కోర్టు సెంటర్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ బాంబు పేలుడుల్లో పలువురు మంది మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగచరణ్, త్రినాథ్, సాయిఅఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు ఆర్వోప్లాంట్ వితరణ

చీమకుర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహ విద్యార్థినుల దాహార్తిని తీర్చటానికి లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి చేయుతనందించింది. ఈ సందర్భంగా దాదాపు రూ.50వేలు విలువ చేసే ఆర్వోప్లాం ట్‌ను మంగళవారం హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ సూచనతో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ చేతుల మీదుగా అందజేశారు.గోలి రా మలింగశర్మ జ్ఞాపకార్థం కంటి వైద్యశిబిరం ఏఅర్పటు చేశారు.

మట్టి, జలంతోనే.. మనుగడ

(5వ పేజీ తరువాయి)

వాయిదా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్‌అహ్మద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, జడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టీనా, జీడీసీసీ, డీసీఎంఎస్ చైర్మన్లు మక్కెన మల్లికార్జునరావు, వడ్రాణం హరిబాబు, కార్పొరేషన్ల చైర్మన్లు డేగల ప్రభాకర్, మన్నవ మోహనకృష్ణ, పిల్లి మాణిక్యరావు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, బీజేపీ, జనసేన జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, గాదె వెంకటేశ్వర్లు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్‌కుమార్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరి నితిన్‌కడే, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె.షణ్ముఖ కుమార్, జాయింట్ కమిషనర్ శివరాం, రాష్ట్ర పంచాయతీ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎస్పీ వకుల్‌జిందాల్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసానికి ప్రశంసలు

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజలకు సేవ చేసేందుకే ఆయన రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కొత్తగా రాజకీయాల్లో ప్రవేశించినప్పటికీ ప్రభుత్వ పథకాలపై ఆయన అవగాహన అభినందనీయమని కితాబిచ్చారు. హిందీలో ఆయన మాట్లాడుతుంటే హిందీ మాతృభాష కలిగిన వారికే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. నేను కూడా తెలుగు నేర్చుకొని ఈసారి వచ్చినప్పుడు అదే స్థాయిలో తెలుగులో ప్రసంగిస్తానని చెప్పారు. చెరువును సుందరంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, అధికారులను అభినందించారు. వాటర్‌షెడ్ మహోత్సవ్‌లో వాటర్‌షెడ్ జన్ భగీరథికప్ 2025 బహుమతులు అందజేశారు.

పరిశ్రమల ఏర్పాటు దిశగా అడుగులు

(5వ పేజీ తరువాయి)

కూడా నిర్మించనున్నారు. పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడంతో పాటు కొత్తగా పరిశ్రమల రంగంలోకి అడుగు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహాలను అందించనున్నది. ఇందుకోసం పరిశ్రమలశాఖ ఏర్పాట్లు చేస్తోంది. బ్యాంకుల రుణాలతో పాటు కొన్ని రకాల పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు రాయితీలు కల్పించనున్నాయి. కాగా జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో పారిశ్రామికవాడలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మంగళవారం కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా గోవాడ, నాయనిపల్లి, నిజాంపట్నంలో ఎంఎస్‌ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేశారు.

వ్యాపారులకు తోడ్పాటు : నిజాంపట్నంలో ఆర్డీవో రామలక్ష్మి

రేపల్లె: వ్యాపారులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. నిజాంపట్నంలో ఎంఎస్‌ఎంఈ పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆమె ప్రసంగించారు. పారిశ్రామికవాడ ఏర్పాటుకు నాలుగు ఎకరాలు కేటాయించగా, 181 మందికి అవకాశం ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ప్లాట్లు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా పీసీ చైర్మన్ పంతాని మురళీధరరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ ఓగిబోయిన వెంకట్‌యాదవ్, ఇన్‌చార్జి తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జీఎం వై.రామకృష్ణ, ఎంపీడీవో ఎం.నాగలక్ష్మి, టీడీపీ నాయకులు నర్రా సుబ్బయ్య, బొమ్మిడి రామకృష్ణ, తాతా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా అంజిరెడ్డి

● ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర కమిటీ

ఒంగోలు(విద్య), నవంబరు11(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా ఒంగోలు నగరంలోని త్రోవగుంట జడ్పీ హైస్కూల్లో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నరహరి అంజిరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యద ర్శులు ఎం.కృష్ణయ్య, వి.గిరిప్రసాదరెడ్డి మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇప్ప టివరకు అంజిరెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు. అధ్యక్షుడిగా పనిచేసిన పులి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ చేయటంతో ఆ స్థానంలో అం జిరెడ్డిని నియమించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సంఘం బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆయన వివరించారు.

చిత్రజ్యోతి

SINCE 1965

ధైర్యవంతుడి కథ



సందీప్‌కిషన్ కథానాయకుడిగా విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ బేనర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ఖరారు చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. 'సిగ్మా' అనేది చిత్ర టైటిల్. 'స్వతంత్ర, ధైర్యవంతమైన వ్యక్తిత్వం గల ఓ వ్యక్తి కథే ఇది. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. అద్భుతమైన టేకింగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని ఇస్తుంది' అని పేర్కొన్నారు. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయినట్లు తెలిపారు. వేసవిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రానికి ఎడిటర్: ప్రవీణ్ కేఎల్, సినిమాటోగ్రాఫర్: కృష్ణన్ వసంత్, సంగీతం: థమన్.ఎస్.

అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు



అనూ ఇమ్మాన్యుయేల్

'ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలో నా పాత్ర కన్నా కథే నన్ను ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈతరం అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించే మంచి చిత్రమిది. అందుకే హీరోయిన్ పాత్ర కాకపోయినా అంగీకరించాను. కొన్ని సన్నివేశాల్లో నా నటనకు అబ్బాయిలు క్లాప్స్ కొడుతుండడం సంతోషాన్నిస్తోంది' అని అనూ ఇమ్మాన్యుయేల్ అన్నారు. రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో నటించిన చిత్రమిది. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఇటీవలే విడుదలై చక్కటి ఆదరణతో కొనసాగుతోంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన అనూ ఇమ్మాన్యుయేల్ మీడియాతో మాట్లాడారు. ఒక మంచి సినిమాలో భాగమవ్వాలనే ఈ చిత్రంలో నటించాను. ఈ సినిమాను మంచి హిట్‌గా నిలిపిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇందులో దుర్గ అనే పాత్రలో నటించాను. నా వ్యక్తిత్వానికి పూర్తి భిన్నంగా ఉండే పాత్ర కావడంతో ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని కంగారు పడ్డాను. రాహుల్ నా పాత్రను ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దారు. ఇకపై నటనకు ఆస్కారమున్న కథానాయికల పాత్రలే చేయాలనుకుంటున్నాను' అని ఆమె చెప్పారు.



కుమారి పాత్ర దక్కడం నా అదృష్టం

'కాంత' చిత్రంలో కుమారి పాత్ర చేయడం నా అదృష్టం. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన చిత్రం. రెగ్యులర్ హీరోయిన్ తరహాలో కాకుండా ఇందులో నటనా ప్రాధాన్యమైన పాత్ర దక్కింది' అని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అన్నారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రమిది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్‌తో కలసి రానా నిర్మించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను భాగ్యశ్రీ బోర్సేమీడియాతో పంచుకున్నారు.

● కెరీర్ ఆరంభంలోనే నాకు కుమారి లాంటి మంచి పాత్ర దొరికినందుకు ఆనందంగా ఉంది.'కాంత' చిత్రంలో నటిగా నాకు సవాల్ విసిరే పాత్రను పోషించాను. 1960ల నాటి నేపథ్యం కావడంతో నా పాత్ర కోసం చాలా సన్నద్ధమవ్వాల్సి వచ్చింది. చాలా కష్టమనిపించింది. శ్రీదేవి, సావిత్రి నటించిన పాత సినిమాలు చూశాను. వారి నటన స్ఫూర్తిగా కుమారి పాత్రను నాదైన శైలిలో ఆవిష్కరించేందుకు ప్రయత్నించాను.

● నేను ఇండస్ట్రీలోకి వచ్చాక తొలిసారి విన్న కథ ఇదే. అయితే చిత్రీకరణలో జాప్యం వల్ల నేను నటించిన ఇతర చిత్రాలు ముందు విడుదలయ్యాయి. దుల్కర్ సల్మాన్, రానాతో నటించడం మరింత ఆనందాన్నిచ్చింది. దర్శకుడు సెల్వ నా పాత్రను తీర్చిదిద్దిన విధానం అద్భుతం.

మా నాన్న బతికే ఉన్నాడు..

-ఈషా డియోల్



బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మరణించారంటూ మంగళవారం వార్తలొచ్చాయి. వీటిని ఆయన కుమార్తె ఈషా డియోల్ ఖండించారు. ఆ వార్తలు అవాస్తవం అని తెలిపారు. తమ కుటుంబం చెప్పేవరకూ ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. ధర్మేంద్రకు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగానే ఉందన్నారు. ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టారు. 'మా నాన్న క్షేమంగానే ఉన్నారు. మేము ప్రస్తుతం ప్రైవసీని కోరుకుంటున్నాం. ఆయన కోలుకోవాలని కోరుకున్నవారందరికీ కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.ఈ ఫేక్ వార్తలపై ధర్మేంద్ర సతీమణి హేమమాలిని స్పందించారు. 'చికిత్స పొందుతూ కోలుకుంటున్న వ్యక్తి గురించి ఇలాంటి వార్తలు రాయడం క్షమించరానిది. బాధ్యత గల మీడియా ఛానళ్లు ఇలాంటి తప్పుడు వార్తలని ఎలా ప్రచారం చేస్తాయి. ఇది అత్యంత అవమానకరమైన, నిర్లక్ష్యమైన చర్య' అని అసహనం వ్యక్తం చేశారు.

భారీ యాక్షన్ డ్రాప్‌లో



కొత్త తరహా కథాంశంతో తెరకెక్కిన క్రైమ్ థ్రిల్లర్ 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో పులిజాల సురేశ్ నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నేటి సమాజంలో చర్చనీయాంశంగా మారిన కొన్ని అంశాల ఆధారంగా రాసుకున్న కథతో ఈ చిత్రాన్ని భారీ యాక్షన్ డ్రాప్‌లో తెరకెక్కించాం' అని చెప్పారు. 'చిత్ర నిర్మాణంలో రాజీ పడకుండా భారీ వ్యయంతో నిర్మించాం' అని నిర్మాత చెప్పారు.

నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్



రోడ్ ట్రిప్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం గోపీ గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకత్వం వహించారు. సాయికుమార్, సీతారామరాజు, రమణారెడ్డి నిర్మించారు. అజిత్ మోహన్, రాజు శివరాత్రి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. మంగళవారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ'గతంలో మేము తెరకెక్కించిన లఘు చిత్రాలకు మంచి పేరు వచ్చింది. యువతకు చక్కని సందేశంతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం చేశాం. హాలీవుడ్ తరహా మేకింగ్‌తో ఎంతో కష్టపడి తెరకెక్కించాం' అని చెప్పారు.'కథలో ఊహించని మలుపులు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి, కొన్నాళ్లపాటు ప్రేక్షకులను వెంటాడే సినిమా ఇది. అన్ని విభాగాలు ఎంతో శ్రమకోర్చి పనిచేసి మంచి అవుట్‌పుట్‌ను రాబట్టాయి' అని నిర్మాతలు చెప్పారు.

ఆస్పత్రిలో చేరిన బాలీవుడ్ విలన్



బాలీవుడ్ సీనియర్ నటుడు, విలన్ పాత్రల పోషణలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకున్న ప్రేమ్ చోప్రా(92) అనారోగ్య కారణాలతో సోమవారం ముంబైలోని లీలావతి ఆస్పత్రిలో చేరారు. వైరల్ ఇన్‌ఫెక్షన్, వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల ప్రేమ్‌చోప్రా అస్వస్థతకు గురయ్యారనీ, త్వరలోనే ఆయన కోలుకుంటారనీ చికిత్స చేస్తున్న డాక్టర్లు చెప్పారు. 1960-70ల దశకంలో విలన్‌గా ఓ వెలుగు వెలిగారు ప్రేమ్‌చోప్రా. ఆరు పదుల తన నట జీవితంలో ఆయన 380 చిత్రాల్లో నటించారు. సంభాషణలు పలికే తీరు, ఎక్స్‌ప్రెషన్స్‌తో నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్న ప్రేమ్‌చోప్రా బాలీవుడ్‌లోని ప్రముఖ విలన్లలో ఒకరిగా వెలిగారు. 'ఓ కౌన్ థీ'(1954), 'ఉపాకర్(1967), దో రాస్తే (1969), 'కటీ పతంగ్'(1970), బాబీ (1973), దో అంజానే (1976), త్రిశూల్ (1978), దోస్తానా (1980) తదితర చిత్రాల్లో ప్రేమ్‌చోప్రా అభినయం ఇప్పటికీ గుర్తుంటుంది.

నాలుగు తరాల కథ ఇది

- అక్కినేని నాగార్జున



'నాకు పూర్వ జన్మల నేపథ్యంలో తీసిన సినిమాలు చాలా ఇష్టం. అదే సబ్జెక్టుతో వచ్చిన నాన్నగారి 'మూగ మనసులు', నేను నటించిన 'జానకి రాముడు' సూపర్ హిట్ అయ్యాయి. 'గత వైభవం' కూడా నాలుగు తరాల కథ. ఈ సినిమా తీయడానికి ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయి. సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలి' అని హీరో నాగార్జున ఆకాంక్షించారు. ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రధారులుగా సింపుల్ సుని దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'గత వైభవం'. సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బేనర్లపై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతున్న సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో దుష్యంత్ మాట్లాడుతూ 'నాలుగు జన్మలకు సంబంధించిన చిత్రమిది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది' అని తెలిపారు. చిత్రదర్శకుడు సింపుల్ సుని మాట్లాడుతూ 'ఇదొక డిఫరెంట్ జానర్ సినిమా. అన్ని వ్యాపారాంశాలు ఉన్న ప్రయోగాత్మక చిత్రం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం మాకుంది' అని అన్నారు.

సంతాన ప్రాప్తిరస్తు విజయం ఖాయం



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా సంజీవ్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బేనర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించింది. దర్శకులు బాబీ, సందీప్ రాజ్, శైలేశ్ కొలను, బీవీఎస్ రవి, నిర్మాత లగడపాటి శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు' ట్రైలర్ బాగుంది. ఇలాంటి సున్నిత కథాంశాన్ని అందరికీ నచ్చేలా చేప్పే ప్రయత్నం చేశారు. తప్పకుండా సినిమా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ 'నా తొలి సినిమాకు హీరోయిన్ చాందినీ. ఆమె ఒక సినిమా చేస్తుందంటే అందులో కంటెంట్ ఉంటుందనే పేరు తెచ్చుకున్నారు' అని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ 'ఒక సున్నిత కథాంశంతో వినోదాన్ని కలిపి తీసిన చిత్రమిది. గతంలో ఇలాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. ఈ మూవీ కూడా పెద్ద హిట్ అవుతుంది' అని పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ 'సంతాన సమస్యలు ఉన్న వారు చికిత్స తీసుకోవచ్చు. కానీ అన్నీ బాగుండి లైఫ్ స్టయిల్ వల్ల సంతాన లేమితో బాధపడేవారి గురించి ఈ సినిమాలో చర్చించాం. మంచి ప్రేమ కథ, వినోదంతో పాటు గొప్ప సందేశమూ ఉంటుంది' అని వివరించారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. విడుదలకు ముందు చిన్న చిత్రం గురించి చెప్పేందుకు ఏమీ ఉండదు, రిలీజ్ అయ్యాక అది సాధించే విజయాలకు అడ్డు ఉండదు' అని అన్నారు.

ముక్కోణపు ప్రేమకథ



గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకుడు. నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో హీరోయిన్లుగా నటించారు. సౌమ్యా చాందిని నిర్మించారు. ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో అనిల్ కుమార్ మాట్లాడుతూ 'గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. మాస్ అంశాలతో పాటు కట్టిపడేసే భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి' అని అన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది అని సౌమ్యా చాందిని తెలిపారు. తెలుగులో అరుదైన, అద్భుతమైన సినిమాగా 'రోలుగుంట సూరి' మిగిలిపోవడం ఖాయం అని నాగార్జున పల్లా చెప్పారు.

అవీ..ఇవీ..

అర్హత ఉన్న అందరికీ స్త్రీనిధి రుణాలు

● స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్



వీవోఏలకు సూచినలిస్తున్న స్త్రీనిధి మేనేజర్ నాగశంకర్

పంగులూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అర్హులైన అందరికీ స్త్రీనిధి రుణాలు అందజేయాలని స్త్రీనిధి జిల్లా మేనేజర్ నాగశంకర్ అన్నారు. మండల కేంద్రమైన పంగులూరులోని వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి రుణాల మంజూరుపై గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, వీవోఏల సమావేశం మంగళవారం ఏపీఎం కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో స్త్రీనిధి రుణాల కోసం పలు డ్వాక్రా సంఘాల మహిళలు దరఖాస్తు చేసుకున్నారని, డాక్యుమెంట్లు పరిశీలించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ స్త్రీనిధి రుణం మంజూరు చేయాలన్నారు. రుణాలు పొందిన వారు ఎంచుకున్న వ్యాపారాలను సక్రమంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు. స్త్రీనిధి రుణంపొందిన మహిళలు వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలన్నారు. రుణ కంతులు సకాలంలో తిరిగి చెల్లించాలని నాగశంకర్ కోరారు. కార్యక్రమంలో సీసీ చంద్ర, ఐక్యసంఘాల ప్రతినిధులు, వీవోఏలు పాల్గొన్నారు.

ఇద్దరు హిజ్రాలపై కేసు నమోదు

మార్టూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని జొన్నతాళి కూడలి వద్ద సర్వీస్ రోడ్డులో వాహనదారులను అసౌకర్యానికి గునిచేస్తూ డబ్బువసూలు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న నవిత, అనిత అనే ఇద్దరు హిజ్రాలపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఏఎస్‌ఐ బాషా తెలిపారు. వారు జొన్నతాళి రోడ్డువద్ద సర్వీస్‌రోడ్డులో బిక్షాటన చేస్తూ వాహనదారులను ఇబ్బంది పెడుతున్నట్లు తమదృష్టికి ఫిర్యాదులు రాగా, వారిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనం దగ్ధం

● వేటపాలెం పోలీసులను ఆశ్రయించిన అస్సాం వాసి

వేటపాలెం(చీరాల), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఇంటి ముందు ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు బూడిద చేశారు. ఈ ఘటన వేటపాలెం మండలం జబ్బార్ కాలనీలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. అస్సాంకు చెందిన అలీమ్ ఉద్దీన్ కొంతకాలంగా గ్రామంలో నివాసం ఉంటూ ఓ రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. అయితే మంగళవారం ఉదయం చూసేసరికి వాహనం దగ్ధమై ఉండడంతో వేటపాలెం పోలీసులను ఆశ్రయించాడు. ఒకరిపై అనుమానం కూడా వ్యక్తం చేశాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీ కొన్న స్కూల్ బస్సు

● తప్పిన ప్రమాదం ● బస్సులో 20 మంది చిన్నారులు

బుర్లవారిపాలెం (చీరాల), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కారును వెనుక నుండి స్కూల్ బస్సు ఢీకొన్న ఘటన మంగళవారం సాయంత్రం 216 జాతీయ రహదారిలో బుర్లవారిపాలెం వద్ద చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. బాపట్ల వైపు నుంచి ఒంగోలు వైపు ఓ కారు ప్రయాణిస్తోంది. అదే సమయంలో ఆ కారు వెనుక బాపట్ల వైపు నుంచి సుమారు 20 మంది చిన్నారులతో స్కూల్ బస్సు వస్తోంది. ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు వెనుక నుంచి కారును ఢీకొనగా అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కారులో ఉన్న ఇరువురు స్వల్పంగా గాయపడ్డారు. అయితే వెంటనే రెండు వాహనాలు అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది.

ప్రమాదవశాత్తు భవననిర్మాణ కార్మికుడి మృతి

ఇంకొల్లు, నవంబరు 11, (ఆంధ్రజ్యోతి) : గృహనిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి కూలీ మృతి చెందిన ఘటన మండలంలోని ఇడుపులపాడులో మంగళవారం చోటుచేసుకొంది. ఇంకొల్లుకు చెందిన గుంజి సూర్యనారాయణ(40) ఇడుపులపాడులో ఓ గృహనిర్మాణ శ్లాబు సెంట్రింగ్ పనులు చేస్తూ, ప్రమాదవశాత్తు కిందపడడంతో తలకు బలమైన గాయాలైయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుని భార్య సుమంజలి ఫిర్యాదు మేరకు ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు. సూర్యనారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

నేడు నల్లమడ రైతుసంఘం సమావేశం

పర్చూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించే విషయంపై నేడు పర్చూరులో నల్లమడ రైతుసంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు నల్లమడ రైతుసంఘం ప్రతినిధులు కొల్లా రాజమోహన్‌రావు, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, దానికి సంబంధించి గజిట్ నోటిఫికేషన్ కూడా ఇచ్చారన్నారు. కానీ కాలువను పర్చూరు ప్రాంతానికి పొడిగించేందుకు నోటిఫికేషన్ ఇవ్వకపోవటంతోపాటు, నిధులను కూడా కేటాయించలేదన్నారు. ఇలా జరిగితే పర్చూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీన్ని అధిగమించి కాలువను పర్చూరు వరకు పొడిగించుకునేందుకు రైతులు, ప్రజలు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు తలపెట్టనున్న సమావేశానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పర్చూరును తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా ప్రకటించండి

- నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకోవాలి
- వరదకు శాశ్వత పరిష్కారానికి వినతి
- హైవే నిర్మాణంలో లోపాలు సరిదిద్దాలి
- కేంద్ర బృందానికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ



కేంద్ర బృందానికి ఎమ్మెల్యే సాంబశివరావు రాసిన లేఖను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు

పర్చూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ ప్రభావంతో పర్చూరు నియోజకవర్గం తీవ్రమైన వరద విపత్తును ఎదుర్కొందని, వ్యవసాయం, వాగులు, కాలువలు, రహదారులు సహా అన్నీ రంగాలు భారీగా నష్టాన్ని చవిచూశాయని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరును తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా ప్రకటించి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలన్నారు. కోట్లాది రూపాయల నష్టాన్ని పూడ్చేందుకు భారీగా సాయం అందించాలన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాసిన లేఖను కేంద్ర ప్రభుత్వ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పి.పొసుమి బసు, మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్‌లతోపాటు, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌లకు లేఖను పర్చూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి వెంకట్రావు, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు, నాయకుల సారథ్యంలో అందజేశారు.

వేలాది ఎకరాల్లో పంటల నష్టం

తుఫాను ప్రభావంతో వేలాది ఎకరాల్లో వరి, ప్రత్తి, మినుముల, మిర్చి వంటి ప్రధాన పంటలు తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇప్పటికే రైతుల వద్ద ఉన్న నల్లబర్లి కొనుగోలు చేయలేదని తక్షణమే కొనుగోలు చేయాలని కోరారు. వర్షాలకు రైతులు సర్వస్వం కోల్పోయారని, దీని నుంచి బయట పడాలంటే వందశాతం నష్టపరిహారం అందించాలన్నారు.

కల్వర్టులు లేకపోవడంతో మునిగిన గ్రామాలు

ఇటీవల నిర్మించిన పిడుగురాళ్ల- వాడరేవు జాతీయ రహదారి (167ఏ) నిర్మాణంలో సరైన ప్రమాణాలను పాటించకపోవటం, డ్రెయిన్లు ఏర్పాటు చేయక పోవడంతో నీరు నిలిచి పర్చూరు, కారంచేడు పరిధి లోని పలు గ్రామాలు, వరద నీటిలో మునిగిపోయాయన్నారు. దీంతో పంట భూములతోపాటు, ప్రజలకు కూడా తీవ్రనష్టం వాటిల్లిందన్నారు.

కొమ్మమూరుపై వందకు పైగా గండ్లు..

తుఫాన్ సమయంలో కృష్ణా వెస్ట్రన్ డెల్టా (కొమ్మమూరు) కాలువ ఒత్తిడిని తట్టుకోలేక వందకు పైగా గండ్లు పడ్డాయన్నారు. కొమ్మమూరు కాలువ పునరుద్దరణకు ప్రత్యేక ఆధునికీకరణ ప్యాకేజ్ ఇవ్వాలని ఏమ్మెల్యే కేంద్రబృందానికి విజ్ఞప్తి చేశారు. పోతుకట్ల సమీపంలో సాకి వాగు, అలాగే కారంచేడు వద్ద అండర్ టన్నెల్లు, బ్రిటీష్ కాలం నాటి నిర్మాణాలను ఆధునీకరించాలని కోరారు.

సముద్రాన్ని తలపించిన పంటభూములు

వైసీపీ ఐదేళ్ల పాలనలో వాగులు, కాలువలు, అస్తవ్యస్తంగా మారాయని, కనీసం మరమ్మతులకు కూడా నోచుకోక పోవడంతో ఇంలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రధానంగా సాకివాగు, పర్చూరు వాగు, నక్కల వాగు, కప్పల వాగు, తొండి వాగు, ఆలేరు వాగు, అప్పేనరు, రొంపేరు వంటి కీలక వాగుల్లో పూడికలు, పిచ్చిమొక్కలతో నిండిపోయి ఉన్నాయన్నారు. నీరు ప్రవహించేందుకు అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. పలు చోట్ల కట్టలు తెగిపోవటం, గండ్లు పడటంతో పంటలు పూర్తిగా నీటమునిగి దెబ్బతిన్నాయన్నారు. ఈ వాగుల్లో పూడిక తీసి కట్టలను సరిచేయాలని వారి నివేదికలో ప్రస్తావించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎస్ఆర్ఆర్ విద్యార్థులు



నక్కా భరత్‌కుమార్, ఇందూరి ప్రవీణ్‌రెడ్డి, .చెన్నూరి బాజీబాబు

పంగులూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పంగులూరు ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ పొందుతున్న ముగ్గురు ఖోఖో క్రీడాకారులు ఎస్‌జీఎఫ్. జాతీయస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ నెల 8, 9, 10 తేదీలలో విజయనగరంలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలుర ఖోఖో పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టు విజయానికి కృషిచేసిన నక్కా భరత్‌కుమార్, ఇందూరి ప్రవీణ్‌రెడ్డి, చెన్నూరి బాజీబాబులకు రాష్ట్ర జట్టులో స్థానం లభించింది. విజయనగరానికి చెందిన నక్కా భరత్‌కుమార్, పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన ఇందూరి ప్రవీణ్‌రెడ్డి. పంగులూరుకు చెందిన చెన్నూరి బాజీబాబులు పాఠశాల స్థాయి నుంచి పంగులూరులో విద్యనభ్యశిస్తూ స్థానిక ఖోఖో అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. ఈ ముగ్గురు విద్యార్థులు పంగులూరు ఎంఎస్ఆర్ అండ్ బీఎస్ఎం జూనియర్ కళాశాలలో సీని యర్ ఇంటర్ చదువుతున్నారు.

పాఠశాల స్థాయి నుంచే శిక్షణ

నక్కా భరత్ కుమార్, ఇందూరి ప్రవీణ రెడ్డి, చెన్నూరి బాజీ బాబులు పాఠశాల స్థాయి నుంచి పంగులూరులో విద్యనభ్యశిస్తూ స్థానిక ఖోఖో అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. ఈ ముగ్గురు విద్యార్థులు ఇప్పటి వరకు చిత్తూరు, కాకినాడలలో జరిగిన జూనియర్, అండర్-14 రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగిన అండర్- 17 జాతీయస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ చాటారు. ఈ నెల 8, 9, 10 తేదీలలో విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలుర ఖోఖో పోటీలలో సత్తా చాటారు. వీరితో పాటు వారికి శిక్షణ ఇచ్చిన సీతారామిరెడ్డిలను ఏపీ ఖోఖో అసోషియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య, ఆర్ఐ ఆంజనేయులు, ఎస్‌జీఎఫ్. జిల్లా కార్యదర్శి చింపారెడ్డిలు అబినందించారు.

తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

● సెంట్రల్ టీంకు నష్టాల వివరాలు అందజేసిన ఎమ్మెల్యే



పొసుమిబసుకు నష్టాల వివరాలను అందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే కొండయ్య కోరారు. నష్టాల పరిశీలనకు మంగళవారం చీరాల ఐటీసీ గెస్ట్‌హౌస్‌కు విచ్చేసిన కేంద్ర మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ పొసుమిబసు, కలెక్టర్ వినోద్‌కుమార్‌లను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. దెబ్బతిన్న వరి, వేరుశనగ పంటల వివరాలను వారికి అందజేశారు. నియోజకవర్గంలో కడుపేద రైతులు ఉన్నట్లు వివరించారు. అలాగే వారితో కలిసి గెస్ట్‌హౌస్‌లో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. వారి వెంట పలువురు సెంట్రల్ టీం సభ్యులు, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు ఉన్నారు.

సేంద్రియ సాగుతో భూసారం పెంపు

మార్టూరు ఏడీఏ సుదర్శనరాజు



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ సుదర్శనరాజు

పంగులూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులు పంటసాగులో సేంద్రియ పద్ధతులు పాటించడం ద్వారా భూసారం పెంపొందించుకోవచ్చని మార్టూరు ఏడీఏ సుదర్శనరాజు సూచించారు. మంగళవారం మండలంలోని కొండమంజులూరు, కోటపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో ఏడీఏ సుదర్శనరాజు ఏవో సుబ్బారెడ్డి, స్థానిక రైతులతో కలసి వరి పొలాలను పరిశీలించారు. అనంతరం జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. తద్వారా ఎరువులపై ఖర్చు తగ్గించుకోవడంతో పాటు చీడపీడల ఉధృతి తగ్గించుకోవచ్చన్నారు. వరినారు నాటే ముందు ఆకు చివరలు తుంచడం ద్వారా తొలిదశలో పైరుకు ఆశించే పురుగుల ఉధృతి తగ్గించవచ్చని సూచించారు. చదరపు మీటరుకు 44 కుదురులు ఉండే విధంగా చేయడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పంటసాగు చేసే భూయజమాని, కౌలురైతులు పంటనమోదు చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏవో సుబ్బారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బత్తుల వెంకట్రావు, టీడీపీఆ నేత చింతల సహదేవుడు, గడ్డం నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు పవిత్ర, రోజి, రైతులు పాల్గొన్నారు.

గ్రానైట్ ముడిరాయి బరువును పరిశీలించిన అధికారులు



ముడిరాయిని కాటా వేయిస్తున్న మైనింగ్ విజిలెన్స్ అధికారులు

బల్లికురవ, నవంబరు11(ఆంధ్రజ్యోతి): గ్రానైట్ క్వారీల నుంచి ముడిరాయి ఎగుమతులను మంగళవారం మైనింగ్ విజిలెన్స్ ఏడీ రామచంద్ర పరిశీలించారు. క్వారీల నుంచి అనుమతితో ముడిరాయి ఎంత టన్నేజ్‌తో పోతోంది.. దాని ద్వారా కటింగ్ మిషన్ల ద్వారా ఎన్ని అడుగులు ఉత్పత్తి వస్తోంది అన్న వివరాలను సేకరించి తనిఖీలు చేశారు. ప్రభుత్వం మైనింగ్ రాయల్టీలపై ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయగా అందులో భాగంగా ముడిరాయి వివరాల సేకరణకు బల్లికురవ మండలం వేమవరం నాలుగు రోడ్ల జంక్షన్‌లో ముడిరాయి లారీని అధికారులు కాటా వేయించారు. కార్యక్రమంలో ఏజీ సురేష్‌రెడ్డి, ఆర్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ సమస్యతో నిలిచిన లోడింగ్‌లు

మైనింగ్ సీనరేజ్ వసూళ్లను చేస్తున్న ఏఎంఆర్ ప్రైవేట్ కంపెనీకి చెందిన సర్వర్ మంగళవారం ఉదయం నుంచి పని చేయలేదు. దీంతో ముడిరాయి రవాణా నిలిచిపోయింది. చెక్‌పోస్టులలో ఉన్న సిబ్బంది లారీలను ముందుకు వెళ్లనీయకపోవడంతో పలు ఫ్యాక్టరీల యజమానులు క్వారీలలోనే లారీలకు ఎత్తిన రాళ్లను మరలా అక్కడే ఆన్‌లోడ్ చేశారు. సర్వర్ సమస్యతో రాళ్లు లేక పలు ఫ్యాక్టరీలలో పనులు మందగించాయి.

ఘనంగా యూనియన్ బ్యాంకు ఆవిర్భావదినోత్సవం



కేక్‌ను కట్ చేస్తున్న ఖాతాదారులు

బల్లికురవ, నవంబరు11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబడిపూడి గ్రామంలోని యూనియన్ బ్యాంకు 107వ ఆవిర్భావదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్యాంకులో ఖాతాదారులు సిబ్బంది కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ గుమ్మడి ప్రవీణ్‌రాజ్ మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా మెరుగైన సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు సకాలంలో రుణాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ నాగుల్‌మీరా, పశువైద్యాధికారిణి పావనీకుమారి, ఖాతాదారులు బొట్టగుంట వేణుబాబు, దద్దాల అంజయ్య, కట్టా రామకృష్ణ, ఈర్తినేని పెద్దన్న, సుబ్బారావు, దూళిపాళ్ల ఆదిశేషయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కుంకలమర్రులో చోరీ

● రూ.30 సవర్ల బంగారం, రూ.25వేల నగదు అపహరణ

● ఆధారాలను సేకరించిన క్లూస్ టీం

కుంకలమర్రు(పర్చూరు), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో చోరీ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అర్వపల్లి కోటేశ్వరరావు ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడి 30 సవర్ల బంగారు అభరణాలు, 25 వేల నగదును అపహరించినట్లు బాధితులు తెలిపారు. చోరీ విషయం తెలుసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, కారంచేడు ఎస్సై ఖాదర్ బాషా తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొన్నారు. చోరీ జరిగిన నివాసాన్ని పరిశీలించారు. బాదితులు కుటుంబ సభ్యులతో కలసి ద్వారకా తిరుముల దైవదర్శనానికి వెళ్లిన క్రమంలో చోరీ జరిగింది. సోమవారం తెల్లవారు జామున బాదితులు ఇంటికి వచ్చి చూసేసరికి వెనుక తలుపు పగులకొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. స్థానికుల సహకారంతో పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిసెంబర్ 13న జాతీయ లోక్‌అదాలత్

అద్దంకి, నవంబరు11 (ఆంధ్రజ్యోతి): కోర్టు భవనాల సముదాయంలో డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నాగవెంకటలక్ష్మి కోరారు. లోక్‌అదాలత్‌లో రాజీ చేయదగిన అన్ని క్రిమినల్, సివిల్ కేసులు, ప్రీ లిటికేషన్ కేసులు పరిష్కరించు కోవచ్చన్నారు.

వరికి నీరందడం లేదని రైతుల ఫిర్యాదు

● తక్షణమే స్పందించిన మంత్రి ● చిల్లచెట్లను తొలగించాలని టీడీపీ నేతలకు ఆదేశం



రాత్రివేళలోనూ కాలవను శుభ్రం చేయిస్తున్న టీడీపీ నేతలు

బల్లికురవ, నవంబరు11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నుపల్లి మేజర్ కాలువలో చిల్లచెట్లు దట్టంగా అల్లుకొని పంటలకు సకాలంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఈ విషయాన్ని రైతులు మంగళవారం ఉదయం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పోటోలను పంపి ఫోనులో పిర్యాదు చేశారు. రైతులు సమస్యను తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించారు. హఠాటాహటిన ఎక్స్‌కవేటర్‌తో మేజర్ కాలువను అభివృద్ధి చేసి వెంటనే సాగు నీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిధులు లేవని సాకులు చెప్పకుండా వెంటనే పనులు ప్రారంభం కావాలని పేర్కోన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం గంటల వ్యవధిలోనే యంత్రాన్ని తీసుకువచ్చి రాత్రి పూట కూడా చెన్నుపల్లి మేజర్ కాలువ అభివృద్ధి పనులను టీడీపీ నేతలు దగ్గర ఉండి చేయిస్తున్నారు. ఈ మేజర్ కాలువ కింద ముక్తేశ్వరం, సూరేపల్లి, రామాంజనేయపురం, చెన్నుపల్లి గ్రామాలలోని 3 వేల ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. మేజర్‌లో చిల్లచెట్ల వలన ఏబీసీ నుంచి సాగునీరు ముందుకు కదలడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ మేజర్‌ను ఒకసారి అభివృద్ధి కూడా చేశారు. వర్షాల వలన మరోసారి చెట్లు పెరగటంతో మేజర్ మూసుకు పోయిందని రైతులు తెలిపారు. దీంతో సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు మేజర్ కాలువల్లో ఉన్న చిల్ల చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను కోరుతున్నారు.



నీరు లేక బీటలు వారిన వరి పొలం

శింగరకొండలో హైదరాబాద్ రేరా అడిషనల్ కమిషనర్ ప్రత్యేక పూజలు



తిరుపతయ్య దంపతులను సత్కరిస్తున్న చైర్మన్ మురళీసుధాకరరావు

అద్దంకి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో హైదరాబాద్ రేరా అడిషనల్ కమిషనర్ నాదెండ్ల తిరుపతయ్య, సునీత దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతయ్య, సునీత దంపతులను పూజారులు ఆశీర్వదించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ చుండూరి మురళీసుధాకరావు సత్కరించి స్వామి వారి ఫోటో అందజేశారు. బొడ్డపాటి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

అబుల్‌కలాం జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

అద్దంకి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాంఅజాద్ జయంతిని మంగళవారం స్థానిక పోతురాజుగండిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా టీడీపీ మైనార్టీ సెల్ నేతలు అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ నేతలు జబ్బార్, కరిముల్లా, మహబు, మాలిక్, రసూల్, వలి, అహ్మద్, ఖాశిం, సలీం, బాషా, సుభాని తదితరులు పాల్గొన్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
బుధవారం 12 నవంబరు 2025

ఆసుపత్రి నుంచి బయలుదేరాం..

సిరిగార్డెన్స్‌లో విషాదం

- కుమార్తెకు తండ్రి ఫోన్
- 10 నిమిషాల్లోనే మరణవార్త
- మరో కుటుంబంలో భర్తను కోల్పోయిన భార్య



నెల్లూరురూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : 'అమ్మా.. గౌసియా.. ఆసుపత్రిలో పని పూర్తయింది. ఇక ఇంటికి బయల్దేరుతున్నాం'.. అని తండ్రి షేక్ ఖాజా నాజీం మొహిద్దీన్, అన్న షేక్ ముజహిద్ అలీ ఫోన్‌లో చెప్పారు. బైక్ పై వారిద్దరూ నారాయణ ఆసుపత్రి నుంచి బయల్దేరారు. హైవేపై ఎన్టీఆర్‌నగర్ ఆర్పీ వద్ద మొక్కజొన్న కంకులు అమ్మే బండి వద్దకు వచ్చే సరికి మృతువులా వచ్చి మినీ కంటైనర్ ఢీకొంది. ఈ దుర్ఘటనలో తండ్రీకొడుకులు మృతి చెందారు.

● నెల్లూరు వెళ్తున్నా...

భార్యకు నెల్లూరు వరకు వెళ్తున్నానని చెప్పిన రియల్టర్ సురేష్ అదే కంటైనర్ ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. వీరంతా నెల్లూరురూరల్లోని పెద్ద చెరుకూరు వద్దనున్న సిరిగార్డెన్ వాసులు. దీంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ రెండు కుటుంబాల్లోనూ తీవ్ర వేదనకు మిగిల్చాయి.

● షేక్ ముజహిద్ అలీ 1వ డివిజన్ ద్వారకానగర్ సచివాలయంలో శానిటేషన్ సెక్రటరీగా పనిచేస్తున్నాడు. ఏడాది క్రితం కావలి నుంచి బదిలీపై వచ్చాడు. తండ్రి షేక్‌ఖాజా నాజీం మొహిద్దీన్, చెల్లెలు గౌసియా కలిసి సిరిగార్డెన్స్‌లో ఉంటున్నారు. మంగళవారం తండ్రికి ఆరోగ్య పరీక్షలు చేయించాల్సి ఉండటంతో స్కూటీపై ఎక్కించుకుని నారాయణ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కాగా షేక్ ముజహిద్ అలికి పెళ్లి నిశ్చయమైంది. తేదీ ఖరారుకు వచ్చే ఆదివారం ముహూర్తం పెట్టుకున్నారు. ఇంతలో ఈ దుర్ఘటన ఆ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది. కాగా సోమవారం సాయంత్రం ముచ్చటపడి స్కూటర్ కొనుక్కున్నాడు. దాన్ని నడపకుండానే తనువు చాలించాడంటూ చుట్టుపక్కల వారు పేర్కొన్నారు.





ప్రమాదంలో మృతి చెందిన తండ్రీకొడుకు షేక్ ఖాజా నాజీం మొహిద్దీన్, షేక్ ముజాహీద్ ఆలీ — రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేష్ మృతదేహం




మృత్యు శకటం — జాతీయ రహదారిపై బైకులను, చిరు వ్యాపారులను ఢీకొన్న తర్వాత చెట్టును ఢీకొట్టి నిలిచిపోయిన మినీ లారీ

ప్రమాదం జరిగిన చోట చెల్లాచెదురుగా ద్విచక్ర వాహనాలు, కూలి చెట్టు

ఘోరం

నెల్లూరులో రక్తమోడిన హైవే

- బైకును తప్పించే క్రమంలో రోడ్డు ప్రమాదం
- మూడు బైక్‌లను ఢీకొన్న మినీ కంటైనర్
- ఆపై చిరు వ్యాపారులపైకి దూసుకెళ్లిన వాహనం
- ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు
- మృతుల్లో తండ్రీకొడుకులు, ఓ రియల్టర్
- క్షతగాత్రుల్లో లైన్‌మన్ పరిస్థితి విషమం

నెల్లూరు(క్రైం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగరంలోని ఎస్వీజీఎస్ కళాశాల మైదానం సమీపాన జాతీయ రహదారిపై రాయప్పపాలెంకు చెందిన మంజుల తోపుడు బండిపై మొక్కజొన్న కంకులు అమ్ముతూ జీవిస్తోంది.. చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో నివాసం ఉంటున్న మాలకొండయ్య టాటాఏస్ వాహనంలో కొబ్బరి బోండాలు అమ్ముతూ ఉన్నాడు... ఎవరి పనుల్లో వారుండగా మంగళవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా సూళూరుపేటలో చేపలు అన్‌లోడ్ చేసి నెల్లూరుకు వస్తున్న మినీకంటైనర్ అక్కడికి వచ్చేసరికి, కోటి అనే యువకుడు బైక్‌పై వేగంగా వచ్చి కావలి వైపు యూటర్న్ తీసుకున్నాడు. అతి వేగంగా వస్తున్న మినీకంటైనర్ డ్రైవర్ ఆబైక్ తోపాటు ముందు వెళుతున్న మరో బైక్‌ను ఢీకొన్నాడు. అంతటితో ఆగక మొక్కజొన్న కంకులు కాలుస్తున్న తోపుడు బండిని తోసుకుంటూ వెళ్లి ముందున్న చెట్టును ఢీకొంది. ఆ చెట్టు కొమ్మ విరిగి అక్కడే నిలిపి ఉన్న టాటాఏస్ వాహనంపై పడింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోయింది.

● మృతులంతా సిరిగార్డెన్ వాసులే..

ఈ ప్రమాదంలో నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం సిరిగార్డన్‌కు చెందిన తండ్రీకొడుకులు రిటైర్డ్ పీఈటీ షేక్ ఖాజా నాజీం మొహిద్దీన్(70), సచివాలయ ఉద్యోగి షేక్ ముజాహీద్ ఆలీ(35), రియల్టర్ ఏ. సురేష్(35) మృతిచెందారు. రోడ్డుపక్కన మొక్కజొన్న కంకులు అమ్ముకుంటున్న మంజుల, టెంకాయలు విక్రయిస్తున్న మాలకొండయ్య, ఇందుకూరుపేట మండలం కొత్తూరుకు చెందిన లైన్‌మన్ ఈ అనీల్ గాయపడి మెడికవర్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మోటారు సైక్లిస్టు కోటి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. లైన్‌మన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా సంఘటన స్థలాన్ని ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మున్సిపల్ మంత్రి నారాయణ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి బాధితులను పరామర్శించారు.





ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నవారు



ఘటనా స్థలంలో ఎస్పీ అజిత

● ట్రాఫిక్ అంతరాయం

హైవేపై ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ సీఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి, చిన్నబజారు, నవాబుపేట, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్లు చిట్టెం కోటేశ్వరరావు, వేణుగోపాల్‌రెడ్డి, సాంభశివరావు, సంఘటనా స్థలానికి చేరుకొని ప్రజలను హైవేపైకి వెళ్లకుండా అదుపు చేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



ప్రమాద స్థలిలో గుమిగూడిన ప్రజలు, పోలీసులు





ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి, తండ్రీ కొడుకుల మృతదేహాలకు నివాళి అర్పిస్తున్న సోమిరెడ్డి

టెన్త్ పరీక్ష ఫీజు 25లోగా చెల్లించాలి

నెల్లూరు(విద్య), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు ఈనెల 25లోగా ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో డాక్టర్ ఆర్. బాలాజీరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబరు 3 వరకు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబరు 10 వరకు, రూ.500ల అపరాధ రుసుముతో డిసెంబరు 15లోగా చెల్లించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్నీ సబ్జెక్టులకు రూ.125లు, మూడు సబ్జెక్టులపైన రూ.125లు, మూడు సబ్జెక్టుల వరకు రూ.110లు, ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ.60లు చెల్లించాలన్నారు. జిల్లాలోని అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ బీఎస్ఈ డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో పాఠశాల లాగిన్ నుంచి మాత్రమే ఫీజులు చెల్లించాలన్నారు. పరీక్ష రాసేందుకు వయసు తక్కువ ఉన్న పిల్లలు అండర్ ఏజ్ సర్టిఫికెట్ ఫీజు రూ.300 కూడా ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. సీఎఫ్ఎంఎస్ ద్వారా, బ్యాంక్ చలాన్లను అంగీకరించబోమని తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌లో కానీ లేదా నగరంలోని దర్గామిట్ట జడ్పీ పాఠశాలలో ఉన్న జిల్లా పరీక్షల విభాగంలో కానీ సంప్రదించాలని డీఈవో తెలిపారు.



కలెక్టరుకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న డ్వామా పీడీ గంగాభవాని

డ్వామాకు కేంద్ర ప్రభుత్వ ఆవార్డు

- 'జల్ సంచయ్'కు దక్కిన పురస్కారం
- 18న రాష్ట్రపతి నుంచి అందుకోనున్న కలెక్టర్ శుక్లా

నెల్లూరు,(జడ్పీ), నవంబరు11(ఆంధ్రజ్యోతి): డ్వామాకు కేంద్ర ప్రభుత్వ అవార్డు దక్కింది. జల్ సంచయ్ జన్‌భాగీదారి పథకానికి సంబంధించి కేంద్రం సూచించిన విధివిధానాలకు, లక్ష్యాలకు అనుగుణంగా పనులు నిర్వహించటంతో డ్వామాకు ఈ అవార్డును ప్రకటించింది. నీటిని సంరక్షించటం, భూగర్భ జలాల పెంపునకు కృషి చేయడం, నీటి వనరులను పెంపొందించడంతో ఇంకుడు గుంతలు, ఊట చెరువులు, చెక్ డ్యామ్‌లు రింగ్ ట్రెంచర్లు, సరిహద్దు కందకాలు, నీటినిల్వ కందకాలు, చెరువుల్లో పూడిక తీత వంటి పనులను నిర్దేశిత లక్ష్యాలకు అణుగుణంగా చేయడంతో డ్వామాకు ఈ అవార్డు దక్కినట్లు పీడీ గంగాభవాని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 18న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఈ అవార్డును స్వీకరిస్తారని ఆమె తెలిపారు.

నేడే గృహ ప్రవేశాలు

- పేదల కోసం పూర్తయిన 19,678 ఇళ్లు
- లబ్ధిదారులకు ఇళ్లపత్రాలు అందజేయనున్న అధికారులు

నెల్లూరు, (జడ్పీ), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం నెరవేర్చబోతుంది. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందచేయాలని మంగళవారం జిల్లాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో హౌసింగ్ అధికారులు నియోజకవర్గాల వారీగా పూర్తయిన ఇళ్లపత్రాలను బుధవారం లబ్ధిదారులకు అందచేయనున్నారు.



● 19,678 ఇళ్లలోకి..

జిల్లాలో పీఎంఏవై పథకం కింద 97,445 గృహాలు మంజూరయ్యాయి. వీటిలో 68,326 గృహాల పనులు గతంలోనే ప్రారంభమయ్యాయి. రూ.887కోట్లతో ఈ పనులను డిసెంబరు 2026 నాటికి పూర్తి చేయ్యాల్సి ఉంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 3లక్షల గృహాలను నవంబరు 12కి అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లాధికారులు 19,678 గృహాలను పూర్తి చేశారు. అన్నీ నియోజకవర్గాల్లో పూర్తయిన గృహాలను లబ్ధిదారులకు బుధవారం అందజేస్తున్నట్లు హౌసింగ్ పీడీ వేణుగోపాల్ తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 1490. కందుకూరులో 1059, కావలిలో 4756 కోవూరులో 2015. నెల్లూరు నగరంలో 2963, రూరల్‌లో 2602, సర్వేపల్లిలో 2357, ఉదయగిరిలో 1645, వెంకటగిరిలో 791 గృహాలు పూర్తిఅయ్యాయి. వీటిని లబ్ధిదారులకు అందచేస్తారు.

పశుసంవర్ధక శాఖలో ఐదుగురికి పదోన్నతులు

నెల్లూరు(వ్యవసాయం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఐదుగురు సహాయ సంచాలకులకు డిప్యూటీ డైరెక్టర్లుగా పదోన్నతి కలిస్తూ ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. కావలిలో పనిచేస్తున్న ఏడీ రసూల్‌కు మదనపల్లి డీడీగా, రాపూరు ఏడీగా పనిచేస్తున్న అనీల్‌కుమార్‌ను తిరుపతి డీడీగా, దుత్తలూరు ఏడీ ప్రసన్నకుమార్ రెడ్డిని చిత్తూరు డీడీగా, ఇందుకూరుపేట ఏడీ మురళిని ఒంగోలు డీడీగా, ఏడీ జయచంద్రకు ఒంగోలు డీడీగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అంతా మా ఇష్టం!

- ఆర్‌అండ్‌బీలో వర్కింగ్ అరేంజ్‌మెంట్ల దందా
- ఇష్టానుసారం ఓచోట నుంచి మరో చోటుకు..
- ఇటీవల 15 మంది ఉద్యోగుల బదిలీ
- ఖాళీలేకపోయినా కూడా ఆర్డర్స్
- డిప్యుటేషన్లు వద్దని కలెక్టర్ చెప్పినా డోంట్‌కేర్

నెల్లూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఏడాదికి ఓసారి ప్రభుత్వం ఉద్యోగులను బదిలీ చేస్తోంది. అర్హతలు, ఖాళీలను బట్టి ఈ ప్రక్రియ జరుగుతుంది. అయితే రోడ్లు, భవనాల శాఖలో మాత్రం ఎప్పుడుపడితే అప్పుడు బదిలీలు జరుగుతాయి. వడ్డించేవాడు మనవాడైతే.. అన్న సామెతగా అధికారులు తమకు అనుకూలమైన ఉద్యోగులను వారికి నచ్చిన చోటకు పంపుతున్నారు. అక్కడ ఆ ఉద్యోగి అవసరముందా..? అసలు అక్కడ ఖాళీ ఉందా..? ఒకవేళ వేరేచోటకు పంపితే ఉన్న చోట పరిస్థితి ఏమిటి..? అన్నది పట్టించుకోవడం లేదు. తమ రూటే 'సెపరేటు' అన్న ధోరణిలో ఖాళీలు లేని చోటకు కూడా బదిలీ చేస్తూ ఆర్డర్స్ వేస్తున్నారు. వర్కింగ్ అరేంజ్ మెంట్స్ పేరుతో ఆర్‌అండ్‌బీలో పెద్ద దందానే జరుగుతున్నట్లు

మిగతా 7వ పేజీలో..



త్వరలో పారిశ్రామికవేత్తల సదస్సు

- అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఓ ఎంఎస్ఎంఈ పార్కు
- రెండు ప్రాజెక్టులకు సీఎం వర్చువల్‌గా ప్రారంభం : కలెక్టర్

నెల్లూరు(వెంకటేశ్వరపురం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం త్వరలోనే పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్‌గా ఎంఎస్ఎంఈ పార్క్, స్నేహ ఫామ్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలతోపాటు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఓ ఎంఎస్ఎంఈ పార్క్‌ను ఏర్పాటు చేయలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఇప్పటికే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలో ఎంఎస్ఎంఈ పార్క్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. తాజాగా సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని రామరాజుకండ్రిగ వద్ద 57.50 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌తోపాటు మన్రిపాడు మండలం పొంగూరు వద్ద స్నేహ ఫామ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారని కలెక్టర్ వివరించారు. త్వరలోనే బీపీసీఎల్‌కు భూమి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. దీంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ రామదాసుకండ్రిగలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు సీఎం శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అదానీ కృష్ణపట్నం పోర్టు, రామాయపట్నం పోర్టు అనుసంధానంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మడమనూరు,బండేపల్లి గ్రామాల్లో గతంలో కృష్ణపట్నం పోర్టుకు ఇచ్చిన 2,600 ఎకరాలు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జెడ్ఎం శివకుమార్, డీజెడ్ఎం బ్రహ్మయ్య పలువురు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరణలో కలెక్టర్ శుక్లా, ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యే సోమిరెడ్డి, పారిశ్రామికవేత్తలు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	130
స్కిన్ చికెన్	234
స్కిన్‌లెస్	258

కోడిగుడ్ల ధర (100): 600

నేడు టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

కావలి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కావలి నియోజకవర్గంలో టీడీపీ మండల, క్లస్టర్, యూనిట్, అనుబంధ, గ్రామ, బూత్‌కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం జరుగుతోందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంతో కావలి టీడీపీ కార్యాలయంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటలకు, కావలి రూరల్, 11.30 గంటలకు బోగోలు, మధ్యాహ్నం 3గంటలకు దగదర్తి, సాయంత్రం 5 గంటలకు అల్లూరు మండలం ప్రమాణస్వీకారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. పదవులు పొందిన వారు ఆయా సమయాలకు వచ్చి ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది.

టీడీపీ మండల కన్వీనర్‌గా మునగాల



జలదంకి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల కన్వీనర్‌గా చామదలకు చెందిన మునగాల తిరుమలరెడ్డి ఎంపికయ్యారు. ఈయన ఇప్పటి వరకు తెలుగుయువత మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా ప్రధానకార్యదర్శిగా చోడవరంకు చెందిన జాజుల శివరామయ్యయాదవ్, ఉపాధ్యక్షుడుగా అన్నవరంకు చెందిన వేల్పుల వేణుగోపాల్‌లతో పాటు మొత్తం 13 మందితో టీడీపీ మండల కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీచే మంగళవారం వింజమూరులోని పార్టీ కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రమాణస్వీకారం చేయించారు. సుదీర్ఘకాలం మండల కన్వీనర్‌గా కొనసాగిన పీ.మధుమోహన్‌రెడ్డి సోమశిల ప్రాజెక్ట్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మండల కన్వీనర్ బాధ్యతలు తిరుమలరెడ్డికి అప్పగించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోనే అత్యధికంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు చామదల పంచాయతీలో మెజార్టీ రావడంతో అదే పంచాయతీకి చెందిన తిరుమలరెడ్డిని పార్టీ అదిష్ఠానం మండల కన్వీనర్‌గా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పజెప్పిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా, రాష్ట్ర పార్టీకిరుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఆయనకు జలదంకి కూటమి పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేస్తా



చంద్రబాబునాయుడును అభినందిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల, తదితరులు

కొండాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని నూతనంగా నియమితులైన టీడీపీ మండల అధ్యక్షుడు పోలినేని చంద్రబాబునాయుడు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అధిష్ఠానం సూచన మేరకు తన కార్యాలయంలో చంద్రబాబునాయుడు పేరును ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన కాకర్ల సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా చంద్రబాబునాయుడుకు టీడీపీ మండల నాయకులు గంటా నరసింహులు, బొట్లగుంట హరిబాబు, యారవ క్రిష్ణయ్య, పోలినేని రమేష్, దాసరి అశోక్, జాగర్లమూడి శ్రీనివాసులు బి.మాచర్ల, అల్లిక మధు, కొమ్మి ప్రభాకర్, తదితరులు అభినందనలు తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కావలి రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లపాలెంలో హెచ్ఐవీ సేవా కేంద్రంలో పట్టణానికి చెందిన అన్నం సుబ్బారావు సతీమణి సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు మంగళవారం హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సేవాకేంద్రం నిర్వాహకురాలు సిస్టర్ జెసింతా మాట్లాడుతూ మా సేవా కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వ్యాధి గ్రస్తుల కోసం పౌష్టికాహారం పంపిణీ చెయ్యటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సుగుణమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవా కేంద్రం కోఆర్డినేటర్ సుబ్బారావు, సుగుణమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతా మా ఇష్టం !

(5వ పేజీ తరువాయి)

● **15 మందికి బదిలీలు..**

ఇటీవల ఏకంగా 15 మంది వరకూ నెల్లూరు సర్కిల్ పరిధిలో ఉద్యోగులను ఒకచోట నుంచి మరోచోటకు మార్చారు. ఇది కొంత మంది ఉద్యోగులకు లాభదాయకంగా మారుతుండగా, మిగిలిన వారికి భారంగా మారుతోంది. ఉదాహరణకు కావలి డివిజన్‌లో పనిచేస్తున్న ఓ సూపరింటెండెంట్, ఏటీవో, టైపిస్టును నెల్లూరు ఎస్ఈ కార్యాలయానికి వర్కింగ్ అరేంజ్‌మెంట్ పేరుతో మార్చారు. ఈ మూడు పోస్టులు డివిజన్ స్థాయిలో చాలా కీలకమైనవి. ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ చూసుకునేందుకు సూపరింటెండెంట్, టెక్నికల్ వర్కు చూసుకునేందుకు ఏటీవో, ఫైళ్లు సిద్ధం చేయడంలో టైపిస్టు ప్రధానమైన ఉద్యోగులు. అయితే ఈ ముగ్గురినీ నెల్లూరు సర్కిల్ కార్యాలయానికి బదిలీ చేయడంతో కావలి డివిజన్‌పై ఆ ప్రభావం తీవ్రంగా పడింది. అక్కడ మిగిలిన ఉద్యోగులపై వీరిద్దరి పని భారం మోపారు. అయితే నెల్లూరు ఎస్ఈ కార్యాలయంలో సూపరింటెండెంట్, ఏటీవో, టైపిస్టు పోస్టులు ఖాళీగా లేకపోవడం గమనార్హం. ఇక్కడ సరిపడా సిబ్బంది ఉన్నా, అవసరం లేకపోయినా స్వలాభం కోసం కావలి నుంచి ముగ్గురు ఉద్యోగులను నెల్లూరుకు తీసుకొచ్చారని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

● **అంత అవసరం దేనికొచ్చింది...?**

అలానే ఓ సీనియర్ అసిస్టెంట్‌ను తిరుపతి కార్యాలయం నుంచి మరో జూనియర్ అసిస్టెంట్‌ను గూడూరు డివిజన్ కార్యాలయం నుంచి నెల్లూరుకు తీసుకొచ్చారు. ఆ రెండు పోస్టులు నెల్లూరులో ఖాళీ లేకపోయినా ఆ ఉద్యోగుల కోసం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నతాధికారి ఆర్డర్స్ వేశారు. వీరే కాకుండా నాయుడుపేట, పొదలకూరు సబ్ డివిజన్ల పరిధిలో కూడా ఇష్టమొచ్చినట్లు ఉద్యోగులను అటు, ఇటు బదిలీ చేశారు. నెల్లూరు సర్కిల్ పరిధిలో ఉన్న ఒంగోలు కార్యాలయాల్లోని ఉద్యోగుల వర్కింగ్ అరేంజ్‌మెంట్లు కూడా వివాదాస్పదమవుతున్నాయి. ఇలా వర్కింగ్ అరేంజ్‌మెంట్ల పేరుతో మారిన ఉద్యోగుల్లో చాలా మంది ఇటీవలే బదిలీపై వెళ్లి తిరిగి వారు కోరుకున్నచోటుకు రావడం గమనార్హం. ఆర్అండ్‌బీ అధికారులు ఇష్టమొచ్చినట్లు బదిలీలు చేసుకునేటప్పుడు ప్రభుత్వం బదిలీలు అనే ప్రక్రియ చేపట్టడం ఎందుకున్న ప్రశ్న తలెత్తుతోంది. గతేడాది ఇదే మాదిరిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో డిప్యుటేషన్ల దందా కొనసాగడంతో అప్పటి కలెక్టర్ జిల్లాలోని అన్నీ శాఖలో డిప్యుటేషన్లు రద్దు చేశారు. బదిలీల్లో ఎక్కడికి వెళ్లినా ఉద్యోగి అక్కడే పనిచేయాలని, వారిని మార్చేందుకు వీల్లేదంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కానీ ఆర్అండ్‌బీ శాఖలో కలెక్టర్ ఆదేశాలకు కూడా లెక్కచేయడం లేదు. ఈ విషయమై ఆర్అండ్‌బీ ఇన్‌చార్జ్ ఎస్ఈ రామకృష్ణప్రసాద్‌ను వివరణ కోరగా, పూర్వపు ఎస్ఈ కొంత మందికి వర్కింగ్ అరేంజ్‌మెంట్లు ఇచ్చినట్లున్నారని చెప్పారు. వీటిని పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు.

రాళ్లపాడు ఆయకట్టు పరిధిలో...

వరి సాగుకు శ్రీకారం!

● ప్రారంభమైన నారుమడులు



ప్రాజెక్టు కుడి కాలువలో ప్రవహిస్తున్న నీరు

లింగసముద్రం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు ఆయకట్టు పరిధిలో వరిసాగుకు రైతులు సమాయత్తం అయ్యారు. అందులో భాగంగా నారుమడులు పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి పూర్తి సామర్థ్యానికి మించి నీరు చేరింది. దీంతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ నెల 9వ తేదీన ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు సాగు నీటిని విడుదల చేశారు. దీంతో కుడి, ఎడమ కాలువల పరిధిలోని రైతులు మాగాణి భూముల్లో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. దుక్కులు దున్ని వరి నారుమడులను సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో విత్తనాల కోసం స్థానికంగా ఉన్న డీలర్లతో పాటు కావలి, కందుకూరు ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. కాగా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో లింగసముద్రం, వలేటివారిపాలెం, గుడ్లూరు, కొండాపురం మండలాలు ఉండగా అధికారిక ఆయకట్టు 16,000 ఎకరాలు, అనధికారికంగా మరో 8, 9వేల ఎకరాలు సాగు చేస్తారు. ముఖ్యంగా కుడి కాలువ పరిధిలో 14,500, ఎడమ కాలువ పరిధిలో 1500 ఎకరాల భూములు ఉన్నాయి. అయితే ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు వరి సాగు చేస్తుండగా, మరికొందరు రైతులు పత్తి పైరు సాగు చేస్తారని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 20 అడుగులకు పైగా నీటిమట్టం ఉండడం, సోమశిల ప్రాజెక్టు నుంచి కూడా నీరు వచ్చే అవకాశం ఉండడంతో రైతులకు పంటల సాగుకు పూర్తి భరోసా కలిగింది. అయితే ప్రాజెక్టులో ఉన్న అధికారులు, సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకొని కాలువలపై నీటి నిర్వహణకు కొందరిని నియమించాలని రైతులు కోరుతున్నారు.



చినపవని పొలాల్లో వరి నారుమడి

ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి



కందుకూరు : మౌలానా అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కందుకూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి) : భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ అహ్మద్‌బాషా, షేక్ సలాం, షేక్ రూబీ, సయ్యద్ జియావుద్దీన్, షేక్ నజీర్, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

● **ఆర్ఎస్ఆర్‌లో...**

బిట్రగుంట(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో నేషనల్ ఎడ్యుకేషన్ డే కళాశాల ప్రిన్సిపాల్ పీవీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఆర్వీ.రమణారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిచగా రిసోర్స్ పర్సన్‌గా హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐఐసీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పీ.బృందావని, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ వైర్ల చోరీ

● రూ.4 లక్షల నష్టం



వలేటివారిపాలెం జగనన్న కాలనీలో విద్యుత్ తీగలను కత్తిరించడంతో ఖాళీగా ఉన్న విద్యుత్ స్తంభాలు

వలేటివారిపాలెం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వలేటివారిపాలెం జగనన్న కాలనీలో దొంగలు పడ్డారు. కాలనీలో విద్యుత్ స్తంభాలకు లాగిన విద్యుత్ వైర్లను అపహరించకెళ్లారు. వీటి విలువ సుమారు రూ.4 లక్షలకు పైనే ఉంటుందని విద్యుత్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది ఎప్పుడు జరిగిందో ఏమోగానీ మంగళవారం వెలుగులోకి వచ్చింది. వైసీపీ ప్రభుత్వ హయంలో వలేటివారిపాలెంలో గ్రామానికి దూరంగా 5 ఎకరాల్లో జగనన్న లేఅవుట్ వేసి 170 ప్లాట్లు ఏర్పాటు చేసి 130 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ లేవుట్‌లో సుమారు 50 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లు లాగారు. ఊరికి దూరంగా లేఅవుట్లు వేసి పట్టాలు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. దీంతో ఆ కాలనీలో ముళ్ల చెట్లు దట్టంగా పెరిగాయి. దీనికి తోడు జనసమూహం లేని ప్రాంతం కావడంతో గుర్తు తెలియని దుండగులు స్తంభాలకు ఉన్న లక్షలు విలువైన విద్యుత్ తీగలను అపహరించుకెళ్లారు. ఈ ఘటనపై విద్యుత్ ఏఈ మధుబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా గత ఏడెనిమిది నెలల క్రితం రోళ్లపాడు జగనన్న కాలనీలో ఇదేవిధంగా విద్యుత్ స్తంభాలకు ఉన్న తీగలను అపహరించుకుపోయారు.

జిల్లాస్థాయికి నేకునాంపేట విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం రమణ, తదితరులు

కొండాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్లో ఈనెల 3,4,5 తేదీలలో జరిగిన కౌశల్ పరీక్షలో మండలంలోని నేకునాంపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయుడు వీవీ.రమణ తెలిపారు. క్విజ్ విభాగంలో ఇండ్ల వెంకటమనోజ్, గూడూరు సుజిత్, పీ.నాజియా, పోస్టర్ విభాగంలో ఇండ్ల నాగచైతన్య, రీల్స్ విభాగంలో మేడం అభిలాష్‌రెడ్డి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కౌశల్ పోటీలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు ఎన్.హరిప్రసాద్‌తోపాటు విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల నిరీక్షణ

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): యూరియా కోసం రైతులు సొసైటీలు వద్ద పడిగాపులు కాసిన సంఘటన మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం లోని వవ్వేరు కోఆపరేటివ్ సొసైటీ, బుచ్చి కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించి రేబాల గోడౌన్ల వద్ద నెలకొంది. ఓ వైపు సర్వర్ల సమస్య, మరోవైపు సిబ్బంది కొరతతో రైతులు గంటల తరబడి నిరీక్షించక తప్పలేదు. ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే యూరియా పక్కదోవ పట్టకుండా రైతులకు కార్డులు పంపిణీ చేసి ఆ మేరకు సొసైటీలు, రైతు సేవా కేంద్రాలలో యూరియా పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో వవ్వేరు, బుచ్చి కోఆపరేటివ్ సొసైటీలలో రైతులకు యూరియా పంపిణీకి ఒక్కొక్క వీఏఏ(గ్రామ వ్యవసాయ సహాయకులు)ని ఏర్పాటు చేశారు. ఆ వ్యక్తి ఒక్కో రైతుకు సంబంధించిన కార్డు పరిశీలించి వివరాలు నమోదు చేసుకుని యూరియా అందించేందుకు సుమారు 40 నిమిషాలు పడుతుంది. ఈ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సమయం పడుతుండడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాగా మండలంలో రబీ సీజనుకు 1600 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అవసరం కాగా ఇప్పటి వరకు 500 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసినట్టు మండల వ్యవసాయాధికారి శ్రీహరి తెలిపారు. దామరమడుగు సొసైటీ నుంచి 800 బస్తాలు యూరియా పూర్తిగా పంపిణీ చేయగా, బుచ్చి సొసైటీలో 300 బస్తాలు, వవ్వేరు సొసైటీలో 200 బస్తాలు ఉందని తెలిపారు. వవ్వేరు 12వందల బస్తాలు, ఇస్కపాళెం 400బస్తాలు, కాగులపాడు 300, పంచేడు ఆర్ఎస్‌కేలో 100 బస్తాలు యూరియా పంపిణీ చేసినట్టు తెలిపారు.

కామాక్షితాయి అన్నదానానికి విరాళం

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని జొన్నవాడ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఆర్ వర్షిణి పేరుతో రూ.10,116, కే.పద్మిని పేరుతో రూ.10వేలు విరాళాలను మంగళవారం రాంబాబు దంపతులు అందజేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

బంగారు కుటుంబాలకు నిత్యావసరాలు, నగదు పంపిణీ



నిత్యావసరాలు అందచేస్తున్న ఆర్డీవో సన్నీ వంశీక్రిష్ణ

కావలి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన బంగారు కటుంబాలలో సంయుక్త సేవా సంస్థ దత్తత తీసుకున్న వారికి నిత్యావసరాలు, నగదు పంపిణీ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయ సమావేశం మందిరంలో ఆర్డీవో ఎం.సన్నీ వంశీ క్రిష్ణ అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థకు సహకరించిన దాతల సమక్షంలో 24 బంగారు కుటుంబాలకు నిత్యావసరాలు, బియ్యం, కూరగాయలు అందజేశారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో 14 మంది విద్యార్థులకు ఉన్నత విద్యకోసం ఒక్కక్కరికి రూ.10 వేలు రూ.1,40,000 అందచేశారు. పీ-4 విజయవంతం కావడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న సంయుక్త సేవా సంస్థ సభ్యులను ఆర్డీవో ప్రశంసించారు. పీ-4 కార్యక్రమానికి మరింత తోడ్పాటు అందిస్తున్న డాక్టర్లు పామూరు శ్రీధర్, పామూరు శివప్రసాద్, సీహెచ్ విజయభాస్కరరావు, ఎం.అజిత్‌బాబు, పామూరు రాజా, పచ్చిపులుసు వెంకన్న, పీఐ జాఫర్‌ఖాన్, ఎం. చంద్రశేఖర్, పీవీ సాయితేజతో పాటు సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాక అధ్యక్షుడు జీ సురేంద్రలను ఆర్డీవోతోపాటు ఎమ్పీడీవో సీహెచ్ శ్రీదేవిలు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీ-4 కోఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

● మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి



మాట్లాడుతున్న ప్రతాప్‌కుమార్ రెడ్డి

కావలి(టౌన్), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ బుధవారం పట్టణంలో చేపట్టనున్న నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ముసునూరులోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండస్ట్రియల్ జోన్ కొరకు భూములిచ్చిన మత్స్యకారులకు తాను రూ.35 లక్షలు పరిహారం ఇప్పిస్తానని చెబితే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి భూములు కోల్పోయిన తీరప్రాంత మత్స్యకారు లు రూ.5 లక్షల కమీషన్ ఇస్తే రూ.50లక్షలు పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇప్పిస్తానని, ఆమేరకు కలెక్టర్ దగ్గర సంతకం చేయించి పత్రాలు కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆరోపించారు. తీరా మత్స్యకారులు ఎమ్మెల్యేను రూ.50 లక్షల పరిహారం, ఉద్యోగాలు అడిగితే మీ భూమికి రూ.12 లక్షల మాత్రమే వస్తుంద ని, దయతలచి మరో రూ.6లక్షలతో కలిపి రూ.18 లక్షల ఇస్తారని, ఉద్యోగాలిప్పి స్తానని నేనేమీ చెప్పలేదని మత్స్యకారులను తిట్టి పంపించారని ఆరోపించారు. ఈ సమావేశంలో నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనే యులు, వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, గయాజ్, ఎం.రఘు, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అంకమ్మ

ఉలవపాడు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపి ప్రమాదాలకు కారణమైన డ్రైవర్లపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అంకమ్మ హెచ్చరించారు. మంగళవారం ఉలవపాడులోని ఆటో డ్రైవర్లకు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా అవగాహన కల్పించారు. మద్యం తాగి ఆటోలు నడపడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, సౌండ్ బాక్స్‌లు అమర్చి హైవేపై అతివేగంగా వెళ్లడం, రైతు కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలను నడపడంతోపాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. నిబంధనలకు లోబడి నడుచుకోవాలని, లేని పక్షంలో కేసులు బనాయించాల్సి వస్తుందని హెచ్చరించారు.

పామాయిల్ సాగుకు ప్రభుత్వం రాయితీ



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన అధికారి జ్యోతి

కందుకూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జామాయిల్, సరుగుడు తోటలకు బదులుగా పామాయిల్ తోటలను పెంచాలని మండల ఉద్యాన అధికారి బీ జ్యోతి రైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలుకూరు, మహదేవపురం గ్రామాల్లో రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంటకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తారని, ఆసక్తి కలిగిన రైతులు పామాయిల్ సాగుపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా శనగ పంట పండించే రైతులకు రాయితీపై విత్తనాలు ప్రభుత్వం అందిస్తుందని, అవసరమైన రైతులు ఆయా రైతుసేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి అబ్దుల్ రహీం రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు శిక్షణ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ సుందరరాజు

కావలి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కార్డియోపల్మోనరీ రిసస్టేషన్ (సీపీఆర్) అనేది చాతి కుదింపులు, రెస్క్యూ శ్వాసలతో కూడిన అత్యవసర ప్రక్రియ అని, ఇది కార్డియాక్ అరెస్ట్‌కు ప్రాణాలు కాపాడే చర్య అని జిల్లా రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ సుందరరాజు పేర్కొన్నారు. మండలంలోని సర్వాయపాలెం జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన సీపీఆర్‌పై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి ఏ పరిస్థితులలో సీపీఆర్ ఎలా చేయాలో సుందరరాజు వివరించి వారికి శిక్షణ ఇచ్చారు. హార్ట్‌ఎటాక్, కార్డియాక్ అరెస్ట్ మధ్య బేధాలను వివరించి నివారణ చర్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ రెడ్‌క్రాస్ బాధ్యులు బెజవాడ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడు తాళ్లూరు రమణయ్యనాయుడు



రోగులను పరీక్షిస్తున్న నెల్లూరు కిమ్స్ వైద్యులు

దగదర్తి(బిట్రగుంట), నవంబరు 11(ఆంధ్రజ్యోతి): నిస్వార్థ సేవకుడు తాళ్లూరు రమణయ్య నాయుడు అని నెల్లూరు కిమ్స్ వైద్యశాల డాక్టర్ రామానాయుడు అన్నారు. తాళ్లూరు రమణయ్య నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కిమ్స్ హాస్పిటల్ వారిచే మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు నాగరాజు, ఉదయ్‌కిరణ్, మొరాజ్, సన్నీష్‌రెడ్డి, శ్రీనివాసులు, భగీరథ, మెడికల్ కోఆర్డినేటర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్ని రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. దగదర్తి మండ లంలోని వివిధ పంచాయతీలకు చెందిన వందలమంది హాజర య్యారు. పలువురు నేతలు తాళ్లూరు రమణయ్య నాయుడు చిత్రపటానికి పుష్పాలతో నివాళులర్పించారు. పేద ప్రజలకు వైద్యసేవలందించిన తాళ్లూరు కుటుంబ సభ్యులను అభినందించారు.

జక్కేపల్లిగూడూరులో 'పొలం పిలుస్తోంది'



రైతులతో మాట్లాడుతున్న ఎంఏవో శైలజ

బిట్రగుంట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం జక్కేపల్లిగూడూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బీశైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ నాట్లు వేసేముందు నారు కొసలు తుంచినట్లైతే కాండం తొలిచే పురుగు గుడ్లను నాశనం చేయవచ్చన్నారు. యూరియా విషయమై రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదని, రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. అనంతరం ఎస్వీపీఎం ఎండీ-1 అధ్యక్షుడు యర్రం వెంకటేశ్వర్లురెడ్డి చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పౌలు, వీఏఏ శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై సర్వే

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగమాం బాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 106లో కొంత ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ఇటీవల కలెక్టర్ గ్రీవెన్స్‌లో కొందరు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, వీఆర్వో అక్రమ్, సర్వేయర్‌లు సర్వే చేపట్టి 78 సెంట్లు ప్రభుత్వ శివాయి భూమి ఆక్రమించినట్లు నిర్ధారించారు.

యూరియా గురించి ఆందోళన వద్దు

అల్లూరు, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లా రైతులు యూరియా గురించి అపోహలకు వెళ్లి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి పీ.సత్యవాణి అన్నారు. అల్లూరు వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులు, సొసైటీ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే 20 వేల టన్నులు యూరియా ఉందని, యూరియా కొరత ఏర్పడుతుందనే అపోహలు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నర్సోజీరావు, మార్క్‌ఫెడ్ డీఎం పవన్‌కుమార్, వ్యవసాయాధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో రెండు దుకాణాల దగ్ధం

సీతారామపురం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పబ్బులేటి పల్లి రోడ్డు సెంటర్‌లో జాతీయ రహదారి పక్కన గల రెండు దుకాణాలు మంగళవారం అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రోడ్డు సెంటర్లో కడుగు లక్ష్మయ్య పెట్రోల్, డీజల్ లూజు విక్రయాలతో పాటు కూల్‌డ్రింక్స్, జిరాక్స్, కిరాణా షాపులను నిర్వహిస్తుండగా, పక్కనే మరో గదిలో బూతపాటి వెంకటమ్మ టైలరింగ్ షాపుతో పాటు చీరల దుకాణం నిర్వహిస్తోంది. ఈనేపథ్యంలో మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో కడుగు లక్ష్మయ్య దుకాణంలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి పక్కనున్న దుకాణంలో కూడా మంటలు వ్యాపించడంతో చీరలు దుస్తులన్నీ కాలిపోయాయి. లక్ష్మయ్య దుకాణంలోని సామాగ్రి కూడా అగ్నికి ఆహుతి అయింది. ఉదయగిరి నుంచి ఫైర్ ఇంజన్ వచ్చేలోపు రెండు దుకాణాల్లోని సామాగ్రి అంతా కాలిపోయింది. సుమారు రూ. 5 లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైం), (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ పార్శిల్ కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మంగళవారం మృతి చెందాడు. సుమారు 40 నుంచి 45 ఏళ్లలోపు వయసు కలిగి, పింక్ కలర్ ఫుల్ హ్యాండ్స్ చొక్కా, సిమెంటు రంగు జీన్స్ ధరించి ఉన్నాడు.

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం : కలెక్టర్

నెల్లూరు (హరనాధపురం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని కలెక్టర్ హిమాన్షుశుక్లా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే సోమిరెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో పేదరికాన్ని దూరం చేయగలమన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి తదితరులు మాట్లాడారు. తొలుత ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్‌వో విజయ్‌కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మహమ్మద్ అయుబ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.


ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, సోమిరెడ్డి తదితరులు

● పోలీసు కార్యాలయంలో...

నెల్లూరు(క్రైం/విద్య), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా, ఆజాద్ జయంతిని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనూ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమగ్ర శిక్ష విభాగం ఏపీసీ డీ వెంకట సుబ్బయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

17 నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు

నెల్లూరు (వైద్యం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈ నెల 17 నుంచి 30 వరకు కుష్ఠు వ్యాధిగ్రస్థులను పక్కాగా గుర్తించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత ఆదేశించారు. మంగళవారం ఆమె కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్యుల సమావేశం నిర్వహించారు. ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తించాలని సూచించారు. జిల్లా కుష్ఠు నివారణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలి మాట్లాడుతూ స్పర్శ లేని రాగి వర్ణపు మచ్చలు ఎవరి శరీరంపై ఉంటాయో వారిని కుష్ఠు వ్యాధిగ్రస్థులుగా గుర్తించాలని, అలాంటి వారిని వైద్యాధికారులతో నిర్ధారణ చేయించాలని తెలిపారు. జిల్లా న్యూక్లియర్ అధికారి డాక్టర్ సురేంద్ర బాబు తదితరులు మాట్లాడారు. డామియన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఏవో సతీష్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కుష్ఠు వ్యాధి గుర్తింపును వివరించారు.

హైరిస్క్ గర్భిణులు మరణించకుండా చూడండి

జిల్లాలో హైరిస్క్ గర్భిణులు ఎలాంటి పరిస్థితిలో మృత్యువాత పడకూడదని డీఎంహెచ్‌వో సుజాత ఆదేశించారు. మాతృమరణాలపై మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష జరిగింది. ఆమె మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పరిమళ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి, జీజీహెచ్ గైనిక్ హెచ్‌వోడీ డాక్టర్ గీతాలక్ష్మి, పీడియాట్రిక్ హెచ్‌వోడీ డాక్టర్ సుల్తానా, డాక్టర్ రుషేంద్రకుమారి, డాక్టర్ సుబ్బారావు, డీఐవో డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో కనకరత్నం పాల్గొన్నారు.

క్వార్ట్జ తవ్వకాలకు ఒప్పుకోం..

● ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్థుల వెల్లడి

ఉదయగిరి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మాది మెట్ట ప్రాంతం.. వర్షాధారంతోనే పంటలు సాగు చేస్తాం.. దీంతోపాటు మూగజీవాలను మేపుకుని జీవనం సాగిస్తాం.. వీటన్నింటికీ ఈ వెలుగొండే ఆధారం. అలాంటి కొండను క్వార్ట్జ కోసం తవ్వేందుకు తాము ఒప్పుకునే ప్రసక్తే లేదు.. అని మండలంలోని బండగానిపల్లి రెవెన్యూ పరిధిలోని గ్రామస్థులు అధికారుల ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బండగానిపల్లి రెవెన్యూ పరిధిలో క్వార్ట్జ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో మంగళవారం ఆత్మకూరు ఆర్డీవో బీ.పావని, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్‌కుమార్‌లు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ భూమిలో ప్రభుత్వం ఏడాదికి 99,900 టన్నుల క్వార్ట్జ తవ్వకాలను చేపడుతుందని, ప్రజల అభిప్రాయాలను తెలిపాలని సూచించారు. స్పందించిన గ్రామస్థులు ఈ కొండే మాకు ఆధారం. అలాంటి కొండను తవ్వి క్వార్ట్జ తవ్వకాలు చేస్తే నష్టపోతామన్నారు. స్పందించిన అధికారులు మీ అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేసి, తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉదయగిరి సీఐ ఎస్ వెంకట్రావు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దారు షాజియా, ఎంపీటీసీ కాకు విజయమ్మ, సర్పంచి లక్కు రమణమ్మ, కాకు వెంకటయ్య పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వీడాలి !

● ఆందోళన రేపుతున్న న్యూమోనియో కేసులు
● అశ్రద్ధ చేస్తే ప్రాణాంతకమే...
● సకాలంలో వైద్యచికిత్సలు చేయించుకోవాలి
● జిల్లాలో 1.50 లక్షల కేసులు
● నేడు ప్రపంచ నిమోనియా దినం


జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న న్యూమోనియా వ్యాధిగ్రస్థులు

నెల్లూరు (వైద్యం), నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్వాసకోశ వ్యాధుల్లో న్యుమోనియా వ్యాధి ఎంతో ప్రమాదకరమైంది. దీన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదు. ప్రస్తుతం వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు, వాయు కాలుష్యం కారణంగా శ్యాసకోశ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. తాజాగా జిల్లాలో 1.50 లక్షలమంది న్యుమోనియా బాధితులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిఏటా నవంబరు 12న (నేడు) ప్రపంచ నిమోనియా దినం జరుపుకుంటున్నారు. ఈ వ్యాధిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నది.

● చిన్నారులు, వృద్ధులపై జాగ్రత్తగా ఉండాలి

వర్షాకాలంలో చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి. ఎలాంటి అశ్రద్ధ చేసినా అది చివరకు న్యూమోనియాకు దారితీసి, ప్రాణాంతకంగా మారుతుంది. ప్రస్తుతం జిల్లాలోని పలు ఆసుపత్రుల్లో న్యుమోనియా బాధితులే ఎక్కువగా ఉన్నారు. సాధారణ జ్వరాలతో పాటు టైఫాయిడ్, డెంగ్యూ వంటి కేసులు ఎక్కువగా ఉన్నాయి. జిల్లాలోని ఏ ఆసుపత్రిలోనైనా ఇలాంటి కేసులు ఎక్కువగా ఉన్నా న్యుమోనియా కేసులుగా మారుతున్నాయి.

● ఊపిరితిత్తులకు అంతరాయం ఏర్పడితే..

మనం శ్వాసించడానికి ఉపయోగపడేవి ఊపిరితిత్తులు. క్షణం ఖాళీ లేకుండా ఎప్పుడూ ఊపిరి తీసుకుంటూనే ఉండాలి. ఊపిరితిత్తుల పని విధానానికి అంతరాయం జరిగితే, అది న్యుమోనియా వ్యాధికి దారి తీస్తుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం దెబ్బతిని, వాటి పనివిధానంలో పలు మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ పరిస్థితిలో సరైన చికిత్సలు చేయించుకోకపోతే ప్రాణాపాయానికి గురికావాల్సి వస్తుంది. రెండు, మూడు రోజులు నుంచి జ్వరం, దగ్గు, ఊపిరి అందకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. నిమోనియాకు సమయానికి చికిత్సలు తీసుకోకపోతే వ్యాధి తీవ్రతకు దారితీస్తుంది. రక్తానికి ఇన్‌ఫెక్షన్ సోకడం, మూత్రపిండాలు దెబ్బతినడం, మెదడుపై ప్రభావం చూపి మరణానికి దారి తీయవచ్చు.

● చికిత్సలు ఇలా...

- న్యుమోనియాకు తగిన యాంటిబయాటిక్‌తో చికిత్స చేయాల్సి ఉంది. దీని మోతాదును జాగ్రత్తగా నిర్ణయించి వైద్యుల పర్యవేక్షణలో మందులు ఇవ్వాలి.
- సీబీపీ, సీఎక్స్‌రే వంటి పరీక్షలతోపాటు ఛాతీ సిటీస్కాన్, గళ్ల పరీక్షల ద్వారా వ్యాధి తీవ్రతను గుర్తించవచ్చు.
- తీవ్రమైన న్యుమోనియాకు సంబంధించి ఐసీయూలో ఉంచి నరాలకు యాంటిబయాటిక్ ఇంజక్షన్‌లు వేస్తారు.

వ్యాధిని ఏమాత్రం అశ్రద్ధ చేయవద్దు



ప్రస్తుతం జిల్లాలో న్యుమోనియా వ్యాధిగ్రస్థులు ఎక్కువగానే ఉన్నారు. జీజీహెచ్‌కి ప్రతిరోజూ వస్తున్న 50 మంది శ్వాసకోశ వ్యాధిగ్రస్థుల్లో 20 మంది న్యుమోనియా వ్యాధిగ్రస్థులు ఉన్నారు. వృద్ధులు, చిన్నారులపై వ్యాధిప్రభావం ఎక్కువగా ఉంటుంది. వ్యాధిగ్రస్థులు వెంటనే వైద్యున్ని కలిసి చికిత్స చేసికోవాలి. ముందుగానే గుర్తించి చికిత్స చేయించు కుంటే వ్యాధిని నయం చేయవచ్చు.

- డాక్టర్ అరుణ, పల్మనాలజిస్ట్, ప్రొఫెసర్, హెచ్‌వోడీ, జీజీహెచ్

చిన్నారులపైనే ఎక్కువ ప్రభావం



న్యుయోనియా ప్రభావం ఎక్కువగా చిన్నపిల్లలపై ఉంటుంది. వీరికి న్యూమోనియా వస్తే ప్రమాదంగా భావించి, వెంటనే వైద్య చికిత్సలు చేయించుకోవాలి. ఎందుకంటే వీరిలో వ్యాధినిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. న్యుమోనియా వ్యాధి ప్రమాదకరమైన వ్యాధి. తొలి దశలోనే వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చు. ఈ నేపథ్యంలో వ్యాధిపై అవగాహన పెంచుకుని వైద్యనిపుణులను సంప్రదించాలి.

- డాక్టర్ అపర్ణ, పల్మనాలజిస్ట్, జీజీహెచ్

ఆంగ్ల సదస్సుకు పాటూరు ఉపాధ్యాయిని

కోవూరు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): బెంగళూరులో బుధవారం నుంచి జరగనున్న అంతర్జాతీయ ఇంగ్లీషు భాషా బోధన సదస్సుకు హాజరు కావాలని పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని జాలాది కేశవర్ధనికి క్రిస్టియన్ విశ్వవిద్యాలయం ఆహ్వానం పంపింది. దీంతో ఆమెను మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని డాక్టర్ జుల్ఫీకర్‌అలీ, ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, అరుణ, శేషయ్య, విజయకుమారి, వల్లీబాషా, కృష్ణమోహన్ తదితరులు అభినందించారు.


కేశవర్ధినికి టీచర్ల అభినందన

చిత్రజ్యోతి

SINCE 1965

ధైర్యవంతుడి కథ



సందీప్‌కిషన్ కథానాయకుడిగా విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ బేనర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ఖరారు చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. 'సిగ్మా' అనేది చిత్ర టైటిల్. 'స్వతంత్ర, ధైర్యవంతమైన వ్యక్తిత్వం గల ఓ వ్యక్తి కథే ఇది. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. అద్భుతమైన టేకింగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని ఇస్తుంది' అని పేర్కొన్నారు. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయినట్లు తెలిపారు. వేసవిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రానికి ఎడిటర్: ప్రవీణ్ కేఎల్, సినిమాటోగ్రాఫర్: కృష్ణన్ వసంత్, సంగీతం: థమన్.ఎస్.

అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు



అనూ ఇమ్మాన్యుయేల్

'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో నా పాత్ర కన్నా కథే నన్ను ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈతరం అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించే మంచి చిత్రమిది. అందుకే హీరోయిన్ పాత్ర కాకపోయినా అంగీకరించాను. కొన్ని సన్నివేశాల్లో నా నటనకు అబ్బాయిలు క్లాప్స్ కొడుతుండడం సంతోషాన్నిస్తోంది' అని అనూ ఇమ్మాన్యుయేల్ అన్నారు. రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో నటించిన చిత్రమిది. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఇటీవలే విడుదలై చక్కటి ఆదరణతో కొనసాగుతోంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన అనూ ఇమ్మాన్యుయేల్ మీడియాతో మాట్లాడారు. ఒక మంచి సినిమాలో భాగమవ్వాలనే ఈ చిత్రంలో నటించాను. ఈ సినిమాను మంచి హిట్‌గా నిలిపిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇందులో దుర్గ అనే పాత్రలో నటించాను. నా వ్యక్తిత్వానికి పూర్తి భిన్నంగా ఉండే పాత్ర కావడంతో ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని కంగారు పడ్డాను. రాహుల్ నా పాత్రను ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దారు. ఇకపై నటనకు ఆస్కారమున్న కథానాయికల పాత్రలే చేయాలనుకుంటున్నాను' అని ఆమె చెప్పారు.



కుమారి పాత్ర దక్కడం నా అదృష్టం

'కాంత' చిత్రంలో కుమారి పాత్ర చేయడం నా అదృష్టం. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన చిత్రం. రెగ్యులర్ హీరోయిన్ తరహాలో కాకుండా ఇందులో నటనా ప్రాధాన్యమైన పాత్ర దక్కింది' అని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అన్నారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రమిది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్‌తో కలసి రానా నిర్మించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను భాగ్యశ్రీ బోర్సేమీడియాతో పంచుకున్నారు.

● కెరీర్ ఆరంభంలోనే నాకు కుమారి లాంటి మంచి పాత్ర దొరికినందుకు ఆనందంగా ఉంది.'కాంత' చిత్రంలో నటిగా నాకు సవాల్ విసిరే పాత్రను పోషించాను. 1960ల నాటి నేపథ్యం కావడంతో నా పాత్ర కోసం చాలా సన్నద్ధమవ్వాల్సి వచ్చింది. చాలా కష్టమనిపించింది. శ్రీదేవి, సావిత్రి నటించిన పాత సినిమాలు చూశాను. వారి నటన స్ఫూర్తిగా కుమారి పాత్రను నాదైన శైలిలో ఆవిష్కరించేందుకు ప్రయత్నించాను.

● నేను ఇండస్ట్రీలోకి వచ్చాక తొలిసారి విన్న కథ ఇదే. అయితే చిత్రీకరణలో జాప్యం వల్ల నేను నటించిన ఇతర చిత్రాలు ముందు విడుదలయ్యాయి. దుల్కర్ సల్మాన్, రానాతో నటించడం మరింత ఆనందాన్నిచ్చింది. దర్శకుడు సెల్వ నా పాత్రను తీర్చిదిద్దిన విధానం అద్భుతం.

మా నాన్న బతికే ఉన్నాడు..

-ఈషా డియోల్



బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మరణించారంటూ మంగళవారం వార్తలొచ్చాయి. వీటిని ఆయన కుమార్తె ఈషా డియోల్ ఖండించారు. ఆ వార్తలు అవాస్తవం అని తెలిపారు. తమ కుటుంబం చెప్పేవరకూ ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. ధర్మేంద్రకు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగానే ఉందన్నారు. ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టారు. 'మా నాన్న క్షేమంగానే ఉన్నారు. మేము ప్రస్తుతం ప్రైవసీని కోరుకుంటున్నాం. ఆయన కోలుకోవాలని కోరుకున్నవారందరికీ కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.ఈ ఫేక్ వార్తలపై ధర్మేంద్ర సతీమణి హేమమాలిని స్పందించారు. 'చికిత్స పొందుతూ కోలుకుంటున్న వ్యక్తి గురించి ఇలాంటి వార్తలు రాయడం క్షమించరానిది. బాధ్యత గల మీడియా ఛానళ్లు ఇలాంటి తప్పుడు వార్తలని ఎలా ప్రచారం చేస్తాయి. ఇది అత్యంత అవమానకరమైన, నిర్లక్ష్యమైన చర్య' అని అసహనం వ్యక్తం చేశారు.

భారీ యాక్షన్ డ్రాప్‌లో



కొత్త తరహా కథాంశంతో తెరకెక్కిన క్రైమ్ థ్రిల్లర్ 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో పులిజాల సురేశ్ నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నేటి సమాజంలో చర్చనీయాంశంగా మారిన కొన్ని అంశాల ఆధారంగా రాసుకున్న కథతో ఈ చిత్రాన్ని భారీ యాక్షన్ డ్రాప్‌లో తెరకెక్కించాం' అని చెప్పారు. 'చిత్ర నిర్మాణంలో రాజీ పడకుండా భారీ వ్యయంతో నిర్మించాం' అని నిర్మాత చెప్పారు.

నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్



రోడ్ ట్రిప్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం గోపీ గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకత్వం వహించారు. సాయికుమార్, సీతారామరాజు, రమణారెడ్డి నిర్మించారు. అజిత్ మోహన్, రాజు శివరాత్రి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. మంగళవారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ'గతంలో మేము తెరకెక్కించిన లఘు చిత్రాలకు మంచి పేరు వచ్చింది. యువతకు చక్కని సందేశంతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం చేశాం. హాలీవుడ్ తరహా మేకింగ్‌తో ఎంతో కష్టపడి తెరకెక్కించాం' అని చెప్పారు.'కథలో ఊహించని మలుపులు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయి, కొన్నాళ్లపాటు ప్రేక్షకులను వెంటాడే సినిమా ఇది. అన్ని విభాగాలు ఎంతో శ్రమకోర్చి పనిచేసి మంచి అవుట్‌పుట్‌ను రాబట్టాయి' అని నిర్మాతలు చెప్పారు.

ఆస్పత్రిలో చేరిన బాలీవుడ్ విలన్



బాలీవుడ్ సీనియర్ నటుడు, విలన్ పాత్రల పోషణలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకున్న ప్రేమ్ చోప్రా(92) అనారోగ్య కారణాలతో సోమవారం ముంబైలోని లీలావతి ఆస్పత్రిలో చేరారు. వైరల్ ఇన్‌ఫెక్షన్, వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల ప్రేమ్‌చోప్రా అస్వస్థతకు గురయ్యారనీ, త్వరలోనే ఆయన కోలుకుంటారనీ చికిత్స చేస్తున్న డాక్టర్లు చెప్పారు. 1960-70ల దశకంలో విలన్‌గా ఓ వెలుగు వెలిగారు ప్రేమ్‌చోప్రా. ఆరు పదుల తన నట జీవితంలో ఆయన 380 చిత్రాల్లో నటించారు. సంభాషణలు పలికే తీరు, ఎక్స్‌ప్రెషన్స్‌తో నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్న ప్రేమ్‌చోప్రా బాలీవుడ్‌లోని ప్రముఖ విలన్లలో ఒకరిగా వెలిగారు. 'ఓ కౌన్ థీ'(1954), 'ఉపాకర్(1967), దో రాస్తే (1969), 'కటీ పతంగ్'(1970), బాబీ (1973), దో అంజానే (1976), త్రిశూల్ (1978), దోస్తానా (1980) తదితర చిత్రాల్లో ప్రేమ్‌చోప్రా అభినయం ఇప్పటికీ గుర్తుంటుంది.

నాలుగు తరాల కథ ఇది

- అక్కినేని నాగార్జున



'నాకు పూర్వ జన్మల నేపథ్యంలో తీసిన సినిమాలు చాలా ఇష్టం. అదే సబ్జెక్టుతో వచ్చిన నాన్నగారి 'మూగ మనుసులు', నేను నటించిన 'జానకి రాముడు' సూపర్ హిట్ అయ్యాయి. 'గత వైభవం' కూడా నాలుగు తరాల కథ. ఈ సినిమా తీయడానికి ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయి. సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలి' అని హీరో నాగార్జున ఆకాంక్షించారు. ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రధారులుగా సింపుల్ సుని దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'గత వైభవం'. సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బేనర్లపై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతున్న సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో దుష్యంత్ మాట్లాడుతూ 'నాలుగు జన్మలకు సంబంధించిన చిత్రమిది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది' అని తెలిపారు. చిత్రదర్శకుడు సింపుల్ సుని మాట్లాడుతూ 'ఇదొక డిఫరెంట్ జానర్ సినిమా. అన్ని వ్యాపారాంశాలు ఉన్న ప్రయోగాత్మక చిత్రం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం మాకుంది' అని అన్నారు.

సంతాన ప్రాప్తిరస్తు విజయం ఖాయం



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా సంజీవ్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బేనర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించింది. దర్శకులు బాబీ, సందీప్ రాజ్,శైలేశ్ కొలను, బీవీఎస్ రవి, నిర్మాత లగడపాటి శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు' ట్రైలర్ బాగుంది. ఇలాంటి సున్నిత కథాంశాన్ని అందరికీ నచ్చేలా చేసే ప్రయత్నం చేశారు. తప్పకుండా సినిమా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ 'నా తొలి సినిమాకు హీరోయిన్ చాందినీ. ఆమె ఒక సినిమా చేస్తుందంటే అందులో కంటెంట్ ఉంటుందనే పేరు తెచ్చుకున్నారు' అని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ 'ఒక సున్నిత కథాంశంతో వినోదాన్ని కలిపి తీసిన చిత్రమిది. గతంలో ఇలాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. ఈ మూవీ కూడా పెద్ద హిట్ అవుతుంది' అని పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ 'సంతాన సమస్యలు ఉన్న వారు చికిత్స తీసుకోవచ్చు. కానీ అన్నీ బాగుండి లైఫ్ స్టయిల్ వల్ల సంతాన లేమితో బాధపడేవారి గురించి ఈ సినిమాలో చర్చించాం. మంచి ప్రేమ కథ, వినోదంతో పాటు గొప్ప సందేశమూ ఉంటుంది' అని వివరించారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. విడుదలకు ముందు చిన్న చిత్రం గురించి చెప్పేందుకు ఏమీ ఉండదు, రిలీజ్ అయ్యాక అది సాధించే విజయాలకు అడ్డు ఉండదు' అని అన్నారు.

ముక్కోణపు ప్రేమకథ



గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా రేలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకుడు. నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో హీరోయిన్లుగా నటించారు. సౌమ్యా చాందిని నిర్మించారు. ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో అనిల్ కుమార్ మాట్లాడుతూ 'గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. మాస్ అంశాలతో పాటు కట్టిపడేసే భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి' అని అన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది అని సౌమ్యా చాందిని తెలిపారు. తెలుగులో అరుదైన, అద్భుతమైన సినిమాగా 'రేలుగుంట సూరి' మిగిలిపోవడం ఖాయం అని నాగార్జున పల్లా చెప్పారు.